సాహిత్య గతి వారం గోజుల పై వెలుగు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

11-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 310 పేజీలు: 10+4 వెల: 6.50

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

: fb.com/vaartha Digital

WWW.VAARTHA.COM epaper.vaartha.com

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం

KAPIL GROUP

కపిల్ చిట్స్

Visit Us: www.kapilchits.com

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# 'స్థానిక' పోరు నేడే



బుధవారం మీడియాతో ఎస్ఇసి రాణికుముదిని

## తొలి విడత పంచాయతీ ఎన్నికలకు అంతా సిద్ధం

### ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గం. దాకా పోలింగ్, తర్వాత కౌంటింగ్

### 3,834 పంచాయతీలు, 27,628 వార్డులకు ఎన్నికలు

### ప్రతిపోలింగ్ కేంద్రం వద్ద సిసి కెమెరాల ఏర్పాటు: ఎస్ఇసి రాణికుముదిని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** తెలంగాణలో తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. తొలిదశ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని సూచించారు. ఈ మేరకు బుధవారం రాణి కుముదిని మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ముగిస్తుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల కౌంటింగ్ ప్రారంభమవుతుందని ఫలితాలు వెంటనే వెల్లడిస్తారని చెప్పారు. ఈ తొలి దశలో 56, 19,430 మంది (28,78,159 మంది మహిళలు, 27, 41,070 మంది పురుషులు)ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ప్రతీ పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరా లను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలి పారు. ఏ రకమైన ఐడికార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు.అందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేయాలని కోరారు. ఇక మంగళవారం నుంచి ఎన్నికలు

>>2

**ఎన్నికలకు భారీ బందోబస్తు** 6



## వెయ్యికోట్లతో వచ్చా..

# ఒయు రూపు మారుస్తా

### 108 యేళ్ల ఒయును ఆక్స్‌ఫర్డ్ వర్సిటీగా తీర్చిదిద్దుతా...

### విద్యార్థులంతా గొప్ప మేధావులుగా ఎదగాలి

### ఒయు తెలంగాణకు గుండెకాయ: సిఎం రేవంత్

### హామీ నెరవేర్చిన సిఎం: ఒయు విసి కుమార్ మొలుగరం

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబర్ 10 ప్రభాతవార్త:** 108 ఏండ్ల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీని ఆక్స్‌ఫర్డ్ స్టాండర్డ్ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.1000 కోట్లతో వచ్చానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఒ.యూ విద్యార్థులు గొప్ప మేధావులుగా ఎదగాలని అందుకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సీఎం హోదాలో రెండో సారి ఒ.యూను సందర్శించారు. ఆగస్టు నెల 25న మొదటి సారిగా ఒ.యూకు వచ్చిన సమయంలో ఆయన ఒ.యూ అభివృద్ధి కోసం రూ. 1000 కోట్లు ఇస్తానని ఇచ్చిన హామిలో భాగంగా ఇక్కడికి మరో సారి వచ్చారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒ.యూ విద్యార్థులే లే ప్రపంచాన్ని నడిపేలా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. వేలాది మంది విద్యార్థులు,

>>2

## రూ.1000 కోట్లతో

# స్టార్టప్ ఫండ్

### కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్‌గా ఎదగాలి: ముఖ్యమంత్రి రేవంత్

### వర్సిటీల్లో ఇన్‌క్యుబేషన్ సెంటర్లు: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** స్టార్టప్‌ల కోసం తమ ప్రభుత్వం రూ.1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుందని, ఆ ఫండ్స్‌ను వినియోగించుకోవడం ద్వారా స్టార్టప్ లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం టి-హబ్‌లో గుగుల్ ఫర్ స్టార్టప్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి,యువకులు శక్తివంతులు.. సాధారణంగా కలలను సాకారం చేసుకోవాలనుకుంటారు.ఈ సందర్భంగా మీకు స్ఫూర్తిని కలిగించే ఒక విషయం చెబుతా... ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు కలిసి కాలిఫోర్నియాలో ఒక గారేజీలో ఓ స్టార్ట్అప్ ను ప్రారంభించారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని వివరించారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్ ను పరిచయం చేయాలని గత రెండు రోజులుగా తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని తెలిపారు. జాతీయ అంతర్జాతీయ కార్పోరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం విజన్‌ను

>>2

## రాహుల్ x అమిత్‌షా





# ఓటు చోరీపై చర్చిద్దామా!

### సిఇసిని మార్చేందుకు చట్టాన్ని మార్చేస్తారా?: రాహుల్ ఆగ్రహం

# కాంగ్రెస్ హయాంలోనే ఓట్ల చోరీ

### 'సర్'పై అసత్యాలు వల్లించొద్దు.. అన్నీ నిరూపిస్తా: అమిత్‌షా

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై చర్చ జరపాలని సవాల్ చేశారు. ప్రజాస్వామ్యం నాశనం చేసేందుకు

>>2

**సిఐసి నియామకంపై మోడీతో రాహుల్ భేటీ** 2

## 'సర్'పై రాహుల్‌కు

# అవగాహన లేదు

### -కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్10:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా లోక్‌సభలో మాట్లాడారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ మాట్లాడిన మాటలతో వారికి ఎన్నికల వ్యవస్థపై కనీస అవగాహన లేదనేది మరోసారి నిరూపితమైందని ఆయన బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సంస్కరించేందుకు సర్ అవసరమనే విషయం రాహుల్ గాంధీ ముందుకు తెలుసుకోవాలని ఆయన సూచించారు. బిహార్ ఎన్నికల్లో సర్ వల్ల బిజెపి కానీ, ఎన్డీయే లబ్ది పొందలేదని ఎన్నికల విశ్లేషకులు బల్ల గుద్ది చెప్పారని, అయినా రాహుల్ గాంధీ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఒకవైపు ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని ఎన్నికల కమిషన్‌ను విమర్శిస్తూ, తప్పులను సరిదిద్దేందుకు ఓటర్ల జాబితా సర్వే నిర్వహిస్తే దానినీ విమర్శించడం రాహుల్ రెండు నాల్కల ధోరణికి, వితండవాదానికి, అవగాహనారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నిక జరిగిన తర్వాత నలభై ఐదు రోజుల తర్వాత సిసి టివీ ఫుటేజిని ధ్వంసం చేసేందుకు ఎన్నికల కమిషన్‌కు ఎందుకు అనుమతి ఇచ్చారని ప్రశ్నించడం రాహుల్ అమాయకత్వానికి అద్దం పడుతున్నదని ఆయన తెలిపారు.



## ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ

# హైకోర్టు ఆగ్రహం

### డిజిసిఎ తీరును తప్పుబట్టిన ధర్మాసనం

### తక్షణపరిహార చర్యలకు ఆదేశం

5



సమ్మిట్ ఎగ్జిబిషన్‌లో పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి హాయ్ చెబుతున్న రోబో

## గ్లోబల్ సమ్మిట్‌ను సందర్శించిన 3 వేల మంది విద్యార్థులు

6



## యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

### సనాతన ధర్మానికి ప్రత్యేక గుర్తింపు

2



## వివేకా హత్య కేసు: లోతైన విచారణ

# జరగాలి

### -సిబిఐ కోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్10:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. వివేకానందరెడ్డి హత్య కేసు కేసులో లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని సిబిఐ కోర్టు కీలక తీర్పును వెలువరించింది. వివేకానందరెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ ఆయన కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేపట్టిన నాంపల్లి సీబీఐ కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది. లోతైన దర్యాప్తు జరపకపోతే అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉందని సునీత తరపు న్యాయవాదులు కోర్టులో

>>2

# నెలాఖరులోగా కార్పొరేషన్ పదవులు

### భవిష్యత్‌లో బిసి ముఖ్యమంత్రి

### సిఎంతో గ్యాప్ అసత్యప్రచారం

### పిసిసి చీఫ్ మహేష్ కుమార్



**హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభావార్త:** డిసెంబరు నెలాఖరుకు కార్పొరేషన్ చైర్మన్లు,మిగిలిన చైర్మన్లు, బోర్డు పదవులు పంపిణీచేసి భర్తీ చేస్తామని, పార్టీ సంస్థాగత నిర్మాణం కూడా పూర్తి స్థాయిలో జరపడానికి నూతన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, ప్రచార కమిటీలు వస్తాయనీ టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రకటించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో చిట్‌చాట్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ మంచి మెజార్టీతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమనీ జోస్యం చెప్పారు.భవిష్యత్‌లో కాంగ్రెస్ నాయకత్వంలో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి అవుతాడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాకు మధ్య గ్యాప్ అంటూ అసత్య ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.నిజామాబాద్ ఎమ్మెల్యేగా పోటీ హై కమాండ్ నిర్ణయం తీసుకొంటే పోటీ చేస్తాననీ,టిపిసిసి తో సంతృప్తిగా ఉన్నాననీ, తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి త్వరలో కావాలని తన ఆకాంక్ష అని ఆయన చెప్పారు.నూతన డిసిసిలతో జిల్లాలో ఉన్న మిగతా డిసిసి పదవులు ఖాళీలను కూడా భర్తీచేస్తామని తెలిపారు. దేశంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ కాంగ్రెస్ హయంలో ప్రవేశ పెట్టినప్పటికీ ట్యాంపరింగ్ మాత్రం బిజెపి హయాంలో షురువైందని ఆపాదించారు. తొలి ప్రధాని నెహ్రూ గ్రేటెస్ట్ లీడర్ ఇన్ వరల్డ్ అని కొనియాడారు. నెహ్రూ విజన్ వల్లే నేడు దేశం ఈ స్థితిలో ఉందని చెప్పారు ఓట్ చోరీ 100 శాతం జరుగుతుందని అన్నారు. గ్లోబల్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయనీ అన్నారు.గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూసి హరీష్ రావుకి గుబులు పుట్టిందని అపహాస్యం చేశారు.పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయనీ ప్రశ్నించారు.సమ్మిట్ వలన దేశ విదేశీ

>>2



## చలి తీవ్రత

# అధికం

### 24 జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత మరింత అధికమవుతోంది. మంగళవారంతో పోలీస్తే బుధవారం నాడు 24 జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం నాడు 12 జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదుకాగా మంగళవారం నాటికి వీటి సంఖ్య 20కి చేరడం తెలిసిందే. బుధవారం దీని సంఖ్య 24కు చేరింది. ఇదే సమయంలో అనేక జిల్లాలలో ఉష్ణోగ్రతలు నాలుగు అంతకు తక్కువగా పడిపోయాయి. రాష్ట్రంలో అత్యల్పంగా ఉష్ణోగ్రత నమోదైన జిల్లా సంగారెడ్డి కాగా ఇక్కడ 5.6 డిగ్రీలుగా వుంది. దీని తరువాత

>>2

# అది గోబెల్స్ సమ్మిట్

### -హారీష్ రావు విమర్శలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌పై బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు.ఈ సమ్మిట్‌ను గ్లోబల్ సమ్మిట్ కాదు, గోబెల్స్ సమ్మిట్ అంటూ విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్ ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపారని విమర్శించారు. రెండేళ్లుగా పెట్టుబడుల పేరిట కట్టు కథలు తప్ప చేసింది ఏం లేదు.2024 జనవరి నెలలో ముఖ్యమంత్రి, ఐటీ పరిశ్రమల మంత్రి దావోస్ సమావేశానికి వెళ్లారు. 40,232 కోట్ల పెట్టుబడులు సాధించినం అని, 2,500 ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తయని చెప్పారు.. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి? అని ప్రశ్నించారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్ 2024 నిర్వహించింది. 100 దేశాల కంపెనీలు పాల్గొన్నరూ, 20 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నం అని డబ్బా కొట్టారు.ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి? అని ప్రశ్నించారు. జనవరి 2025 వరల్డ్ ఎకనామిక్ ఫోరం దావాస్ లో జరిగిన సమావేశం సీఎం, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నరు. పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నం అని అక్కడ ఎంతో తిరిగినట్లు, ఎంతో కష్ట పడ్డట్లు సూటు బూటు వేసుకున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెట్టించుకున్నరు.అంతా అయిపోయినంక 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు లక్షా డెబ్బై ఎనిమిది వేల కోట్ల (1.78లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్నదని ఘనంగా ప్రకటించారు. ఈ ఒప్పందాల ద్వారా 49,550 ఉద్యోగాలు వస్తయి అన్నరు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి? అని ప్రశ్నించారు. పెట్టుబడులు తెస్తం అని 2 సార్లు దావోస్ పోయిండు. అమెరికా పోయిండు. సౌత్ కొరియా పోయిండు. ఆస్ట్రేలియా పోయిండు, సింగపూర్ పోయిండు, జపాన్ పోయిండు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి? అని ప్రశ్నించారు. నిన్న, మొన్న 2 రోజుల పాటు జరిగిన సమ్మిట్ లో ఏకంగా 5లక్షల కోట్ల పై చిలుకు పెట్టుబడులు, వేల సంఖ్యలో ఉద్యోగాలు అంటున్నరు. రేవంత్ రెడ్డి నీకు బహిరంగ సవాల్ విసురుతున్నా.. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి నువ్వు తిరిగిన దేశాలు, నిర్వహించిన

>>2


బుధవారం పార్లమెంటు వద్ద ఆందోళన చేస్తున్న టిఎంసి ఎంపీలు

# రాహుల్ X అమిత్‌షా

>> బిజెపి ఎన్నికల సంఘాన్ని వాడుకుంటున్నదన్నారు. సిఇసిని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానా, బీహార్‌లలో కూడా ఓట్‌చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. సర్‌ప్రక్రియపై రాష్ట్రాలనుంచి వెల్లువలా ఫిర్యాదులు వస్తున్న సమయంలో ఓటర్ల జాబితాలను తారుమారుచేయకుండా నిరోధించేందుకు ఏంచర్యలు తీసుకున్నారని, ఈసీ నియామకాలు,నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపించాయని పారదర్శక సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా అని ప్రశ్నించారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. కాగా, ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతున్నదని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు అని ఆయన ఎగతాళి చేశారు. మరోవైపు ఓటర్ల జాబితాలపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని హైడ్రోజన్ బాంబుగా పేర్కొనడంపై అమిత్ షా మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడు ఓటు చోర్తీ గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలే అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పనిచేసే సంస్థ కాదని షా అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పాక్షికంగా జరపాల్సిన బాధ్యత ఈసీదేనని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపైపార్లమెంటులో చర్చించాల్సి ఉండగా విపక్షాలు కేవలం సర్‌పైనే దృష్టిపెట్టాయని ఎద్దేవాచేసారు.

## సిఐసి నియామకంపై
# మోడీతో రాహుల్ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** కేంద్ర సమాచార కమిషనర్ ఇతర కమిషనర్లనియామకాలకోసం జరిగిన కీలక సమావేశంలోప్రతిపక్ష నేత హోదాలో రాహుల్‌గాంధీ హాజరుకావడం, నియామకాలపై లిఖిత పూర్వక అభ్యంతరాలను వ్యక్తంచేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య ఈరోజు జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు. నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది. అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని, దానిని లిఖితపూర్వకంగా కూడా సమర్పించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## ఆదిలాబాద్ జిల్లాలో కారు బోల్తా.. ముగ్గురు కూలీలు మృతి

**హైదరాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు మరణించగా మరొకరు గాయపడ్డారు. మృతులంతా ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వారుగా గుర్తించారు. జిల్లాలోని జైనథ్ మండలం తరోడా గ్రామ సమీపంలో వేగంగా వస్తున్న కారు బోల్తా పడింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న మొయినుద్దీన్, సాగర్, మొయిన్‌లో అక్కడికక్కడే మరణించగా మరో వ్యక్తి గాయపడ్డాడు. మరణించిన ముగ్గురు ఆదిలాబాద్ పట్టణంలోని జైజవాన్ నగర్, లక్ష్మీనగర్‌కు చెందిన వారుగా గుర్తించారు. వీరంతా భవన నిర్మాణ పనుల కోసం సమీపంలో గల మహారాష్ట్రకు కారులో వెళ్లి తిరిగి వస్తుంటారు. ఇదే క్రమంలో మహారాష్ట్ర నుంచి తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని జిల్లాలోని రిమ్స్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా వుందని వైద్యులు తెలిపారు. మరణించిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఇప్పటికి 1284 గ్రామాలు...
### మూడో విడతలో 394 సర్పంచ్ స్థానాలకు ఏకగ్రీవం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్10: రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో ఇప్పటి వరకు 1284 గ్రామాల్లో ఏకగ్రీవం జరిగింది. తొలి విడతలో 395 గ్రామాలు, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని బుధవారం అధికారికంగా తెలిపారు. కాగా 3వ విడతలో మొత్తం 4,158 సర్పంచ్ స్థానాలకు గాను 394 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. దీంతో మిగిలిన 3,752 సర్పంచ్ స్థానాల కోసం మొత్తం 12,640 మంది అభ్యర్థులు పోటాపోటీగా బరిలో నిలిచారు. కాగా, అనివార్య కారణాల వల్ల 11 సర్పంచ్ స్థానాలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు స్థానాల ఎన్నికలు కూడా అదే స్థాయిలో ఏకగ్రీవమయ్యాయి. మూడవ విడతలో మొత్తం 36,434 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, వీటిలో 7,916 స్థానాలు ఏకగ్రీవంగా పరిష్కారమయ్యాయి. మిగిలిన 28,406 వార్డు స్థానాల కోసం మొత్తం 75,283 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీకించుకోనున్నారు. కాగా, 112 వార్డు స్థానాలు ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'
### సనాతన ధర్మానికి ప్రత్యేక గుర్తింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. యునెస్కో తన మానవ సంస్కృతికి చెందిన వారసత్వ జాబితాలో దీపావళిని చేర్చినట్లు బుధవారం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో స్పందిస్తూ భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ వార్తతో పులకించిపోతున్నారు. దీపావళి మన సంస్కృతి, విలువలతో పెనవేసుకు పోయింది. ఇది మన నాగరికతకు ఆత్మ లాంటిది. ఈ గుర్తింపుతో దీపావళి ప్రాముఖ్యత ప్రపంచ వ్యాప్తంగా మరింత పెరుగుతుంది. శ్రీరాముడి ఆదర్శాలు మనందరినీ ఎల్లప్పుడూ నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా స్పందిస్తూ, ఇది భారత్‌కు చారిత్రక దినమని అభివర్ణించారు. ప్రధాని మోదీ హయాంలో భారత సాంస్కృతిక వారసత్వానికి అపూర్వమైన అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు. మొట్టమొదటిసారిగా భారత్ ఆతిథ్యమిస్తున్న యునెస్కో 20వ అంతర్ ప్రభుత్వ కమిటీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 13 వరకు ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే దాదాపు 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను పరిశీలించి, దీపావళికి ఈ గుర్తింపునిస్తున్నట్లు యునెస్కో ప్రకటించింది. ఇప్పటివరకు ఈ జాబితాలో కుంభమేళా, దుర్గాపూజ, గుజరాత్ గర్బాయోగా సహా 15 భారతీయ అంశాలు ఉండగా, తాజాగా దీపావళి చేరికతో ఈ సంఖ్య 16కి పెరిగింది.

## విచారణ జరగాలి

>> వాదనలు వినిపించారు. ఇదే కేసులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ వేసేలా సీబీఐని ఆదేశించాలని కోరారు. దర్యాప్తు కొనసాగితే సంచలన విషయాలు వెలుగులోకి వస్తాయని సునీత అభిప్రాయపడ్డారు. దర్యాప్తు కొనసాగించే అవకాశం లేదని నిందితుల తరపు లాయర్లు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. ఈ కేసులో పాక్షిక దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వివేకా హత్యకేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్, వైఎస్ భాస్కర్‌రెడ్డి సోదరుడి కుమారుడు అర్జున్‌రెడ్డి మధ్య కీలక ఫోన్ సంభాషణ జరిగినట్టు సునీత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో.. అర్జున్‌రెడ్డి, కిరణ్ యాదవ్ ఫోన్ సంభాషణలపై దర్యాప్త చేయాలని సీబీఐ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

11-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
సప్తమి మ.2.02
పూర్వఫల్గుణి రా.3.57,జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.43-1.26
దు.ఉ.10.10-10.55, 2) మ.2.38-3.23
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పెద్ద స్థాయిని కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** ఇచ్చిన ఋణాలను తిరిగి వసూలు అవ్వటం కష్టమవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**మిథునం:** మిత్రులతో చేయు నూతన కార్యక్రమములు ఉత్సాహకరముగా, లాభకరముగా ఉంటాయి. వస్త్ర లాభం.

**కర్కాటకం:** మీరు చెబితేనే గాని అభివృద్ధి పనులు మీ కార్యాలయములోని వారికి తెలియవు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** శత్రువుల మూలకముగా కొంత మానసిక ఆందోళనకు గురిఅవుతారు. వాహనయోగం. మిత్రులను కలుస్తారు.

**కన్య :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోండి. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

**తుల :** అనేక లాభదాయక వ్యవహారములు మీకు అనుకూలముగా మారుటవలన అసూయ పెరుగుతుంది.

**వృశ్చికం:** కొన్ని త్యాగముల కొరకు నిర్బంధములను అతిక్రమించ వలసి వస్తుంది. ప్రమోషన్లకు అవకాశం వుంది.

**ధనుస్సు:** సహోదర, సహోదరీ వర్గములు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు.

**మకరం:** స్వజనుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. విక్రయ ప్రదర్శనలు కలిసివస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** విద్యా సారస్వత, రాజకీయ రంగాలలో కొన్ని వివాదాలు రావచ్చు. వ్యాపార ప్రకటనలు ఆకర్షిస్తాయి.

**మీనం :** రహస్యవిరోధులపై విచారణలు, అభియోగాలు సంభవం. ఉమ్మడిగా సాగించే కృషికి ప్రతిఫలం వస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'స్థానిక' పోరు నేడే

>> జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్‌ఈసీ వివరించారు. మొదటి విడత ఎన్నికల్లో 3,834 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతుండగా, సర్పంచ్ స్థానాలకు 12,960 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. తొలి విడతలో 27,628 వార్డు స్థానాలకు 65,455 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. తొలి విడత ఎన్నికలకు 37,562 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.

**రూ. 8 కోట్లు సీజ్: లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ**

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఇప్పటి వరకు రూ. 8 కోట్ల నగదు సీజ్ చేశామని లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ మహేశ్ భగవత్ వెల్లడించారు. రూ. రెండున్నర కోట్ల విలువైన డ్రగ్స్, రూ. 2 కోట్ల క్యాష్, రూ. 3 కోట్ల విలువైన మద్యం సీజ్ చేశామన్నారు. 3,214 మందిపై ఎఫ్ఐఆర్, 31,428 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వివరించారు. కొంత మంది వద్ద నుంచి ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

**తొలి విడతలో..**

తొలి విడత ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రంతో తెర పడింది. ఈ తొలి విడత ఎన్నికల్లో మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడింది. వాటిలో 5 చోట్ల అసలు నామినేషన్లు దాఖలు కాలేదు. మరో 395 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. వీటి మినహా మిగిలిన 3836 సర్పంచ్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ తొలి విడత పోరులో మొత్తం 13,127 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రూ. 175 కోట్ల నిధులను రేవంత్ ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే. అందులో రూ. 100 కోట్ల నిధులను ఇప్పటికే సర్కార్ విడుదల చేసింది.

**మూడు దశల్లో పోలింగ్..**

తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరుగుతున్నాయి. తొలి దశ రేపు అంటే డిసెంబర్ 11న జరుగుతుండగా.. రెండో దశ డిసెంబర్ 14న, మూడో దశ డిసెంబర్ 17వ తేదీన పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.

# రూ.1000 కోట్లతో స్టార్టప్ ఫండ్


>> ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్ట్ అప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయి. గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో. హైదరాబాద్‌లో చాలా స్టార్ట్‌అప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయని వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్ట్‌అప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్ట్ అప్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోల్చుతా అని చెప్పారు. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమిష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్ట్ అప్స్ కూడా అదే విధంగా ఉండాలి అని చెప్పారు. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్ట్ అప్స్, ఇన్నోవేటీవ్ స్టార్ట్‌అప్స్, ఐపీ ఇంటెన్సివ్ స్టార్ట్ అప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలని చెప్పారు. హైదరాబాద్ కేవలం స్టార్ట్ అప్ హబ్ గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నా అని చెప్పారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్లు కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నా. అంటే కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి అని చెప్పారు. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్‌కు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

**యూనివర్సిటీల్లో ఇంక్యూబేషన్ సెంటర్లు: మంత్రి శ్రీధర్ బాబు**

కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఇంక్యూబేషన్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చాలనే లక్ష్య సాధనలో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, లైఫ్ సైన్సెస్ హబ్, వన్ హబ్‌కు ధీటుగా ఈ కేంద్రాలను తీర్చి దిద్దుతామన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్‌ను సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మేం స్టార్టప్ లను కేవలం చిన్న కంపెనీలుగా మాత్రమే చూడటం లేదని, సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు వినూత్న పరిష్కారాలు అందిస్తూ... కొత్త ఉద్యోగాలను సృష్టించే ఎకనామిక్ ఇంజిన్స్‌గా చూస్తున్నామన్నారు. 2024 లో ఇక్కడి స్టార్టప్‌లు 571 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయన్నారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 160 శాతం అధికమని వివరించారు. ముఖ్యంగా హెల్త్ టెక్ రంగంలో 2,139 శాతం వృద్ధి నమోదయ్యిందన్నారు. మహిళా నేతృత్వంలోని స్టార్టప్‌లలో హైదరాబాద్ దేశంలోనే ఆరో స్థానంలో ఉందన్నారు. 531 వుమెన్ లెడ్ స్టార్టప్‌లు 417 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, తమ ప్రభుత్వ పనితీరుకు, ప్రగతిశీల విధానాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తమ ప్రభుత్వం టెక్నాలజీని కేవలం టూల్ గా మాత్రమే చూడటం లేదని, ఒక సమానత్వ సాధనంగా చూస్తోందన్నారు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. స్టార్టప్‌లు, కొత్త ఆలోచనలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు రూ.వేయి కోట్లతో స్టార్ట్‌ఆప్ ఫండ్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. కొత్త ఆలోచనలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని యువ ఆవిష్కర్తలకు హామీ ఇచ్చారు. కాగా, ఇన్వెస్టర్లు, పార్టనర్లు, ప్రభుత్వానికి గూగుల్ ఫర్ స్టార్టప్స్ వారథిగా నిలవనుంది. ప్రపంచస్థాయి ఆవిష్కరణలను గూగుల్ ఫర్ స్టార్టప్స్ ప్రోత్సహించనుంది. ప్రాంతీయ అంకుర పరిశ్రమలను ప్రపంచ స్థాయికి గూగుల్ ఫర్ స్టార్టప్స్ పరిచయం చేయనుంది. ఏడాదిపాటు టీహబ్ లో అంకుర పరిశ్రమలకు ఉచితంగా సీటింగ్ కల్పించనుంది. స్టార్టప్స్‌లకు అవసరమైన సలహాలు, సూచనలు, నైపుణ్యం గూగుల్ ఫర్ స్టార్టప్స్ పెంపొందించనున్నాయి.

## అది గోబెల్స్ సమ్మిట్

>> సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు..దావోస్ పెట్టుబడులు, అమెరికా, సౌత్ కొరియా, జపాన్, సింగపూర్ కంపెనీలు ఎక్కడకు పోయాయి, పెట్టుబడులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి. విదేశీ పర్యటనలు, గ్లోబల్ సమ్మిట్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటం చూస్తే, ఆచరణకు నోచుకోని ఆరు గ్యారెంటీల వలే ఉన్నాయి అని వ్యాఖ్యానించారు.



బుధవారం ఒయులో విసికి చెక్కును అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొన్నం తదితరులు

# ఒయు రూపు మారుస్తా

>> అధ్యాపకులు, ఉద్యోగులతో కిక్కిరిసిన ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించిన ఆయన ప్రసంగించారు. తాను ఇచ్చిన మాట ప్రకారం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఈ గడ్డపై అడుగు పెట్టానని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతం నుంచి, అత్యంత వెనకబడిన ప్రాంతాం నుంచి వచ్చిన వ్యక్తిగా పేదరికరం, పేదల ఎదుగుదలకు ఏం చేయాలనే విషయమై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్న ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి కేటాయించిన నిధులు డబ్బుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నానని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాయానికి వెళ్తుంటే తనకు కొంతమంది ఎందుకు ధైర్యం చేస్తున్నావని అడిగారని ఓయూకు వెళ్లాలంటే ధైర్యం అవసరం లేదని గుండెల నిండా నింపుకున్న అభిమానం ఉంటే చాలని గుర్తు చేశారు. పీవీ నర్సింహా రావు, జైపాల్ రెడ్డి, జార్జ్ రెడ్డి, గద్దర్ లాంటి గొప్ప వ్యక్తులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్న రేవంత్ భవిష్యత్తులో మరింత మంది దేశానికి, ప్రపంచాన్ని నడిపే నాయకత్వం రావాలని పిలుపునిచ్చారు. తనకు విదేశీ భాష రాకపోయినా పేదవాడి మనసు తెలిసిన వాడిగా పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. ఆస్తులు, భూములు లేకపోవటం వెనకబాటుతనం కాదని చదువు లేకపోవటం వెనుకబాటు తనమని గుర్తు చేశారు. ఎలాంటి పైరవీలకు తావులేకుండా ఉద్యోగ నియామకాలు జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణకు గుండెకాయగా అభివర్ణించిన ముఖ్యమంత్రి ఓయూను కాపాడుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దే కమిట్ మెంట్ ఉన్న వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వీసీల కు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు రాజకీయ పార్టీల ఉచ్చులో పడకుండా నిబద్ధతతో నిరంతరం కష్టపడి ఫలితం సాధించాలని హితవు పలికారు. అంతకు ముందు ప్రారంభోపన్యాసం చేసిన ఓయూ విసి కుమార్ మొలుగరం మాట్లాడుతూ వెయ్యికోట్ల నిధులతో సీఎం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చారని కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని టి అక్షరం (విశ్వాసం) ను సూచిస్తుందని, ఇది ఇటీవల జరిగిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ సమ్మిట్‌లో లక్షల కోట్ల పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించడానికి దోహదపడిన విషయాన్ని గుర్తు చేశారు. టి అక్షరం తెలంగాణలోని విద్యాభివృద్ధికి కూడా చిహ్నామన్నారు. తెలంగాణ అన్ని స్థాయిలలో విద్యలో తిరుగులేని నంబర్ వన్ రాష్ట్రంగా మారడానికి వేగవంతమైన మార్గంలో ఉందని ఆయన అభివర్ణించారు. రానున్న చరిత్రలో ముఖ్యమంత్రి సభ ఓ చారిత్రక సందర్భంగా నిలిచిపోతుందన్న ప్రొఫెసర్ కుమార్ పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉన్నంత వరకు రేవంత్ రెడ్డిని గుర్తు పెట్టుకుందని అన్నారు. ముఖ్యమంత్రి రాకకు ముందే ఓయూ అభివృద్ధిపై పలు కన్సల్టెన్సీలు పలు అభివృద్ధి నమూనాలను ఆవిష్కరించారు. అర్ కాప్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంఎ ఆర్కిటిక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, స్కిల్ అండ్ అసోసియేట్స్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులతో సహా, భవిష్యత్తు కోసం అద్భుతమైన, వివరణాత్మక బ్లూప్రింట్‌ను సమర్పించారు.

ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్‌లో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి: కొత్త అకడమిక్ బ్లాక్, పరిశోధన, అభివృద్ధి బ్లాక్, కొత్త బాలుర, బాలికల హాస్టళ్లు, బహుళార్థసాధక క్రీడా కేంద్రం, సమీకృత గ్రంథాలయం, కొత్త ఆరోగ్య కేంద్రం, జీవ వైవిధ్య ఉద్యానవనం, కన్వెన్షన్.. జీవ వైవిధ్య ఉద్యానవనం, కన్వెన్షన్ సెంటర్, మరియు సైకిల్ ట్రాక్‌లు, పాదచారుల నడక మార్గాలతో కూడిన విస్తృత రహదారి నెట్‌వర్క్ ను విజువల్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ చారిత్రక కార్యక్రమం లో సీఎం సలహాదారు కె. కేశవ రావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ ఎం. కోదండ రామ్, వి.హనుమంతరావు,ఎ.వి.ఎన్. రెడ్డి, అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్,నగర మేయర్ జి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పదవులు

>> పెట్టుబడులు వస్తున్నాయని ఇదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్‌కు గ్లోబల్ సమ్మిట్ నిదర్శనమని అభివర్ణించారు. గ్లోబల్ సమ్మిట్ కి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. దావోస్ వలన లక్షా70 వేల కోట్ల రూపాయలపెట్టుబడులు వచ్చాయనీ గణాంకాలతో వివరించారు. ఫోర్త్ సిటీ చారిత్రాత్మకం అనిఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ ఒకటే అన్నారు. అన్ని రంగాల పరంగా హబ్ ఫ్యూచర్ సిటీ ఉంటుందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో దేశం చూపు తెలంగాణ వైపుమాత్రే ఉంటుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండేళ్ల పాలనలో అభివృధి,సంక్షేమం ఎజెండా గా సుపరిపాలన కొనసాగుతోందని అన్నారు. మెట్రో ఫేజ్ తో పాటు మూసీ సుందరీకరణ ఫ్యూచర్ సిటీలో పార్టీ కోసం స్థలం వంటివి ఇస్తామని తెలిపారు. ఉద్యోగుల పై హరీష్ రావు స్పష్టమైన నిర్ణయం వెల్లడించాలని మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసం పాలైందనీ ఆవేదన చెందారు. తెలంగాణ భవిష్యత్ కి గ్లోబల్ సమ్మిట్ సరికొత్త దార్శనికత ఇస్తుందని అన్నారు. లావాదేవీల్లో తేడాల వల్లే కవిత విమర్శలు చేస్తుందని అన్నారు. కవిత వలన బిఆర్ఎస్ నేతల లూటీలు బయటకు వస్తున్నాయనీ ఆయన చెప్పారు. కవిత లూటీ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరపాలనీ డిమాండ్ చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కంటే ప్రజాపాలనలో నాలుగింతలు అభివృద్ధి,సంక్షేమం జరిగిందని అన్నారు. గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక సాధారణ విషయం కాదు.. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు ప్రత్యేక దృష్టి ఉందని అన్నారు. గతంలో 50 ఎకరాలు భూదానం చేశానని చెప్పారు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణం లో జరుగుతున్నాయనీ చెప్పారు. . ప్రియాంక గాంధీ చరిత్రను మరోసారి గుర్తు చేశారు. వందేమాతరం ఆచరించింది కాంగ్రెస్ పార్టీపై రాజకీయ లబ్ధి కోసం ప్రధాని చవకబారు మాటలు మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ భవిష్యత్‌లో ఇక అధికారం రాదు గతం తప్ప బిఆర్ఎస్‌కి భవిష్యత్తు లేదు.తెలంగాణ తల్లి విగ్రహాలు ఎవరు తీయలేరు అధికారం లో ఉంది వారు పెట్టలేకపోయారు. మేము పెట్టాముసోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది,నిజమైన తల్లి సోనియా గాంధీ అని అన్నారు.

# చలి తీవ్రత అధికం

>> ఆసిఫాబాద్‌లో ఆరు డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 6.2 డిగ్రీలుగా వుంది. హైదరాబాద్‌జిల్లాలోనే అత్యధికంగా 12.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. వచ్చే వారం రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయే అవకాశం వుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం రాత్రి ఆయా జిల్లాలలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలావున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 6.6, వికారాబాద్‌లో 6.9, సిద్దిపేట్‌లో 7.4, కామారెడ్డిలో 7.8, నిజామాబాద్‌లో 7.8, మెదక్‌లో 7.8, నారాయణ్‌పేట్ లో 8.2, నిర్మల్‌లో 8.6, సిరిసిల్లాలో 8.7, పెద్దపల్లిలో 8.9, జగిత్యాలలో 8.9, ములుగులో 8.9, భువనగిరిలో 9, నాగర్‌కర్నూలులో 9.2, భూపాలపల్లిలో 9.2, మహబూబ్‌నగర్‌లో 9.3, మేడ్చల్‌లో 9.4, మంచిర్యాలలో 9.4, మహబూబాబాద్‌లో 9.8, నల్లగొండలో 10, వరంగల్‌లో 10.2, హనుమకొండలో 10.4, జనగాంలో 10.8, వనపర్తిలో 10.8, గద్వాల్ 11.1, సూర్యాపేట్‌లో 11.6, ఖమ్మం 11.9, హైదరాబాద్‌లో 12.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల్లో గరిష్టంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పడిపోవడం గమనార్హం.

## తెలంగాణ రైజింగ్ 2047
## లక్ష్యాల్లో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట
### జర్మనీ తరహాలో అప్రెంటిస్‌షిప్ విద్యా విధానం, పోర్టల్ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించేందుకు నిర్దేశించిన లక్ష్యాలను ఛేదించాలంటే రాష్ట్రంలో అధికంగా ఉన్న యువత చాలా కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. నైపుణ్యంతో కూడిన యువతే లక్ష్యానికి చేరుకునేందుకు చోదక శక్తి వంటిది. వారిని బలోపేతం చేయాలంటే విద్య, క్రీడలు, ఆవిష్కరణలు, నైపుణ్యాలు అవసరమని ప్రభుత్వం యోచిస్తోంది. దీనిపై విజన్ 2047 డాక్యుమెంట్‌లో సమగ్ర కార్యాచరణను పొందుపర్చింది. పరిశ్రమల్లో అవసరమయ్యే విధంగా నైపుణ్యాలతో కూడిన మానవ వనరులుగా తీర్చిదిద్దాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రస్తుతం యువతలో డిజిటల్ స్కిల్స్‌లో, అందులోనూ ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ (ఏఐఎమ్ఎల్), ఆరోగ్య రంగ కార్యకర్తలు, అలాగే ఇతర ఉద్యోగాలైన ఎలక్ట్రీషియన్స్, హార్ట్‌వేర్ మెకానిక్స్‌కు జపాన్, యూకే, జర్మనీలతో పాటు ఆసియా పసిఫిక్ తదితర దేశాల్లో ఆదరణ ఎక్కువగా ఉంది. అధికారులు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని, వివిధ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు టామ్‌కామ్‌ను బలోపేతం చేయనున్నారు. దీని కోసం విదేశాలకు వెళ్లదలచుకునే వారికి ఆయా దేశాల భాషల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మన దేశంలో విద్యా వ్యవస్థలో ప్రాక్టికల్స్ కంటే థియరీ విధానమే ఎక్కువగా ఉంటుంది. దీంతో తరగతి గది పాఠాలకే విద్యార్థులు పరిమితమవుతున్నారు. కానీ, జర్మనీ విద్యా వ్యవస్థలో ద్వంద్వ విధానం (డ్యూయల్ అప్రెంటిస్ షిప్ మోడల్) అమలవుతోంది. వీరు వారంలో ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే కళాశాలల్లో పాఠాలు చదువుకుంటారు. మరో నాలుగు లేదా ఐదు రోజులు పరిశ్రమల్లో శిక్షణ పొందుతారు. అక్కడ పనిచేసినందుకు గానూ కొంత మొత్తంలో స్టైఫండ్ ను చెల్లిస్తారు. అలాంటి అప్రెంటిస్‌షిప్ వ్యవస్థనే మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసుపై సుప్రీం కోర్టు అసహనం

# విచారణ మళ్లీ వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపి, పోలీసు శాఖలో దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధి ంచిన కేసు విచారణ తీరుపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. దీనిపై బుధవారం జరిగిన విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. మంగళవారం వాయిదాపడ్డ ఈ కేసు విచారణ బుధవారం మొదలైన వెంటనే మొదటి ముద్దాయిగావున్న ప్రభాకర్‌రావు తరపున వాదించే సీనియర్ న్యాయవాది హాజరు కాకపోవడంతో మరో న్యాయవాది వాయిదా కోరారు. దీనిపై ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఈ కేసు విచారణను ప్రభాకర్‌రావు తరపు న్యాయవాదులు కావాలని పొడిగిస్తూ వస్తున్నారని ఆయన వాదించారు. ఎస్ఐబి మాజీ బాస్ డాక్టర్ ప్రభాకర్ రావు కు వున్న మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం తరపున వాదించిన న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు. ఫోన్‌ట్యాపింగ్‌లో ప్రభాకర్‌రావు అన్ని నిబంధనలను ఉల్లంఘించడంతోపాటు చట్టాన్ని తుంగల్లో తొక్కారని న్యాయవాది వాదించారు. ఇదే సమయంలో ఆయన పోలీసులకు ఎంతమాత్రం సహాకరించడ లేదని, వెంటనే మధ్యంతర బెయిల్ రద్దు చేస్తే కస్టడీలోకి తీసుకుని విచారించి అసలు నిజాలు బ యటకు తెస్తామని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. అయితే ఈ వాదనలతో ప్రభాకర్‌రావు తరపున వాదిం చిన మరో న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత ఈ కేసు విచారణను గురు వారానికి సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

# అధికారుల నిర్లక్ష్యంతో అభ్యర్థుల గుర్తులు తారుమారు

## మొదట ఫుట్‌బాల్.. తర్వాత ఉంగరం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికల గడువు ముగిసి రెండు సంవత్సరాల అనంతరం ఆలస్యంగా జరుగుతున్న స్థానిక పంచాయతీ ఎన్నికలలో అప్పటికే రిజర్వేషన్లతో ఏడేండ్ల బట్టి ఎదురుచూసిన ఆశావాహుల రాజకీయ జీవితాలు రెండుసార్ల వచ్చిన నోటిఫికేషన్లతో తలకిందులు కాగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలను 6 క్లస్టర్లుగా అధికారులు విభజించి ఒక్కొక్క క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారులను నియమించారు. మంగళవారం విత్ డ్రా చేసుకున్న సాయంత్రం 5 గంటల తర్వాత అధికారులు సిర్సపల్లి క్లస్టర్ లోని సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి, రంగాపూర్ గ్రామాలలో నామినేషన్ వేసిన అభ్యర్థులకు అధికారుల నిర్లక్ష్యం వల్ల వారికి కేటాయించిన గుర్తులు ముందుగా 6 గంటల ప్రాంతంలో ఒకటి కేటాయించడం జరిగింది. తిరిగి రాత్రి 11 గంటల సమయంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి రాత్రి 11 గంటల సమయంలో 4 గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల గుర్తులు మారినట్లు అర్ధరాత్రి ప్రకటించడంతో అభ్యర్థుల భవితవ్యాలు తల్లకిందులైన సంఘటన సిర్సపల్లి క్లస్టర్ లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం ఈనెల 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించాల్సిన అధికారులు చేసిన తప్పిదంతో గందరగోళం ఏర్పడింది. హుజురాబాద్ డివిజన్‌లో మూడవ విడత ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహారణ ఈ నెల 9న ముగిసింది. నామినేషన్ల ఉపసంహారణ మధ్యాహ్నం 3 గంటలకు పూర్తి కావడంతో మిగిలిన




అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారి ప్రకటించి వారికి గుర్తులు ఎన్నికల సంఘం రూపొందించిన నిబంధనల ప్రకారం కేటాయించాలి. కాగా మంగళవారం నామినేషన్ల ఉపసంహారణ పూర్తికాగానే రిటర్నింగ్ అధికారి సర్పంచ్, వార్డు సభ్యులకు గుర్తులను కేటాయించి వారికి ఫామ్ - 9 ద్వారా అందజేశారు.

దాంతో పోటీ చేసే అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులతో పోస్టర్లు, కరపత్రాలు, స్టిక్కర్లు ప్రింట్ చేయించి ప్రచారం ప్రారంభించుకున్నారు. కాగా రాత్రి 11 గంటల సమయంలో అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి నుండి మీ గుర్తు మారింది మీకు మరో గుర్తు కేటాయించాము అంటూ సమాచారం పంపించారు. మారిన గుర్తుతో ఫామ్ - 9 పంపించి మార్చుకోమని సూచన చేశారు. దీంతో అప్పటి వరకు తమకు కేటాయించిన గుర్తుతో ప్రచారం నిర్వహించుకున్న అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. అప్పటి వరకు తాము ప్రచారం చేసిన గుర్తు బదులు మరొక గుర్తు రావడంతో పాత గుర్తుతో ప్రింట్ చేయించిన వాటిని పక్కన పెట్టి తిరిగి మరొకసారి కేటాయించిన గుర్తుతో ప్రచారం మొదలుపెట్టారు. సిర్సపల్లి క్లస్టర్ లోని నాలుగు గ్రామాలలో ఉన్న సర్పంచ్, పలు వార్డులకు చెందిన వార్డు సభ్యులకు ఇదే విధంగా జరగడంతో వారంతా బుధవారం హుజురాబాద్ లో జరిగిన ఎన్నికల అవగాహన సదస్సులో అధికారులకు మొరపెట్టుకున్నారు. కొంతమంది తమకు ఎవరు సమాధానం చెబుతారని అధికారులను ప్రశ్నించారు.

ఇది ఆర్‌వో కు సంబంధించిన విషయం తమకు తెలియదని వారు సమాధానం చెప్పారు. ఎన్నికల విధులను నిర్వహించే అధికారులు ఎన్నికల నియమ, నిబంధనలు తూచా తప్పకుండా అమలు జరపాలి, కానీ నాలుగు గ్రామాలకు సంబంధించిన పలు వురికి ఇలా గుర్తుల కేటాయింపు తప్పు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు అభ్య ర్థులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల విధుల విషయం లో రిటర్నింగ్ అధికారి అజాగ్రత్తగా ఉండడం పట్ల పలువురుఅభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తమకు కలిగిన అసౌకర్యం, అయోమయం ఎవరు తీర్చాలని వారు అంటున్నారు.

# ప్రిలాంచ్ మోసాలు.. భువనతేజ రియల్ ఎస్టేట్స్ ఇన్‌ఫ్రాపై ఇడి దాడులు

**హైదరాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ప్రీలాంచ్ రియల్ ఎస్టేట్ మోసాలతో వేలాది మందిని నిండా ముచి వందల కోట్ల రూపాయలను కొల్లగొ డుతున్న రియల్ ఎస్టేట్ కంపెనీలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దాడుల పరంపర కొనసాగుతూనే వుంది. ఇప్పటికే ప లు రియల్ ఎస్టేట్ కంపెనీలపై దాడులు చేసి కేసులు నమోదు చేసి పలువురు నిర్వాహకులను అరెస్టు చేసిన ఈడీ తాజాగా బుధవారం నాడు నగర ంలోని భువనతేజ రియల్ ఎస్టేట్స్ ఇన్‌ఫ్రా అనే కంపెనీపై దాడి చేసింది. ఈ కంపెనీ ఫ్రీలాంచ్ పేరిట 70 కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తేయడంతో బాధితులు ఇప్పటికే సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై సిసిఎస్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఓవైపు సిసిఎ స్ విచారణ సాగుతుండగానే ఈడీ రంగంలో దిగి నాలుగుచోట్ల దాడులు చేసింది. ఈ కంపెనీ ఎండి సుబ్రమణ్యంతో పాటు ఇతర నిర్వాహకుల ఇళ్లలో సోదాలు చేబట్టి కీలక పత్రాలను జప్తు చేశారు. ఈ కంపెనీ అడ్డగోలుగా బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసిందని ఈడీ అధికారులు తెలి పారు. సిసిఎస్‌లో నమోదైన ఫిర్యాదు ఆధారంగా ఈడీ అధికారులు దాడులు చేబట్టారు.

# రేప్ కేసులో యువకుడికి 20యేళ్ల జైలు

**నస్పూర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. 2021లో మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల బాలికను ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మాస్టర్ బోరెం సాయి సునీల్ (21) కిడ్నప్ చేసి అత్యాచారం చేశాడు. ఈ కేసును విచారించిన మంచిర్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ బుధవారం తీర్పు వెలువరించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ ఏ. రాంభావ్ 13 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి, నిందితుడికి శిక్ష పడేలా బలమైన వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో సాయి సునీల్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 12 వేల జరిమానా విధించారు. బాధితురాలికి రూ. 4లక్షల పరిహారం అందజేయాలని ఆదేశించారు. స్పెషల్ పీపీ డాక్టర్ ఏ. రాంభావ్ వాదనలు, సాక్ష్యాధారాల వల్లే నిందితుడికి శిక్ష పడిందని, ఈ కేసులో ప్రతిభ చూపిన పోలీసు అధికారులను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## అంతర్రాష్ట్ర జలవనరుల ఇన్‌చార్జి ఎస్ఇ, ఇఇలకు పోస్టింగ్

**హైదరాబాద్,డిసెంబరు 10,ప్రభాత వార్త:** నీటిపారుదలశాఖ అంతరాష్ట్ర జల వనరుల విభాగం ఇంచార్జీ సూపరిటెం డెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు బుధవారం నీటిపారుదల శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. అంతరాష్ట్ర జలవనరుల ఇంచార్జీ సుపరిటెండెంట్ ఇంజనీరుగా సల్లా విజయ్‌కుమార్, ఇంచార్జీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కన కం వెంకట నారాయణను నియమించారు.

## మొరాకోలో కుప్పకూలిన రెండు భవనాలు

# 22మంది మృతి, 16 మందికి తీవ్రగాయాలు

**ఫెజ్(మొరాకో),డిసెంబరు 10:** మొరాకోలోని రెండుభవనాలు ఒకేసారి కుప్పకూలిపోవడంతోకనీసం 22 మందికిపైగా మరణించగా మరో 16 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. అత్యంత పురాతనమైన ఫెజ్‌నగరంలో బుధవారం తెల్లవారుజామున నాలుగంతస్తుల నివాసభవనాలు ఒక్కసారిగా కూలిపోయాయి. ఈ భవనాల్లో ఎనిమిది కుటుంబాలు ఉన్నాయని స్థానిక అధికారులు తెలిపారు. గాయపడిన వారిని హుటాహుటిన ఆసుపత్రులకు తరలించి శిథిలాలకింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు రక్షణ ఆపరేషన్ కొనసాగించారు. ముందస్తుచర్యల్లోభాగంగా కూలినభవానాలసమీపంలోని నివాసితులందరినీ ఖాళీచేయించారు. ఈశాన్య మొరాకోలోని ఫెజ్, ఉత్తర ఆఫ్రికాదేశంలోని పురాతననగరాల్లో ఒకటి. 8వ శతాబ్దంనాటి మాజీ సామ్రాజ్య రాజధాని అయిన ఫెజ్‌లో ఈ విషాదంచోటుచేసుకుందిన అల్‌ముస్తాక్బాల్‌ప్రాంతంలోని ఈ భవనాల్లో ఎనిమిది కుటుంబాలుంటున్నాయి. ఈ భవనాలు



చాలాకాలంగా పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయని అధికారులు తెలిపారు. గతంలో మేనెలలో ఫెజ్‌లోని వేరొకప్రాంతంలో ఒకశిథిలావస్థకు చేరుకున్న భవనం కూలిపోవడంతో తొమ్మిదిమంది మరణించారు. అంతకుముందు ఫిబ్రవరి 2024లో భారీ వర్షాలు బలమైన ఈదురుగాలుల కారణంగా పాతనగరంలో ఒక ఇల్లుకూలిపోయి ఐదుగురు మృతిచెందారు. ఇటీవలికాలంలోమొరాకోలో ఇలాంటిశిథిలావస్థకు చేరినభవనాలు కూలిన అనేక సంఘటనలు న్నాయి. 023 సెప్టెంబరు 8న అట్లాస్ పర్వతప్రాంతంలో 6.8 తీవ్రతతో సంభవించిన భూకంపం తర్వాత అనేక నిర్మాణాలు బలహీనపడ్డాయని అధికారులు పేర్కొంటున్నారు.

# సిఎం ఇంటి వద్ద భద్రతా సిబ్బందిపై సోమాలియా దేశస్థుల దాడి

## మద్యం మత్తులో దుశ్చర్య

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), డిసెంబరు 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరంలో ఇద్దరు విదేశీయులు మద్యం మత్తులో ముఖ్యమంత్రి నివాసం వద్ద ఉండే భద్రతా సిబ్బందిపై దాడి చేసిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 36లోని ఒక పబ్‌కు రెండు రోజుల క్రితం ఇద్దరు సోమాలియా దేశానికి చెంది టోలిచౌకి ప్రాంతంలో నివసించే ఇలామిన్ అలీ(25), ఇలామిన్ బషీర్(20)లు జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 36లోని ఒక పబ్‌కు వచ్చారు. మద్యం మత్తులో పబ్‌లో ఇతరులతో గొడవ పడ్డారు. ఆ గొడవ కాస్త పబ్ నుంచి సీఎం ఇంటి సమీపంలోకి చేరింది. అక్కడ గొడవ జరుగుతుండటంతో సీఎం ఇంటివద్ద ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లు గొడవ వద్దకు వెళ్లారు. సోమాలియా దేశానికి చెందిన వారిని నియంత్రిచేందుకు ప్రయత్నించే క్రమంలో ఒకరు కానిస్టేబుల్‌పై చేయి చేసుకోగా మరొకరు పక్కనే ఉన్న పెద్ద సిమెంటు రాయితో దాడి చేసేందుకు ప్రయత్నం చేశాడు. అదే సమయంలో జూబ్లీహిల్స్ పెట్రోలింగ్ పోలీసులు అక్కడికి చేరుకుని వారిద్దరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా సీఎం ఇంటి వద్ద ఉన్న సిబ్బందిపై దాడి చేసిన ఇద్దరు సోమాలియా దేశస్థులపై జూబ్లీహిల్స్ పోలీసులు సుక్షన్ 70బి సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కరుణాగోపాల్‌కు వీరసావర్కర్ అవార్డు ప్రదానం

## అందచేసిన రక్షణ మంత్రి రాజనాథ్‌సింగ్

**హైదరాబాద్,డిసెంబరు 10,ప్రభాతవార్త:** బిజెపి మహిళా పాలసీ,పరిశోధన జాతీయ ఇంచార్జ్, ఫ్యూచర్‌స్టిక్ సిటీస్ ఫౌండేషన్ అధ్యక్షురాలు కరుణాగోపాల్‌కు బుధవారం న్యూఢిల్లీలో "వీరసావర్కర్ అంతర్జాయ ప్రభావిత అవార్డు-2025"ను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధానం చేశారు. కరుణాగోపాల్‌తో పాటు ఎంపిలు సుదాం త్రివేది, బాన్సూరీ స్వరాజ్,శశిథరూర్, విదేశీవ్యవహారాలశాఖలో మాజీ ఎంఒఎస్ మురళీధరన్, జపాన్‌కు చెందిన మిత్సుకినిషిహార,డాక్టర్ బు అబ్దుల్లా, అమెరికా చెందిన ఓలా పీటర్‌సన్, స్విజర్లాండ్‌కు చెందిన దయానా సుతారాలకు ప్రధానం చేశారు. జాతీయవాదం, సామాజిక పరివర్తన, అసాధారణ విజయాలను నమోదు చేసిన వ్యక్తులను గుర్తించి పురాణ విప్లవకారుడు, దూరదృష్టికలిగిన దేశభక్తుడైన వినాయక్ దామోదర్ సావర్కర్ కు నివాళిగా గౌరవిస్తూ అవార్డును ప్రధానం చేశారు. కరుణాగోపాలన్ టెక్నాలజీ ఇన్నోవేషన్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ పబ్లిక్ పాలసీ రూపకల్పనలో అత్యతంత గొప్ప ప్రతిభను చూపినందకు రెండు దశాబ్దాలకు పైగా నగర అభివృద్ధి నేషనల్ బెస్ట్ ప్రాక్టిస్ కింద వంద స్మార్ట్ సిటిస్ పథకం రూప కల్పనకు చేసిన మార్గదర్శకాలకు ఈ గుర్తింపు ఇస్తున్నట్లు మంత్రి రాజనాథ్ సింగ్ తెలిపారు. రష్యాలో కృత్రిమ మేథో సదస్సు, రువవాండా లోని కామన్వెల్త్ బ్రిక్స్ ఫోరం,పారిస్‌లోసివోపి21, దుబాయ్ ప్రపంచ సదస్సు, హార్వర్డ్ విశ్వవి ద్యాలయంలో ఆమె అనేక అంశాలపై చేసిన ప్రసంగాలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇచ్చి గౌరవిస్తున్నామని తెలిపారు. ఆమె ఐఐటి కాన్పుర్ ఎఐ సలహాదారుగా బోర్డ్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్‌లో పని చేస్తున్నారని మంత్రి వివరించారు.

# ప్రేమ వ్యవహారంలో యువకుడి హత్య

## కూతుర్ని ప్రేమించాడని కొట్టి చంపిన తల్లి, అమీన్‌పూర్‌లో దారుణం

**పటాన్ చెరు, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ప్రేమ వ్యవహారంలో యువకుడిని హత్య చేసిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అమీన్ పూర్ సీఐ నరేష్ వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కాకాని జ్యోతి, శ్రావణ్ సాయి (19) మైసమ్మ గూడలో



సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవ త్సరం చదువుతున్నాడు. అతనితో పదో తరగతి వరకు చదివిన అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సృజన లక్ష్మీ ్మ సాయి విడోస్‌లో ఉండే తమరుపల్లి శ్రీజ తో పరిచయంఉంది. ఆ పరిచయంతో గత కొంతకాలంగా వారిద్దరు ప్రేమిం చుకుంటున్నారు. ప్రేమ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో ఇరువురు కుటుంబ సభ్యులు ఇద్దరిని హెచ్చరించారు. మంగళవారం ఉదయం శ్రావణ్ సాయి సృజనలక్ష్మీ ్మ కాలనీలోని శ్రీజ ఇంటికి వెళ్ళాడు. అక్కడ శ్రీజ తల్లి సిరితో వాగ్వాదం జరిగింది. దాంతో శ్రీజ తల్లి సిరి క్రికెట్ బ్యాట్‌తో శ్రీజను శ్రావణ్ సాయినికొట్టింది. శ్రావణ్ సాయికి తలపై వీపుపై అంతర్గత దెబ్బలు తగిలాయి. శ్రీజకు చేయి విరగడంతో తల్లి, సోదరుడు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రాత్రి వరకి శ్రీజ వాళ్ళఇంట్లో ఉన్న శ్రావణ్ సాయి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో ఆస పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు అతని పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. అమీన్ పూర్ పోలీసులు హత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


# డిజిపిని కలిసిన మినిస్టీరియల్ అసోసియేషన్ కార్యవర్గం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో పనిచేసే మినిస్ట్రీరియల్ స్టాఫ్ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం డిజిపి శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గం సభ్యులను డిజిపి అభినందించారు. ఉద్యోగుల సంక్షే మం కోసం అందరు సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. డిజిపిని కలిసిన వారిలో అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్, హ పీసుద్దీన్, కార్యదర్శి శివరంజని, జాయింట్ సెక్రటలు కవిత, శ్యాం కుమార్, కోశాధికారి సంకీర్త్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివకుమార్ సహా ఇతర సభ్యులున్నారు.

# జన్మతఃపౌరసత్వం బానిసల పిల్లలకోసమే

### ధనవంతులు,వలసదారుల కుటుంబాలకోసం కాదు..

### అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



**వాషింగ్టన్, డిసెంబరు 10:** అమెరికాలో జన్మతః పౌరసత్వం (బర్త్‌రైట్ సిటిజన్‌షిప్) అనేది బానిసల పిల్లల కోసం ఉద్దేశించిందే తప్ప, ఇతర దేశాల నుంచి వచ్చే ధనిక వలసదారులు తమ కుటుంబం మొత్తానికి పౌరసత్వం కల్పించుకోవడానికి కాదని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంపై సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించిన కొద్ది రోజులకే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికన్ న్యూస్ అవుట్‌లెట్ పొలిటికోతో మాట్లాడుతూ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ట్రంప్ సమర్థించుకున్నారు. చారిత్రకంగా చూస్తే ఈ కేసు అంతర్యుద్ధం సమ యంలో బానిసల పిల్లలకు సంబంధించినది. అంతేగానీ, ఏదో ఒక ధనిక దేశం నుంచి వచ్చిన వ్యక్తి మన దేశంలో అడుగుపెట్టి, వారి కుటుంబం మొత్తాన్ని అమెరికా పౌరులుగా మార్చడానికి కాదు. ఈ విషయాన్ని ఇప్పుడు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. సుప్రీంకోర్టులో ఈ కేసులో ఓడిపోతే అది దేశానికి వినాశకరం అవుతుందని ఆయన హెచ్చరించారు. జనవరి 2025లో, అక్రమ వలసదారులు మరియు తాత్కాలిక వీసాలపై ఉన్నవారికి అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వం గుర్తించడాన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై పలు ఫెడరల్ కోర్టులు స్టే విధించడంతో, ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. డిసెంబర్ 5న ఈ అప్పీల్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థా నం, వచ్చే వేసవిలో తీర్పు వెలువరించే అవకాశం ఉంది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం, దేశ సరిహద్దుల్లో పుట్టిన వారికి పౌరసత్వం లభిస్తుంది. అయితే, 'ఆ తల్లిదండ్రులు అమెరికా అధికార పరిధికి లోబడి' ఉండాలన్న నిబంధనపైనే ప్రస్తుతం భిన్నవాదనలు వినిపిస్తున్నాయి.

# 13న హైదరాబాద్‌లో లియోనెల్ మెస్సీ సందడి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 10:** ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనలో భాగంగా ఈ నెల 13న హైదరాబాద్‌కు రానున్నాడు. ది గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగే 7 వర్సెస్ 7 సెలబ్రిటీ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మెస్సీ గోట్ కప్‌నకు అటెండ్ అవనున్నాడు. ఈ అర్జెంటీనా లెజెండ్ ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అటు ఫుట్‌బాల్ అభిమానులు ఇటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు ఎందరో చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 13న తెల్లవారుజామున కోల్‌కతాకు చేరడంతో మెసీ భారత పర్యటన అధికారికంగా ప్రారంభమవుతుంది. అదే రోజు అక్కడ తన 70 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నాడు. ఇప్పటివరకూ అతడి అతిఎత్తైన విగ్రహమిదే. భద్రతాకారణాల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా నిర్వహించనున్నట్టు అక్కడి అధికారులు తెలిపారు. అదే రోజు సాయంత్రం.. ప్రత్యేక విమానం ద్వారా మెస్సీ హైదరాబాద్‌కు విచ్చేయనున్నాడు. అతడితో పాటు సుమారు 200 మందితో కూడిన టీమ్ కూడా భాగ్యనగరానికి రానుంది. ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ అనంతరం ఈ స్టార్ ఆటగాడు.. యంగ్ టాలెంటెడ్ ప్లేయర్లకు మాస్టర్ క్లాస్ ఇవ్వనున్నాడు. ఆ తర్వాత పెనాల్టీ షూటౌట్స్‌లో సందడి చేయనున్నాడు. చివర్లో మ్యూజికల్ కాన్సెర్ట్ జరగనుంది. ఆరోజు రాత్రి మెస్సీ నగరంలోనే బస చేయనున్నాడు. ఈ లెజెండరీ ప్లేయర్ నగర పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేశారు. మెస్సీ, అతడి బృందం హైదరాబాద్‌కు చేరుకున్నప్పటి నుంచి స్వదేశానికి వెళ్లేంతవరకూ భారీ భద్రత కల్పించనున్నారు .హైదరాబాద్ పర్యటన ముగిశాక.. మరుసటి రోజు ముంబయికి వెళ్లనున్నాడు మెస్సీ. అక్కడ సెలబ్రిటీలతో కలిసి ఓ ఫ్యాషన్ షోలో పాల్గొననున్నాడు. ఆ తర్వాత ఓ సామాజిక సేవ కోసం నిర్వహించే ఈవెంట్‌లో ర్యాంప్ వాక్ చేసి అలరించనున్నాడు. చివరగా ఢిల్లీ చేరుకుని ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ కానున్నాడు. అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమాలు ముగిశాక అదే రోజు రాత్రి స్వదేశానికి బయలుదేరనున్నాడు. మెస్సీ భారత్‌కు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో 2011లో వెనిజువెలాతో జరిగిన ఓ ఫ్రెండ్లీ మ్యాచ్ కోసం కోల్‌కతాలో పర్యటించాడు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం. G/E.29/Tr./ టెండర్ ప్రకటన /33/2025-26 PUB1571

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు ఈ క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-TRD-29-eTN-61-2025-26, పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్-GTL-RU సెక్షన్‌లో 120 TKM ప్రైవేట్ సైడింగ్స్ యొక్క OHE నిర్వహణ కార్యకలాపాల యొక్క అవుట్ సోర్సింగ్. సుమారు విలువ (రూ): 73,00,043, బయానా (రూ): 1,46,000/-.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 31.12.2025, 15.00 గం. వద్ద.

గమనిక:

1. టెండరుదారులు టెండర్ డాక్యుమెంట్‌ను www.ireps.gov.in. నుండి ఉచితంగా డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (through http://ireps.gov.in) PUB1572

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ పద్ధతిలో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 01, నిట్ నం. C/E.29/TRD/SC/51/2025-26, పని పేరు: టెండర్ నం. C/E.29/TRD/SC/51/2025-26 తేది: 05.12.2025 SC డివిజన్‌లో స్విచింగ్ స్టేషన్‌లు మరియు ట్రాక్షన్ సబ్-స్టేషన్ వద్ద గ్యాంట్రీ ఐసోలేషన్ అమరిక యొక్క ఏర్పాటు. అంచనా ధర (రూ): 2,82,97,788.80, పూర్తి చేయు కాలం: 180 రోజులు, ముగింపు యొక్క తేది: 06.01.2026 15.00 గం. వద్ద.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ http://ireps.gov.inకు దయచేసి లాగిన్ అవ్వండి.
2) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
3) టెండర్ షరతులు/ఇతర వివరాలు ireps.gov.inలోని IREPS వెబ్‌సైట్‌లోని టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి. దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే వీక్షించవచ్చు.
4) కాబోయే టెండరుదారులు అందరూ టెండర్ ఫారం ఖర్చును మరియు బయానాని ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాలని అభ్యర్థన.
5) టెండర్ నోటీసును సీనియర్ DEE/TrD, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడును.
6) ఎటువంటి కారణం చెప్పకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
7) అందరూ కాగోరు టెండరుదారులు GSTIN గుర్తింపు నంబర్‌లను పొంది వారి ఆఫర్‌లతో పాటు సమర్పించాలని సూచించడమైనది.
8) టెండర్ సమర్పణ వ్యవధి (ప్రారంభ తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కోసం టెండరుదారుడు గమనించాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TRD/సికింద్రాబాద్

ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (through http://ireps.gov.in) PUB1573

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ పద్ధతిలో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 01, నిట్ నం. C/E.29/TRD/SC/53/2025-26, పని పేరు: టెండర్ నం. C/E.29/TRD/SC/53/2025-26, తేది: 12.11.2025 SC డివిజన్-1) SC డివిజన్‌లో OHE/PSI మౌలికతకు విశ్వసనీయత అభివృద్ధి 2) SC డివిజన్‌లో వంతెనలు/కల్వర్ట్‌లు/కర్వ్‌ల దగ్గర OHE ఫౌండేషన్ కొరకు మట్టి నింపటం & రాళ్ళు పేర్చడం యొక్క ఏర్పాటు. అంచనా ధర (రూ): 4,72,46,731.50, పూర్తి చేయు కాలం: 180 రోజులు, ముగింపు యొక్క తేది: 05.01.2026 15.00 గం. వద్ద.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ http://ireps.gov.inకు దయచేసి లాగిన్ అవ్వండి.
2) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
3) టెండర్ షరతులు/ఇతర వివరాలు ireps.gov.inలోని IREPS వెబ్‌సైట్‌లోని టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి. దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే వీక్షించవచ్చు.
4) అందరూ కాబోయే టెండరుదారులు టెండర్ ఫారం ఖర్చును మరియు బయానాని ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాలని అభ్యర్థన.
5) టెండర్ నోటీసును సీనియర్ DEE/TrD, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడును.
6) ఎటువంటి కారణం చెప్పకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
7) అందరూ కాగోరు టెండరుదారులు GSTIN గుర్తింపు నంబర్‌లను పొంది వారి ఆఫర్‌లతో పాటు సమర్పించాలని సూచించారు.
8) టెండర్ సమర్పణ వ్యవధి (ప్రారంభ తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరుదారుడు గమనించాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TRD/సికింద్రాబాద్

No.NW/148/WIII/టెండర్ ప్రకటన/ 2025-26, తేది: 09.12.2025 PUB1574

www.ireps.gov.in వద్ద ఇప్పటికే అప్‌లోడెడ్ అయిన టెండర్ వివరాలు

క్ర.సం.: 01, టెండర్ నం. T-202526-3-089 అథారిటీ: Co- ord, పని వివరణ: NED: PRLI-PBN: పోఖ్రి నరసింహ్-గంగాఖేర్ స్టేషన్ల @km.301/1-2 b/t LC no.14 కు బదులుగా నిర్మిత RUB వద్ద మిగిలిన పనుల నిర్వహణ. టెండర్ విలువ (రూ): 69965267.49, బయానా (రూ.లో): 499800.00, పూర్తి చేయు కాలం: ఆరు నెలలు, టెండర్ ఫారం ధర (రూ)లో: 0.

క్ర.సం.: 02, టెండర్ నం. T-202526-2-090 అథారిటీ: Co- ord, పని వివరణ: నాందేడ్ డివిజన్: MMR-MUE సెక్షన్‌లో (7×24.38 + 2×9m PSC గర్డర్) కిమీ 356/6-10 వద్ద రైల్వే Br నం.361 వద్ద ప్రస్తుతం ఉన్న నీటి లెవెల్ మోనిటరింగ్ సిస్టమ్‌లకు నిర్వహణ మరియు సాంకేతిక మద్దతు. MUE-PMKT సెక్షన్‌లో (23×20.00m PSC గర్డర్) 178/5-179/1 వద్ద Br నం.228 & (4×12.20m స్టీల్ గర్డర్ వంతెన) 153/4-6 కిమీ వద్ద Br నం.188. MMR-MUE సెక్షన్ యొక్క కిమీ 369/9-370/0 వద్ద Br నం.368, మూడు సంవత్సరాల కాలానికి. టెండర్ విలువ (రూ.లో): 1987200.00, బయానా (రూ.లో): 39800.00, పూర్తి చేయు కాలం: ముప్పై ఆరు నెలలు, టెండర్ ఫారం ధర (రూ): 0.

క్ర.సం.: 03, టెండర్ నం. T-202526-2-091 అథారిటీ: Co- ord, పని వివరణ: నాందేడ్ డివిజన్: DEN/West/NED & DEN/NE/ NED పరిధిలో RDSO అనుమతి పొందిన ట్రాన్స్‌మేటిక్ రోబోటిక్ వెల్డింగ్ టెక్నాలజీ ఉపయోగించి ట్రాఫిక్ కండిషన్‌ల క్రింద 'ఇన్-సిటు' రైల్ సెక్షన్ల యొక్క అన్ని టైప్స్‌పై క్రాసింగ్స్ (కాస్ట్ మేంగనీస్ స్టీల్) CMS యొక్క పాడైన అన్ని టైప్స్ యొక్క రీకండిషనింగ్. టెండర్ విలువ (రూ.లో): 4050549.75, బయానా (రూ.లో): 81000.00, పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు, టెండర్ ఫారం ధర (రూ): 0.

క్ర.సం.: 04, టెండర్ నం. T-202526-2-092 అథారిటీ: Co- ord, పని వివరణ: WHM వద్ద WHM & ADB, KNVT, HEM, BOKR, WHM & కొత్త BO వద్ద పైకప్పు పార్కింగ్‌పై PF & సోలార్ ప్యానెల్స్‌పై డక్ట్స్, PFపై ప్రికాస్ట్ RCC కోపింగ్, పోర్చ్ & పార్కింగ్‌పై టెన్సైల్ రూఫ్ ఫ్యాబ్రిక్స్. టెండర్ విలువ (రూ.లో): 111285856.78, బయానా (రూ.లో): 706400.00, పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు, టెండర్ ఫారం ధర (రూ): 0.

క్ర.సం.: 01, టెండర్ నం. T-202526-3-089 ఇదే పని స్వభావం (50 లక్షలు పైగా ధర కొరకు) వంతెన యొక్క నిర్మాణం/ROB/RUB పని ఓపెన్/వెల్/పైల్ కలిగిన ఫౌండేషన్‌తోసహా దాని యొక్క ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని.

క్ర.సం.: 02, టెండర్ నం. T-202526-3-090 పని యొక్క ఇదే స్వభావం (50 లక్షలు పైగా ధర కొరకు) ఈ పని రూ.50 లక్షల లోపు కనుక అర్హతా ప్రమాణం అవసరం లేదు.

క్ర.సం.: 03, టెండర్ నం. T-202526-3-091 పని యొక్క ఇదే స్వభావం (50 లక్షలు పైగా ధర కొరకు) ఈ పని రూ.50 లక్షల లోపు కనుక అర్హతా ప్రమాణం అవసరం లేదు.

క్ర.సం.: 04, టెండర్ నం. T-202526-3-092 పని యొక్క ఇదే స్వభావం (50 లక్షలు పైగా ధర కొరకు) ఏ సివిల్ ఇంజనీరింగ్ పనులైనా (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహాయింపుగా)

పై టెండర్ 31.12.2025న 15.00 గం. వద్ద ముగించబడుతుంది.

A1990 సీనియర్ DEN/Co-ord/నాందేడ్

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం
తెలంగాణ విద్య & సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ :: హైదరాబాద్
టెండర్ ప్రకటన నం. SE/TGEWIDC/HYD/NIT/1248 to 1253/2025-26, తేది: 09.12.2025

అర్హులైన కాంట్రాక్టర్లు అందరి నుంచి టెండర్లు కోరబడుతున్నవి. 1) హైదరాబాద్ జిల్లాలో వివిధ ప్రదేశాలు తహసిల్ కార్యాలయాలు మరియు DSE, హైదరాబాద్‌కు మరమ్మతులు మరియు పునర్నిర్మాణ పనులు (20.00 లక్షల నుండి 47.00 లక్షలకు). (క్ర.సం.1 (1వ పిలుపు) మరియు (క్ర.సం.2 నుంచి 6 (రీ-కాల్). ఆన్‌లైన్‌లో బిడ్ స్వీకరణ మరియు దాఖలు కొరకు చివరి తేది: 19.12.2025 సా.4.00 గం. వరకు. పూర్తి వివరాలకు స్వయంగా సూపరింటెండింగ్ ఇంజనీర్, TGEWIDC 3వ బ్లాక్, 4వ అంతస్తు, రాజీవ్ విద్యా మిషన్ బిల్డింగ్, SCERT కాంపౌండ్, E-గేట్ ఎదురుగా, LB స్టేడియం, హైదరాబాద్ కార్యాలయంలో సంప్రదించవచ్చును. ఫోన్ నం.040-29565991.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, TGEWIDC, హైదరాబాద్
DIPR.No.11891-PP/CL/Advt/1/2025-26, తేది: 10.12.2025



హెవీ వాటర్ ప్లాంట్, మణుగూరు
ఇ-టెండర్లు ఆహ్వానిస్తూ ప్రకటన

భారత రాష్ట్రపతి తరపున జనరల్ మేనేజర్, HWP (M) వారు క్రింది పని(లు) కొరకు టూ బిడ్ సిస్టమ్‌పై ఆన్‌లైన్ ఐటమ్ రేట్ బిడ్స్ ఆహ్వానిస్తున్నారు.

ఇనిట్ నం: HWPM/CIVIL/COL//NIT/2025/35

పని యొక్క పేరు: HWPM కాలనీ వద్ద A3, A4, A5 & A6 క్లస్టర్ల కొరకు వరద నీటి డ్రైన్‌ల మరమ్మతు మరియు RCC రోడ్లు వేయుట.

అంచనా ధర:- రూ.45,84,000/-, బయానా: రూ.91,680/-, పూర్తి చేయు కాలం:- 06 నెలలు, టెండర్ డాక్యుమెంట్ల లభించు తేదీలు: 04.12.2025, 09.00 గం. నుండి. బిడ్ దాఖలు చివరి తేదీ మరియు సమయం: 18.12.2025, 18.00 గం. వరకు, టెక్నికల్ బిడ్ (పార్ట్-ఎ) ఆన్‌లైన్ తెరచు తేదీ మరియు సమయం: 26.12.2025 (14.30 గం.లు)

బిడ్ ఫారాలు మరియు ఇతర వివరాలు వెబ్‌సైట్ https://eprocure.gov.in/eprocure/app నుండి పొందవచ్చును. ప్రకటన www.hwb.gov.in పై కూడా అందుబాటులో ఉంది.

జనరల్ మేనేజర్
హెవీ వాటర్ ప్లాంట్, మణుగూరు
CBC 48115/12/0027/2526

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# కొత్త దార్శనిక మార్గం

చిన్న అడుగులే భారీ లక్ష్యాల సాధనకు తోడ్పాటునందిస్తాయని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత అభిజీత్ బెనర్జీ చెప్పిన భాష్యాలు నూటికి నూరు పాళ్లూ నిజం. గమ్యం లేకుండా గమనం ఉండదు. అందుకే తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించింది. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలు వచ్చి దీవించి వెళ్లారు. భాగస్వాములవ్వాలని ఆశించారు. నోబెల్ గ్రహీతలు సైతం వారికున్న విశేషానుభవం, విశ్లేషణా సామర్థ్యంతో తెలంగాణ సదస్సు ముందుంచిన భవిష్యత్ ప్రణాళికలను, ఆర్థిక ప్రగతి పనరతాలను క్రోడీకరించారు. తెలంగాణ వెలిగిపోవడం ఖాయమనే నమ్మకాన్ని వెలిబుచ్చి వెళ్లారు. ఇకపై తెలంగాణ ప్రభుత్వం వేసే ప్రతి అడుగూ, చేసే ఆలోచనల 'రేపటి తెలంగాణ' కోసమేనని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేయడాన్ని బట్టి తెలంగాణ నేటి గమనం- రేపటి గమ్యస్థానంపై స్పష్టమైన అవగాహనలోనే ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు ద్యోతకమవుతోంది. బుడిబుడి అడుగులు లేకుండానే అమాంతం అభివృద్ధిని 'ఫ్యూచర్ సిటీ' వైపు నుంచే కేంద్రీకృతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనను ఎంతో మంది ప్రశంసించారు. తెలంగాణ అభివృద్ధిని, పారిశ్రామిక ప్రగతిని కాంక్షిస్తూ బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ శుభాకాంక్షలు అందచేసారు. సమ్మిట్‌లో ఆర్థిక, సమ్మిళిత, సుస్థిరవృద్ధి దిశగా ముందడుగు వేసి, భావితరాల కోసం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఆ తర్వాత సమ్మిట్‌కు హాజరైన ఆహూతులు, పారిశ్రామికవేత్తలు, సెలబ్రిటీలు దార్శనిక పత్రంలోని అంశాలపై చర్చించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' నినాదంతో విడుదల చేసిన పత్రంలో వాంచించినట్లే తెలంగాణలో 5.75 లక్షల కోట్లు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఆశించిన మేరకు పరిశ్రమల స్థాపన జరిగితే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇదొక తెలంగాణ ప్రాంత ఆశయాల వేదికగా పలువురు పేర్కొన్నారు. పదేళ్లలో ఒక ట్రిలియన్, 22 ఏళ్ల తర్వాత స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లయిన నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రముఖుల ప్రసంగాలు హైదరాబాద్‌ను శీఘ్రగతిన మరోస్థాయికి తీసుకెళ్లే విధంగా ఉన్నాయి. ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలతో అక్కడి పరిశ్రమలు తరలిపోతున్నాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చిన మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ప్రొ.అరవింద్ సుబ్రహ్మణ్యం వాటన్నిటికీ హైదరాబాద్‌లో మంచి అవకాశాలున్నాయని తెలిపారు. ఆకాంక్షలు ఏ స్థాయిలో ఉన్నా ఆచరణలో సమర్థవంతంగా కదిలితే లక్ష్య సాధన తేలికేనని పలువురు అభిప్రాయపడ్డారు. సదస్సు తొలిరోజు 2 లక్షల 43 వేల కోట్ల మేరకు, రెండో రోజున మరింత ఆశాజనకంగా 3 లక్షల 32వేలకోట్ల పెట్టుబడులు సాధించడంలో ప్రభుత్వ ప్రణాళిక విజయవంతమైనట్లే. పెట్టుకున్న లక్ష్యాలు ఆచరణలో కష్టతరమైనప్పటికీ అసాధ్యమేమీ కాదంటూనే తెలంగాణ అన్‌స్టాపబులే కాదు అన్‌బీటబుల్ కూడా అని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తెలంగాణ అభివృద్ధిని కాంక్షించారు. రాష్ట్రంలో రూ.70వేల కోట్లతో 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యంతో డేటా పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ఇన్‌ఫ్రాకీ పార్క్‌తో ఒప్పందం కుదిరింది. జెసికె ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ రూ.9వేల కోట్ల పెట్టుబడులకు, పర్యాటన రంగంలో రూ. 7,045 కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఎసిపి గ్రూపు మొత్తం రూ. 6750తో 1 గిగావాట్ డేటా సెంటర్‌కు పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేయగా, బయోలాజికల్-ఇ సంస్థ పరిశోధన అభివృద్ధి తయారీ విభాగాల్లో రూ. 3,500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసుకుంది. రూ.1100 కోట్లతో ప్రపంచంలోనే తొలి ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ మోటార్ బైక్ కేంద్రేర్పాటు చేయనుంది. ఏమయితేనే హైదరాబాద్‌తో ఫ్యూచర్ సిటీ వినూత్నంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రతిపాదనలన్నీ దిగ్గజ పారిశ్రామికవేత్తల నుంచే రావడం ఒక శుభసూచికం. అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు దక్కాలనే ఆశయంతో రూపొందించిన దార్శనిక పత్రంలో ప్రజల ఆకాంక్షలన్నీ పొందుపరిచారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఐఎస్‌బి, నీతి ఆయోగ్ సహకారంతో మేధావులచే రూపొందించడంతో విశిష్టత పొందింది. మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వైవిధ్యమైన అంశాలను క్రోడీకరించారు. పైగా చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధిలో చోటుచేసుకున్న అంశాలను కూడా చర్చించారు. అదే మోడల్‌లో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇప్పటికే హైదరాబాద్ నగరం ఐటి, బయోసైన్సెస్,వంటి రంగాల్లో అప్రతిహాత అభివృద్ధి సాధించింది. ఈ తరుణంలో వాటి అనుబంధరంగాలకు కూడా ప్రోత్సహించాల్సినఅవశ్యకత ఉందని గుర్తించింది. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ రూపకల్పన దిశగా'వికసిత్ భారత్' లక్ష్య సాధనతో ప్రధాని నరేంద్రమోడీ ముందుకు వెళ్తుండగా అందులో పదోవంతు హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడే దార్శనిక పత్రాన్ని ప్రతిపాదించడం తెలంగాణ పాలకుల విజన్‌ను తెలియచేస్తోంది. తెలంగాణ ఆత్మవిశ్వాసాన్ని ఈ సమ్మిట్ ప్రతిబింబింప చేసింది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తనభావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

## ప్రజావాక్కు



### ప్రకృతి విపత్తులు

**భూవాతావరణంలో** వస్తున్నవేగవంతమైన మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు ఇప్పుడు అరుదైన ఘటనలు కాక, తరచూపునరావృతమయ్యే సాధారణ పరిణామాల్లా మారుతున్నాయి. అతి భారీ వర్షాలు, తుఫాన్లు, వరదలు వంటివి భవిష్యత్తుకు హెచ్చరికలుగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది దక్షిణాసియాలో (థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక) అసాధారణ వర్షాలు,తుఫాన్ల కారణంగా వెయ్యికి పైగా ప్రాణ నష్టం, వేలాది కుటుంబాలకు నిలువ నీడ లేకుండా పోయింది. ఈ విపత్తులు ప్రకృతి ఉగ్రరూపం కాదని,మనం ప్రకృతితో వ్యవహరిస్తున్న తీరుకు ప్రతిఫలమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ప్రాణ నష్టం కొంతవరకు అదుపులోఉన్నా,వేలాది హెక్టార్ల పంట నష్టం దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పరీక్షల షెడ్యూల్

తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 10వ తరగతి (ఎస్ఎస్‌సి) పరీక్షల షెడ్యూల్ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. మార్చి 14నుండి ఏప్రిల్ 16వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రతీ పరీక్షమధ్య మూడు రోజుల విరామం ఇవ్వడం ప్రభుత్వం తీసుకున్న అత్యంత శ్లాఘనీయమైన నిర్ణయం. సాధారణంగా 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే కీలక దశ. ఈ నేపథ్యంలో ఒకదాని తరువాత ఒకటి పరీక్షలు ఉండడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతారు. ఈసారి ప్రభుత్వం ఇచ్చిన విరామం వల్ల పాఠ్యాంశాలను సమగ్రంగా పునశ్చరణ చేసుకునే అవకాశమూ, ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యే అవకాశం కూడాలభిస్తుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### వాక్కులను హరించవద్దు

**నాలుగు** కార్మిక కోడులను కార్మికసంఘాలు వ్యతిరేకించినను నోటిఫై చేయడం వలన అవి 21 నవంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ కోడ్ వలన ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ప్రోత్సహిస్తుంది. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే వారికి కూడా ప్రయోజనాలు లభిస్తాయని ఇది పేర్కొంటున్నప్పటికీ, కార్మికులకు ఉద్యోగ భద్రత లేదనే సత్యాన్ని ఇది దాచిపెడుతుంది.

- ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### వందేమాతరంపై చర్చ గరంగరం

**వందేమాతరం** గీతం బంకించంద్ర చటోపాధ్యాయ రచించి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. ఆంగ్లేయుల పాలనకి వ్యతిరేకంగా దేశాన్ని ఏకంచేసి నడిపించిన ఆ గీతం,స్వాతంత్ర్య పోరాటానికిముందు, తర్వాత దేశభక్తిని ప్రోది చేస్తూ ప్రజల్ని ఉర్రూతలూపుతున్న ఆ గీతం పార్లమెంట్‌లో అన్నిపక్షాల్ని ఏకంచేయడంలో మాత్రం విఫలమైంది. యధావిధిగా రాజకీయలబ్ధికోణాలు చర్చలో చోటు చేసుకున్నాయి. ఆ గీతంపైవివాదాలు పాతవేఅయినా, నేడు వివాదాలను పక్కనపెట్టి, స్ఫూర్తిని నింపుకోవాల్సింది. రానున్న కాలంలో భారతీయత గొప్పదనాన్ని ఎలా కాపాడుతూ ముందుకు పోగలమో చర్చించాల్సింది. ఆ దిశగాచర్చ నడిపించడం కన్నా, తమ తమ వాదనల్ని ముందుకు నడిపించడానికే ఇరువర్గాల ప్రయత్నాలు జరిగాయి. 150 ఏళ్ల పాటు జాతిని మేల్కొలిపిన వందేమాతరం గీతంపై చర్చ జరగాల్సిన తీరు ఇది మాత్రం కాదు. జాతీయ గేయం సౌందర్యం, స్ఫూర్తి కాపాడుకొనే అవసరం ఇప్పుడు అందరిపై ఉంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మంచివారిని చెడ్డవారిగా చూపొద్దు

**వంద** సంవత్సరాల క్రితం బంకిమ్ చంద్ర చటర్జీ కలం నుండి ఆవిర్భవించిన వందేమాతరం గీతంభారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్వేగంతో ఆనాటి రథసారథులు ఆలాపించి నడిపించి అనేక ప్రాణత్యాగాలు చేసిఎట్టకేలకు బ్రిటిష్‌వారి సంకెళ్ల నుంచి విముక్తి పొందడం జరిగింది. భారత ప్రథమ ప్రధాని ఆనాటి కాంగ్రెసు అధ్యక్షుడైన జవహార్ లాల్ నెహ్రూ కొన్ని అనివార్య కారణాల వల్ల వందేమాతరం గీతం నుంచి కొన్నీ లైన్లు సెక్యులరిజమ్‌ను దృష్టిలోఉంచుకొని తీసివేయవలసి వచ్చింది. ఆనాటి మంచివారిని ఇప్పుడుచెడ్డవారిగా చూడడం మంచి పద్ధతి కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### భూకబ్జాలను అరికట్టాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ ఇండ్ల స్థలాలలోబీసీ సామాజిక వర్గానికి చెందిన వారు నిబంధనలకు వ్యతిరేకంగా కొనుగోలు అమ్మకాలు చేసి ఇతరుల ఇండ్ల స్థలాలను ఆక్రమించి అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఇండ్ల పట్టాల విస్తీర్ణం. మ్యాపులు రెవిన్యూ అధికారుల వద్ద ఉన్న వాటిని ప్రదర్శించాలి. చాలా కాలనీలలో భూకబ్జాలు ఎక్కువగా అవుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తున్న ట్రంప్

*సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసం లేకపోవడం ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తోంది. ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవిచూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన, అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?*

జయసూర్య

మానవాళి మనుగడకే పెను విపత్కర వైపరీత్యాలతో యావత్ప్రపంచాన్ని మృత్యుపాశావరణంగా విలయం వైపు నడిపిస్తున్న భూతాపాన్ని నియంత్రించే తక్షణ చర్యగా కర్బన ఉద్గారాలను క్షీణింప చేయాలని, ఐక్యరాజ్య సమితి హెచ్చరిస్తోంది. బొగ్గు, చమురు వంటి భూగర్భ నిక్షేపాలను, ఇంధనాలుగా మండించటం వలన కార్బన్ డై ఆక్సైడ్ తదితర ఉద్గారాల వలన భూతాపం పెరిగి, ప్రపంచ మానవాళి విధ్వంసం, మృత్యు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 2016 ప్యారిస్ ఒప్పందం, వాతావరణ ఉష్ణోగ్రతలు పారిశ్రామిక విప్లవం ముందు ఉన్న స్థాయి కన్నా, రెండు డిగ్రీల సెంటీగ్రేడ్‌కు మించకుండా నియంత్రించాలని, రెండు దశాబ్దాల క్రితం నుంచి పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికకు అను కూలంగా తీర్మానించింది. కాని ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అంటూ కొత్త నినాదం తలకెక్కించుకుని 195 దేశాలు ఆమోదించిన ప్యారిస్ ఒప్పందానికి తూట్లు పొడిచాడు. పారిశ్రామిక యుగం ఆవిర్భావం తర్వాత, అగ్ర సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు అగ్రస్థాయిలో కర్బన కాలుష్యం సృష్టి స్తూ, పర్యావరణ విధ్వంస కారకులుగా ప్రపంచాన్ని మృత్యు సంక్షోభం వైపు నెట్టేసాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన మరు క్షణంలో అమెరికా ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలగింది. కర్బన్ ఉద్గారాల తగ్గింపు చర్యలు తీవ్ర విఘాతం ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ ప్రభుత్వం బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించింది. నిస్సిగ్గుగా అగ్గి రాజేసి, భూమిని తాపాన్ని మరింత పెంచి, అగ్నిగుండం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ కార్యాచరణ ప్రారంభించాడు. భూతాపం పెరగడం ఉత్తుత్తి భ్రమగా కొట్టిపారేసాడు. గ్లోబల్ వార్మింగ్ ఒక తమాషా అన్నాడు. 'మనకున్నది ఒక్కటే భూమి' అన్న స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నాడు. బొగ్గు వంటి శిలాజ ఇంధనాలు మరింతగా కొల్లగొట్టడానికి 'డ్రిల్ బేబీ డ్రిల్' డ్రిలింగ్ గాండ్రింపు మొదలెట్టాడు. ప్యారిస్ ఒప్పం దం అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని, దాన్ని చించిపారేయాలన్నాడు. చైనా ఎటువంటి శిక్ష లేకుండా తప్పించుకొంటుంటే అమెరికా తన పరిశ్రమలను ధ్వంసం చేసుకోలేదని ఆక్రోశం, ఆగ్రహం వెళ్లగక్కాడు. ప్రపంచంలో అతిపెద్ద ముడి చమురు దేశంగా అమెరికా 2023లో రికార్డు సాధించింది. 2022లోనే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ అతిపెద్ద ఎగుమతి సాధించిన, అగ్రరాజ్యంగా గుర్తింపు పొందింది. 2025లో మళ్లీ దేశాధ్యక్షుడైన ట్రంప్ 'డ్రిల్ల్ బేబీ డ్రిల్ల్' నినాద లక్ష్యం ముడిచమురు,గ్యాస్, బొగ్గు మరింతగా త్రవ్వి వెలికితీసే, భూతాపాన్ని పెంచే మానవాళి విలయానికి ప్రోత్సాహం అందిస్తోంది. వాతావరణ సమతుల్యానికి విఘాతం కలిగిస్తున్న కర్బన ఉద్గారాలను నియంత్రించడానికి ఇప్పటికే అభివృద్ధి పథంలో ఉన్న, సంపన్న దేశాలు, వర్ధమాన దేశాలకు యేటా 10వేల కోట్ల



డాలర్ల హరిత నిధి ఏర్పాటు అంశం, పారిశ్రామిక అగ్రదేశాలు కచ్చితమైన భరోసా ఇవ్వకుండా, దశాబ్దంపైగా ముఖం చాటేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి 2050 నాటికి అభివృద్ధి చెందిన ప్రపంచం ఫండింగ్, టెక్నాలజీ, తదితర అంశాలకు యేటా వాతారణ దుష్పరిణామాల నివారణకు 500 బిలియన్ డాలర్లు వినియోగించవలసి ఉంటుందని 2015లో స్పష్టం చేసింది. 2025 నాటికి, పర్యావరణ విధ్వంసానికి తెగబడి బొగ్గు పులుసువాయు ఉద్గారాల అగ్గిరాజేస్తున్న ట్రంప్‌బొగ్గు వంటి శిలాజ ఇంధనాల వినియోగానికి నిస్సిగ్గుగా మళ్లీ తెరలేపాడు. పూర్వాధ్యక్షుడు ఒబామా 2014లో 26-28 శాతంకాలుష్య వాయువుల నియంత్రణకు ఉద్దేశించిన కార్యా చరణ ప్రణాళికకు ట్రంప్ రావడంతోనే మంగళం పాడాడు. భూమి సురక్షితంగా మనుగడ సాగించాలంటే, ప్రమాదకర వాయు ఉద్గారాలను కట్టడి చేయాలని ఐరాస ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రపంచ దేశాల సదస్సులు, శాస్త్రజ్ఞు లు ఎంత మొత్తుకొంటున్నా, ట్రంప్ పారిస్ ఒప్పందాన్ని తోసిపుచ్చడమే కాక, 2040 నాటికి అమెరికా మూడు లక్షల కోట్ల డాలర్ల దేశీయోత్పత్తిని, 65 లక్షల పారిశ్రామిక ఉద్యోగాలను, ప్రతీ కుటుంబం కనీసంగా 7000 డాలర్ల ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందని గత 8 సంవత్సరాలుగా బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాలకు రాచబాటపరిచే అడ్డగోలు, వాదన కొనసాగిస్తున్నాడు. పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని త్యాగాలు అమెరికానే చేయాలా అంటూ చిందులు తొక్కుతున్నాడు. 2025 నాటికి 27 లక్షల ఉద్యోగాలకు ఎసరుపెట్టే పారిస్ పర్యావరణ ఒప్పందం అమెరికా ప్రయోజనాలను దోచిపెడ్తోందని అసత్య ప్రచారంతో'అమెరికా ఫస్ట్' సంకుచిత నినాదం లేవదీసి మళ్లీ అధ్యక్షుడు కాగలిగాడు. పర్యావరణాన్ని రాజకీయ చదరంగంలో పావుగా మార్చేసిన ట్రంప్ పోకడ, అమెరికాను పెడసరపు అగ్రరాజ్యాంగా శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగానికి పాల్పడుతోంది. ఈ సంవత్సరం నవంబరు నెలాఖరులో బ్రెజిల్, బెలెమ్‌లో ముగిసిన కాన్ఫరెన్స్ ఆఫ్‌పార్టీస్, 30వ అంతర్జాతీయ సదస్సు ప్రపంచ దేశాలకు, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం న్యాయ, ప్రణాళికా బద్ధంగా నిలుపుదల చేయాలని అడవుల నిర్మూలన అరికట్టాలని పిలుపు మళ్లీ ఇచ్చింది. పారిస్ ఒప్పందంలో ఆర్టికల్ 9 ప్రకారం ఇప్పటికే అభివృద్ధి సాధించిన సంపన్న దేశాలు, అభివృద్ధి చెందుతూ బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడిన దేశాలకు, నిధులు అందించి ఆ వినియోగం క్షీణింప చేయాలి. సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసంలేకపోవడం ప్రపంచాన్నివెనక్కి నడిపిస్తోంది. ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు,తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవి చూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32 శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన,అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?. ●

# పంచాయతీ ఎన్నికలలో ఆశ్చర్యకర వింతలు!

డా.పోలం సైదులు

పల్లెలలో డిసెంబర్ 11,14,17 న జరుగు పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచార హడావిడి జోరందుకున్నది. మొదటి విడుత ప్రాంతాలలో గుర్తులు కేటాయించడంతో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికలను గమనిస్తే ఎన్నో ఆశ్చర్యకర వింతలు చోటుచేసుకున్నాయి. మొదటగా ఏకగ్రీవం అనేది అభివృద్ధికి సూచిక. అంటే గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా అభివృద్ధిని కాంక్షించే నిస్వార్థపరుడిని ఎన్నుకోవడం ద్వారా డబ్బు వృధాగా ఖర్చుగాకపోగా ప్రభుత్వం సైతం గ్రామాభివృద్ధికై అదనంగా కొంతడబ్బు కేటాయించడం జరుగుతుంది. కానీ ఈ దఫా ఎన్నికలలో బహిరంగంగా చాలా గ్రామాలలో ఏకగ్రీవం పేరుతో కోట్లకు పడగెత్తి వేలంపాట పాడి గుడులకు లేదా వివిధ కార్యాలనిమిత్తం కేటాయించాలని సర్పంచ్‌గా ఎన్నికగావడం ఈ ప్రజాస్వామిక విధానంలో దేనికి నాందియే అర్థంగానీ పరిస్థితి. కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి ఇలా ఎన్నికై ఉచితంగా సేవచేయడానికి వారేమన్నా మహాత్ములా? ఒక వేళ నిజంగానే సేవాదృక్పథం కలిగి ఉంటే గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి సర్పంచ్ కానవసరంలేదు. ముందుగానే ఒక పౌరుడిగా గ్రామానికి సేవలందించి ప్రజల మన్ననలు పొందితే వారే సర్పంచ్‌గా ఆశీర్వదిస్తారు. కానీ బహిరంగంగా ఇలా వేలంపాట పాడి ఎన్నుకోవడాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోవడం కూడా సరైనదికాదు. రిజర్వేషన్ పుణ్యమా ఎవరెవరికో అనుకోకుండా అవకాశాలు రావడం, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ కారణంగా నాయకులు వారి భార్యలను ఎన్నికల బరిలో నిలబెట్టడం, ఎప్పుడు బయటికి రాని వారుకూడా భర్త చాటుభార్యల ప్రచారంలో పాల్గొని కేవలం సంతకాలకే పరిమితం కావడం గమనించవచ్చు. పంచాయతీ ఎన్నికలలో రాజకీయపార్టీల గుర్తులు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ఎన్నికల బరిలో నిల్చోవడం జరుగుతుంది. కానీ ఇక్కడ సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు అప్పటికప్పుడు అక్కడి సమీకరణాల దృష్ట్యా ఒకే కుటుంబంలోని వ్యక్తులను అన్నదమ్ములను, అన్నచెల్లలను, అక్కచెల్లలను, తల్లికొడుకులను, తల్లికూతురులను, అత్తకోడళ్లను ఇరుపార్టీలు అభ్యర్థులుగా ఎంచుకోవడం పులువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.




సంతోషకరమైన విషయమేమిటంటే గతంతో పోలిస్తేఈసారి ఎన్నికలలో ఉన్నత చదువులు చదివిన యువత, విద్య, వైద్య, సాంకేతికరంగాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న మేధావివర్గం లక్షల జీతాలను వదులుకొని, తమ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నికల బరిలో నిల్చోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు. ఇంకా కొన్నిచోట్ల గొడవలు,హత్యలు, ఆత్మహత్యలు జరగడాన్ని వివిధ మాధ్యమాల ద్వారా చూడవచ్చు. కానీ ఈ పద్ధతి మారాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికలలో రాజకీయా పార్టీల మేనిఫెస్టో సామాజిక మాధ్యమాల పాత్ర గతంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలలో వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో హామీలతో కూడిన మేనిఫెస్టో, ప్రచార కార్యక్రమాలు పలువురిని ఒకింత ఆశ్చర్యాలకు గురిచేస్తున్నాయని చెప్పవచ్చు. సాధారణంగా సామాజిక మాధ్యమాలలో వైరలవుతున్న అభ్యర్థుల మేనిఫెస్టోలలో కొన్నింటిని చూస్తే కూతురు పుడితే పదివేలు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఐదువేలు ఇస్తామంటూ కొందరు, అమ్మాయిల పెళ్ళిలకు పట్టువస్త్రాలు, తాళిబొట్టు,పదివేల నూటపదహారు రూపాయల నగదు సహాయం చేస్తామంటూ ఇంకొందరు, ఐదు సంవత్సరాలు ఉచితంగా కటింగ్, వైఫై సేవలు కల్పిస్తామని మరికొందరు ఇలా ఎన్నోరకాల హామీలను బాండ్ పేపర్లలో ద్వారా గ్రామ ప్రజలకివ్వడం కవిత్వాలు వ్రాసే కవులుగా మారడం, ఓటరు విలువను తెలియజేసే సందేశాలను పెట్టడం, తమ అభ్యర్థుల ఫోటోలకు పాటలనుపెట్టి తమ నైపుణ్యంతో పెట్టేవీడియోలు వివిధ సామాజిక మాధ్యమాలలో దర్శనమివ్వడం ఒక్కెత్తయితే వివిధ నగరాలకు, పట్టణాలకు వలస వెళ్లిన కుటుంబాలకు రవాణా ఛార్జీలతో పాటు ఓటుకు వెయ్యికిపైగా పలకడం గమనార్హం. ఇదిలా ఉంటే గ్రామాలలో ఓటర్లను ఆకర్షించడానికి పలురకాల ప్రణాళికలు రచిస్తూ అమలు పరచడం. ఎన్నికల వరకు యువత సాయంత్రం అయిందంటే చాలు మద్యంమత్తులో గెలుపోటముల గురించి చర్చలు పెట్టడం గమనించవచ్చు. ఇలా ఎన్నో వింతలు, విశేషాలు తారసపడిన ఈ అతి తక్కువ సమయంలో ఓటుహక్కు అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించి నాయకులిచ్చే తాయిలాలను ఆశించకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థసేవ అందించేవారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇక గ్రామంలో ఎన్నికలవరకు మద్యం ఏరులై పారనుంది. ఎన్నో ప్రోత్సాహక బహుమతులు (చీరలు,మిక్సీలు,కుక్కర్లు,ఫోన్లు, డబ్బు లు) ఆశజూపి, ఓటును లాకెళ్లాలని చూస్తుంటారు. ఒక్క సారి వీటిని ఆశిస్తే మరో ఐదేళ్లు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయి, అభివృద్ధిని నోచుకోలేని పరిస్థితి నెలకొంటది కావున తస్మాత్ జాగ్రత్త. ●

# పిల్లల జీవన ప్రమాణం పెంపునకు యునిసెఫ్ కృషి



రామ కిష్టయ్య సంగన భట్ల

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్యరాజ్యసమితి సంబంధితఅంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి యునిసెఫ్ 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో 'అంతర్జాతీయ, అత్యవసర' అనే పేర్లను తొలగించి ఐక్యరాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం1946 నుండి 1950 వరకు, 'అత్యవసర అవసరాల విధానం' అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రాయోజిత కార్యక్రమాలకు చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధం కోసం నిబంధనలు రూపొందించింది. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి,యునిసెఫ్ దేశాలకు తక్కువ ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయపడింది. ప్రజలను వారి ఉపయోగంలో అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలను అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, 'దేశం విధానం' అని పిలువబడే ఈ విధా




నం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా, పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం, యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది. పూర్వ వృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతిక విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. యునిసెఫ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలను సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీలనుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది. యునిసెఫ్ 70సంవత్సరాల చరిత్రకు సంబంధించిన గణాంకాలుసాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టం చేస్తుంది. కోట్లాది మంది పిల్లలు పరీక్షించబడ్డారు. చికిత్స పొందారు. చికిత్స కోసం పరీక్షించబడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు,మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్ల మంది రక్షించబడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ప్రీవృత్తి శిక్షణా పాఠశాలలు, ప్రీవొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బం దికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, పోషకాహార కేంద్రాలు, కమ్యూనిటీ గార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లు, డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం,వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించబడింది. యునిసెఫ్ పిల్లల ప్రదర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసే పట్టణీకరణ సమస్యలపై ఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్‌కథలో ఒకటి ఉన్నాయి. 2019లో,యుని సెఫ్ 137 ప్రభుత్వ భాగస్వాములతోపాటు, ఇంటర్ గవర్న మెంటల్ సంస్థలు, అంతర్ సంస్థాగత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్ 19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది. యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరి నాటికి, యునిసెఫ్ 2018-2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్‌టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యాలలో 74 శాతం సాధించబడింది. ఇందులో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలి యన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడాని కి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలు, నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తులైనారు. సురక్షితమైన తాగునీరు 18.3మిలియన్ల ప్రజలు, ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది. ●

# ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం




## డిజిసిఎ తీరును తప్పుబట్టిన ధర్మాసనం

## తక్షణపరిహారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఇండిగో ఎయిర్‌లైన్ సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, డిజిసిఎ తీరును తప్పుబట్టింది. విమానాల రద్దు, జాప్యాన్ని తీవ్రమైన సంక్షోభంగా పేర్కొన్న కోర్టు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇండిగో విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు తక్షణ పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వేలాదివిమానాలరద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు ఉపశమనం, రీఫండ్స్ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు బుధవారం విచారించింది. విమానాల రద్దుతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగించాయని కోర్టుపేర్కొంది. టికెట్ల ధరలను అడ్డగోలుగా ఇతర ఎయిర్‌లైన్స్ కంపెనీలు ఎలా పెంచుతాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలులో జాప్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల దేశవ్యాప్తంగా రెండువేలకుపైగా విమానాలు రద్దు కావడంతో 40వేలకు మందికిపైగా ప్రయాణికులు చిక్కుకుపోయారని ధర్మాసనం పేర్కొంది. ప్రయాణికుల భద్రతలో రాజీపడకూడదని పైలట్ అలసట ప్రమాదాన్ని పెంచుతుందని, నియంత్రణ సంస్థలు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాల్సిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇండిగో విమానాల రద్దు తర్వాత ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలు చార్జీలను 40వేలకుపైగా పెంచడంపై కోర్టు అసంతృప్తిని వ్యక్తంచేసింది. నాలుగు, ఐదువేలకు లభించే విమాన టికెట్ల ధరలు ఇప్పుడు పెరిగాయని ఈ ఛార్జీలు 39వేల వరకు ఎలా పెరుగుతాయని కోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత డిజిసిఎ మార్గదర్శకాలు, భారత ఎయిర్‌లైన్స్ చట్టం ప్రకారం ప్రభావితమైన ప్రయాణికు లందరికీ పూర్తి పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విమానాల రద్దుకు సంబంధించి మాత్రమే కాకుండా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. డిజిసిఎ తరఫు న్యాయవాదులు ఈ విషయంలో ఇండిగోకు నోటీసులు జారీచేశారని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇండిగో సంస్థ తప్పుకు క్షమాపణలు చెప్పిందని పరిస్థితిని సరిదిద్దుతామని హామీ ఇచ్చిందని కేంద్రం పేర్కొంది. ఈ కేసు తుదిపరి విచారణ జనవరి 22న జరుగుతుందనితెలిపింది. ప్రస్తుతం ఇండిగో గురించి ఏమీ చెప్పలేమని పరిహారం విషయంలో ఆదేశాలు పాటించాలని చెప్పింది. కమిటీ దర్యాప్తు జనవరి 22 నాటికి పూర్తయితే నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఇండిగో తరఫున సందీప్ సేథి విచారణకు హాజరయ్యారు. ఫ్లయిట్ రోస్టర్ కారణంగా పరిస్థితి తలెత్తలేదని చాలా కారణాలున్నాయని తెలిపారు.

డిసెంబర్ 5న సంక్షోభం సాంకేతిక లోపంతో సహా అనేక కారణాలతో ఈ పరిస్థితి ఎదురైందనిచెప్పగా, ప్రస్తుతం 90శాతం సామర్థంతో విమానాలు నడుస్తున్నాయని సేథీ కోర్టుకు తెలిపారు. ఈ అంశంపై విచారణ జరుగుతుందని, విమానాల సేవలను తిరిగి ప్రారంభం కావడం సంతోషమేనన్న కోర్టు వారం పాటు ఇబ్బందులు పడ్డ ప్రయాణీకుల గురించి ఆలోచించాలని పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తాము ఇంకా ఆదేశాలు గురించి ప్రస్తావించలేదని కానీ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించింది.



# అమెరికన్ల ఓట్లకోసం రూటుమార్చిన ట్రంప్!

**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** అంతర్జాతీయంగా తీవ్రమైన టారిఫ్‌యుద్ధాలు, వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో ఉండే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు సొంత దేశ ప్రజల సమస్యలపై దృష్టి సారించారు. అమెరికాలో అధిక ధరలు, పెరుగుతున్న జీవన వ్యయం ఓటర్లను తీవ్రంగా వేధిస్తుండటంతో, ఆయన తన వ్యూహాన్ని మార్చుకున్నారు. మంగళవారం కీలకమైన స్వింగ్ స్టేట్ అయిన పెన్సిల్వేనియాలో తక్కువ ధరలు, ఎక్కువ జీతాలు అనే నినాదంతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ ధరల తగ్గింపుపై కొత్త హామీలు ఇవ్వకుండా తన హయాంలో పెట్రోల్ ధరలు తగ్గాయని, ట్రిలియన్ల కొద్దీ పెట్టుబడులు వచ్చాయని, ఉద్యోగాలు సృష్టించామని పాత విషయాలనే మళ్ళీ ప్రస్తావించారు. తన ప్రసంగంలో మాజీఅధ్యక్షుడు జో బైడెన్‌ను, డెమొక్రాట్లను తీవ్రంగా విమర్శించారు. అయితే, కొన్ని రోజుల క్రితం అందుబాటు ధరలు అనేది డెమొక్రాట్ల కుంభకోణం అని వ్యాఖ్యానించిన ట్రంప్, ఇప్పుడు అమెరికాను మళ్లీ చౌకగా మారుద్దాం అని నినదించడం గమనార్హం. వచ్చే ఏడాది ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీలో ఆందోళన కనిపిస్తోంది. ఇటీవలి కొన్ని ఎన్నికల్లో అఫర్డబిలిటీ నినాదంతో డెమొక్రాట్లు పుంజుకోవడం, పలు సర్వేలలో ట్రంప్ పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతుండటం ఈ మార్పుకు కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. హౌస్‌లో రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ మాత్రమే ఉండటంతో, ప్రజల ఆర్థిక సమస్యలపై దృష్టి పెట్టకపోతే నష్టం తప్పదని సొంత పార్టీ నేతలే హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ట్రంప్ కొన్ని కొత్త హామీలు ఇచ్చారు. టారిఫ్ డివిడెండ్ చెక్ కింద చాలామంది అమెరికన్లకు 2,000 డాలర్లు చెల్లిస్తామని, కొత్తగా పుట్టిన పిల్లల కోసం 1,000 డాలర్లతో ట్రంప్ అకౌంట్ ప్రారంభిస్తామని ప్రకటించారు. టారిఫ్ యుద్ధం వల్ల నష్టపోయిన రైతులకు 12 బిలియన్ డాలర్లు పంపిణీ చేస్తామని తెలిపారు.



## రాహుల్‌జర్మనీ పర్యటనపై బిజెపి విమర్శలకు ప్రియాంక కౌంటర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబరు 15వ తేదీ నుంచి జర్మనీలో పర్యటించనున్న క్రమంలో బిజెపి నేతలు విమర్శల దాడి షురూచేసారు. రాహుల్ గాంధీ లీడర్ ఆఫ్ పర్యటన్ అయినట్లు బిజెపి ఆరోపించింది. ఆ వ్యాఖ్యలకు ఇవాళ రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీ కౌంటర్ఇచ్చారు. ప్రతిపక్ష నేత గురించి ఎందుకు అడుగుతున్నారని, ప్రధాని మోడీ తన సగంపనిదినాలను దేశంబయటే గడుపుతున్నట్లు ప్రియాంకా ఆరోపించారు. డిసెంబరు 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. జర్మనీ మంత్రుల్ని కూడా ఆయన కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బిజెపి పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబరు 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబరు 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. రాహుల్ గాంధీపై వస్తున్న విమర్శల గురించి అడిగిన సమయంలో ప్రియాంకాగాంధీ స్పందించారు.దేశం బయటే తన సగందినాలను ప్రధాని మోడీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా అన్నారు.



## సౌదీని ముంచెత్తిన వరదలు జనజీవనం అస్తవ్యస్తం

**జెడ్డా, డిసెంబరు 10:** సౌదీ అరేబియా అనగానే మక్కా, మదీనా, ఎడారి చిత్రాలే కళ్ల ముందు కదలాడుతాయి. కానీ, ప్రస్తుతం అక్కడ వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. ఎడారి దేశాన్ని వరదలు ముంచెత్తాయి. సౌదీలోని మదీనా, జెడ్డా, మక్కా తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. ఈవర్షానికి ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో జనజీవనం స్తంభించింది. జెడ్డాలో కురిసిన కుంభవృష్టికి నగరం మొత్తం అతలాకుతలమైంది. కుండపోత వర్షాల తర్వాత నగరాన్ని వరదలు ముంచెత్తాయి. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ట్రాఫిక్ స్తంభించడంతో ప్రజా రవాణానిలిచిపోయింది. దీంతో అధికారులు నగరంలో రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు సౌదీ మీడియా నివేదించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరదలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. సౌదీలోని మక్కా, మదీనా ముస్లింలకు పవిత్రమైన స్థలాలు. హజ్, ఉమ్రా యాత్ర కోసం ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు ఆయా నగరాలకు చేరుకుంటారు.

# హెచ్1బి వీసా అపాయింట్‌మెంట్ల వాయిదా!




**వాషింగ్టన్, డిసెంబరు 10:** అమెరికా వెళ్లాలనుకునే భారతీయ హెచ్1బీ వీసా దరఖాస్తుదారులకు ఊహించని అడ్డంకి ఎదురైంది. అమెరికా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సోషల్ మీడియా తనిఖీల విధానం కారణంగా, భారత్‌లో అనేక వీసా అపాయింట్‌మెంట్లు వచ్చే ఏడాదికి వాయిదా పడ్డాయి. ఈ మార్పులపై భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం రాత్రి దరఖాస్తుదారులకు కీలక సూచనలు జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్ తేదీ మార్చబడినట్లు మీకు ఈమెయిల్ వచ్చి ఉంటే, కొత్త తేదీలో మాత్రమే హాజరు కావాలని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా పాత తేదీలో ఇంటర్వ్యూ కోసం వస్తే, వారిని కాన్సులేట్‌లోకి అనుమతించబోమని హెచ్చరించింది. డిసెంబర్ మధ్య నుంచి చివరి వరకు జరగాల్సిన అనేక ఇంటర్వ్యూలు వచ్చే ఏడాది మార్చి నెలకు మార్చబడ్డాయి. కొత్త నిబంధనల ప్రకారం హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ప్రైవసీ సెట్టింగులను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి అధికారులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను సమీక్షించి, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారిని గుర్తిస్తారు. "ప్రతి వీసా మంజూరు ప్రక్రియ ఒక జాతీయ భద్రతా నిర్ణయంచి" అని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై నిఘా పెరిగింది. నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు ప్రాథమిక మార్గమైన ఈ వీసాపై ఇప్పటికే అనేక ఆంక్షలు విధించారు. గతంలో హెచ్1బీ వీసాలపై 100,000 డాలర్ల రుసుము విధించడం, 19 దేశాల నుంచి గ్రీన్ కార్డ్ దరఖాస్తులను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

# 100 కోట్లమంది చిన్నారులపై లైంగిక వేధింపులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా 2023 సంవత్సరంలో 15 యేళ్ల వయసు దాటిన వంద కోట్ల మందికిపైగా చిన్నారులు లైంగిక వేధింపులకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక సుమారు 60 కోట్ల మంది అమ్మాయిలు తమ రహస్య భాగస్వామి చేతిలో హింసకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన రిపోర్టులో వెల్లడించింది. రహస్య భాగస్వామి హింస, లైంగిక వేధింపుల కేసులు ఎక్కువగా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లో నమోదు అవుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యల ఆధారంగాకూడా నిర్ధారణకువచ్చారు. ఆఖండాల్లో ఎక్కువ హెచ్ఐవితో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు నమోదు అవుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. 15 యేళ్ల దాటిన మహిళలపై ఇండియాలో రహస్య భాగస్వాముల హింస సుమారు 23 శాతం ఉన్నట్లు తేల్చారు. 15 ఏళ్ల దాటిన సుమారు 30 శాతం మంది మహిళలు, 13 శాతం మంది పురుషులు తమ చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనట్లు స్టడీలో తెలిపారు. గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్( జిబిడి) స్టడీ 2023 నివేదికలో ఉన్న డేటా ఆధారంగా పరిశోధకులు ఈ అంచనా వేశారు. రహస్య భాగస్వామి వల్ల కలిగిన వేధింపులతో ఎక్కువ శాతం మంది డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు గుర్తించారు. చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనవారిలో మానసిక ఆరోగ్యం దెబ్బతింటున్నదని నివేదికలో తెలిపారు.

# తన ప్రెస్ సెక్రటరీ అందాలను ప్రశంసించిన ట్రంప్

**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ అందానికి మళ్లీ ఫిదా అయ్యారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. తాజాగా పెన్సిల్వేనియాలో జరిగిన ఓ సభలో ప్రసంగిస్తూ కరోలిన్ అందాన్ని తెగ పొగిడేశారు. 79 ఏళ్ల ట్రంప్ మాట్లాడుతూ 28 ఏళ్ల కరోలిన్ పెదవుల్ని మెషీన్‌గన్‌తో పోల్చేశారు. ఆర్థిక ఎజెండా గురించి సభలో ప్రసంగిస్తూ అకస్మాత్తుగా తన స్పీచ్‌ను మార్చేశారు. ఈ సభకు వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ కూడా వచ్చిందని ట్రంప్ తన అభిమానుల్ని ఉత్తేజపరిచారు. ఆ జోరులోనే కరోలిన్ అందాన్ని ఆకాశానికెత్తేశారు. మన సూపర్‌స్టార్ కూడా ఈ మీటింగ్‌కు వచ్చిందని, నిజంగా ఆమె గ్రేట్ కదా అంటూ పబ్లిక్‌ను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. గతంలోనూ కరోలిన్ అందాలను పొగిడిన ట్రంప్ ఈసారి కూడా తనదైన స్టయిల్‌లో పంచ్‌లు వేశారు. ఆమె భౌతిక అందాన్ని తెగ కీర్తించారు. టీవీ ఛానళ్లకు వెళ్లినప్పుడు కరోలిన్ తన వాదనలతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుందని, ఆమె అందమైన ముఖం, ఆమె అందమైన పెదవులు మెషీన్‌గన్‌లా ఉన్నాయని ట్రంప్ అన్నారు. కరోలిన్ నిర్భయంగా వాదిస్తుందని, ఎందుకంటే మన విధానాలను ఆమె సూటిగా చెప్పేస్తుందన్నారు. ఆగస్టులో న్యూస్‌మ్యాక్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోకూడా కరోలిన్ బ్యూటీపై టెప్టింగ్ రీతిలో ట్రంప్ మాట్లాడేశారు. అదే ఆ ముఖం.. ఆదే ఆ బ్రెయిన్ అవే ఆ పెదవులు వాటి కదలికలు అవి మెషీన్‌గన్‌లా కదులుతాయని ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇంతకన్నా ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఇంకెవరికి ఉంటుందని తెలిపారు. ట్రంప్ మొదటి పాలన సమయంలో అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా 2019 నుంచి 2021 వరకు లివియట్ పనిచేశారు. న్యూహ్యాంప్‌షైర్‌కు చెందిన ఆమె రియల్ ఎస్టేట్ డెవలపర్ నికోలస్ రిక్కోను పెళ్లాడింది. ఎన్నికల్లో ఓడిన ఆమె మళ్లీ జనవరిలో వైట్‌హౌజ్‌లో ప్రెస్ కార్యదర్శిగా చేరింది.



# ఓట్ల ప్రత్యేక సవరణ జరగాల్సిందే

## మోడీ ఇవిఎంలను కాదు దేశ ప్రజల మనసులు హ్యాక్ చేసారు: ఎంపి కంగనా రనౌత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హ్యాక్ చేస్తోంది ఇవిఎంలను కాదు దేశ ప్రజల హృదయాలను అంటూ బిజెపి ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ లోక్‌సభలో వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆమె, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను గట్టిగా సమర్థించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఓట్ల దొంగతనం ఆరోపణలను నిరాధారమైన ప్రచారంగా కొట్టిపారేశారు. ఈ ప్రక్రియ దేశ భద్రతకు, మహిళల ఆత్మగౌరవానికి ఎంతో కీలకమని ఆమె ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా పార్లమెంటులో తన అనుభవాలు చాలా బాధ కలిగించాయని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని ప్రతిరోజూ బెదిరిస్తున్నారు, భయపెడుతున్నారు. మేమిక్కడ నేర్చుకోవడానికి, దేశానికి సేవ చేయడానికి వస్తే, వారు సభను ముందుకు సాగనివ్వడం లేదని ఆమె ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే సభా కార్యకలాపాలను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కంగనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాహుల్ గాంధీ ఏదో పెద్ద రహస్యం బయటపెడతారని ఆశించాను. కానీ మళ్లీ అదే విదేశీ మహిళ ఫొటోను 22 సార్లు ఓటర్ ఐడీలో వాడారంటూ పాత ఆరోపణే చేశారు. కానీ ఆ మహిళ అసలు భారత్‌కే రాలేదని స్వయంగా స్పష్టం చేసింది. ఆ మహిళకు ఈ సభ తరఫున నేను క్షమాపణ చెబుతున్నానని అన్నారు. ప్రతిపక్షాలు తన ఫొటోలను ప్రదర్శించి తనను అవమానించారని, ఇది మహిళల గౌరవానికి భంగం కలిగించడమేనని ఆమె మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. పేపర్ బ్యాలెట్ కావాలంటున్న కాంగ్రెస్‌కు కంగనా చరిత్రను గుర్తుచేశారు. ఇందిరా గాంధీ వర్సెస్ రాజ్‌నారాయణ్ కేసును గుర్తుచేసుకోవాలి. ఆ కేసులో ఇందిర



అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో ఒక్క రాత్రిలో పదవిని ఖాళీ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు పేపర్ బ్యాలెట్ కావాలంటున్న వారు ఆ చరిత్రను మరిచిపోయినట్లున్నారని చురకలంటించారు. గాంధీ కుటుంబంపై కంగనా తన దాడిని కొనసాగించారు. ప్రియాంకా గాంధీజీ, ప్రజలు కొన్నిసార్లు ఇతరుల దయపై ఆధారపడవచ్చు. కానీ ఈ దేశ చట్టాలు రాజకీయ కుటుంబాలను కాపాడటానికి కాదు. సోనియా గాంధీకి పౌరసత్వం లేకుండానే 1983 నుంచి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇది రికార్డుల్లో ఉంది. ఇదేనా ప్రజాస్వామ్యమని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణను ఒక శుద్ధీకరణ ప్రక్రియగా అభివర్ణించిన కంగనా, బీహార్ ఉదాహరణను ప్రస్తావించారు. బీహార్‌లో 60 లక్షలకు పైగా వలసదారులు, అనుమానాస్పద ఓట్లను తొలగించారు. ఆ తర్వాత అక్కడ 67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ప్రక్షాళన దేశవ్యాప్తంగా జరగాలని స్పష్టం చేశారు. చివరగా, ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని దేశంలో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు.

# కేన్సర్ చికిత్సలో సరికొత్త అద్భుతం

## వెలుగులు విరజిమ్మే గ్లోక్యాస్ 9 ప్రోటీన్ అన్వేషణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** జన్యు సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ భారత శాస్త్రవేత్తలు ఒక అద్భుత ఆవిష్కరణ చేశారు. జన్యు సవరణ జీన్ ఎడిటింగ్ చేస్తున్నప్పుడు వెలుగును విరజిమ్మే గ్లోక్యాస్9 అనే ఒక ప్రత్యేక క్రిస్పర్ ప్రొటీన్‌ను అభివృద్ధి చేశారు. కోల్‌కతాలోని బోస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ఘనత సాధించినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సాధారణంగా క్రిస్పర్‌క్యాస్9 టెక్నాలజీ ద్వారా డిఎన్ఎను కత్తిరించి, సరిచేయడం సాధ్యమే. కానీ, ఈ ప్రక్రియను జీవించి ఉన్న కణాల్లో ప్రత్యక్షంగా చూడటం ఇప్పటివరకు సాధ్యపడలేదు. కణాలను నాశనం చేస్తేనే ఆ ప్రక్రియను గమనించగలిగేవారు. ఈ సమస్యను అధిగమించేందుకు బోస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ బసుదేబ్ మాజి నేతృత్వంలోని బృందం గ్లోక్యాస్9ను రూపొందించింది. సముద్ర గర్భంలోని రొయ్యల ప్రొటీన్ల నుంచి సేకరించిన నానోలూసిఫెరేజ్ అనే ఎంజైమ్‌ను క్యాస్9తో కలపడం ద్వారా దీనిని సృష్టించారు. జన్యు సవరణ సమయంలో ఈ ప్రొటీన్ మిణుకుమిణుకుమంటూ వెలుగును వెదజల్లుతుంది. ఈ కొత్త ప్రొటీన్ సాయంతో, కణాలకు హాని కలగకుండానే జన్యు సవరణ ప్రక్రియను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, సాధారణ క్యాస్9 ఎంజైమ్‌తో పోలిస్తే గ్లోక్యాస్9 అధిక ఉష్ణోగ్రతల వద్ద కూడా స్థిరంగా పనిచేస్తుందని పరిశోధకులు గుర్తించారు. ఇది జన్యు చికిత్సల విజయవంతానికి ఎంతో కీలకం. ముఖ్యంగా సికిల్ సెల్ ఎనీమియా, కండరాల క్షీణత వంటి వ్యాధులకు కారణమైన జన్యు లోపాలను సరిచేసే హెచ్‌డిఆర్ (హోమోలజీ డైరెక్టెడ్ రిపేర్) ప్రక్రియ కచ్చితత్వాన్ని ఇది గణనీయంగా పెంచుతుంది. ఈ పరిశోధన వివరాలు ఆంగేవాంటె కెమీ ఇంటర్నేషనల్ ఎడిషన్ అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ టెక్నాలజీని మొక్కలపై కూడా ప్రయోగించవచ్చని, పంటల అభివృద్ధిలో సురక్షితమైన మార్పులకు ఇది దోహదపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## రైలు టికెట్లు మన దేశంలోనే తక్కువ: అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** అభివృద్ధి చెందిన దేశాలు, పొరుగుదేశాలతో పోలిస్తే భారత్‌లోనే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. వీటి ధరలు తక్కువగా ఉంచేందుకు గతేడాది రూ.60 వేల కోట్లు సబ్సిడీ అందించామన్నారు. వయోవృద్ధులకు రైలు టికెట్ రాయితీని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ ఎంపి ఎంకె విష్ణుప్రసాద్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి ఈ సమాధానమిచ్చారు. పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి అయిదు నుంచి పదిశాతం మాత్రమే. గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం. తద్వారా ప్రయాణికుల టికెట్ ధరలు అందుబాటులో ఉన్నాయి అని రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు.

## వీర్‌సావర్కర్ అవార్డు తిరస్కరించిన శశిథరూర్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ వీర్ సావర్కర్ పేరిట ఏర్పాటు చేసిన అవార్డును తిరస్కరించారు. ఓ ఎన్జీవో సంస్థ ప్రకటించిన ఈ పురస్కారాన్ని స్వీకరించేందుకు ఆయన నిరాకరించారు. హైరేంజ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌ఆర్‌డీఎస్) అనే ఎన్జీవో వీర్ సావర్కర్ ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ అవార్డు 2025ను ఏర్పాటు చేసింది. తొలి పురస్కారానికి థరూర్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అయితే, ఈ విషయంపై థరూర్ స్పందిస్తూ అవార్డు స్వరూపం, దానిని అందిస్తున్న సంస్థ లేదా ఇతర వివరాలపై ఎలాంటి స్పష్టత లేదని తెలిపారు. అందువల్ల, కార్యక్రమానికి హాజరయ్యే లేదా అవార్డును స్వీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తన అనుమతి లేకుండా తన పేరును ప్రకటించడం నిర్వాహకుల బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు. ఈ అవార్డు గురించి తనకు నిన్న కేరళలో ఉండగా మీడియా ద్వారానే తెలిసిందని అన్నారు.

## హాలసూరు ఆలయంలో ఇకపై వివాహాలు బంద్!

**బెంగళూరు, డిసెంబరు 10:** వివాహ క్రతువుతో వేల జంటలను కలిపిన బెంగళూరులోని ఓ ప్రముఖ ఆలయం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆలయంలో ఇకపై వివాహాలు చేయకూడదని అధికారులు, అర్చకులు నిర్ణయించారు. వివాహం చేసుకున్న జంటలు కొన్ని రోజులకే విడాకులు తీసుకోవడం, తప్పుడు పత్రాలతో పెళ్లి చేసుకోవడం వల్ల కోర్టుల్లో కేసులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని చెప్పారు. దీంతో వారి వివాహం జరిపించిన అర్చకులు విచారణ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు. ఆలయంలో నిత్య పూజల కన్నా కోర్టులకు వెళ్లడమే ఎక్కువవుతోందని అర్చకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే ఇకపై పెళ్లిళ్లు జరపకూడదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## లీజుకు తీసుకున్న గనిలో రూ.50 లక్షల వజ్రం లభ్యం

**భోపాల్, డిసెంబరు 10:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు స్నేహితుల తలరాతను ఓ వజ్రం రాత్రికి రాత్రే మార్చేసింది. మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో వారు లీజుకు తీసుకున్న గనిలో జరిపిన తవ్వకాల్లో ఏకంగా రూ.50 లక్షల విలువైన వజ్రం లభించింది. ఈ అదృష్టం సతీశ్ ఖాతిక్ (24), సాజిద్ మొహమ్మద్ (23) అనే యువకులను వరించింది. పన్నాలోని రాణిగంజ్‌కు చెందిన సతీశ్ మాంసం దుకాణం నడుపుతుండగా, సాజిద్ పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. సుమారు 20 రోజుల క్రితం ఓ చిన్న గనిని లీజుకు తీసుకుని తవ్వకాలు ప్రారంభించారు. తవ్వకాలు చేస్తుండగా ఓ మెరిసేరాయి వారి కంటపడింది. దానిని వెంటనే స్థానిక డైమండ్ అధికారికి అప్పగించారు. అధికారులు దాన్ని పరిశీలించి, అది 15.34 క్యారెట్ల నాణ్యమైన వజ్రమని నిర్ధారించారు. మార్కెట్‌లో దీని విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

## లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ తెచ్చిన బెలూన్లు

**విలినియస్, డిసెంబరు10:** బెలారస్ ప్రయోగిస్తున్న వాతావరణ బెలూన్ల వల్ల లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఇందులో భాగంగా పోలీసులు, భద్రతా బలగాలతో పాటు సైన్యం కూడా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుందని ఆ దేశాధ్యక్షుడు తెలిపారు. ఈ సమయంలో పార్లమెంట్ నుంచి వచ్చే అదనపు హక్కుల ద్వారా సైన్యం అనుమానాస్పద ప్రదేశాల్లో సోదాలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతుంది. పౌరులపై దీని ప్రభావం పరిమితంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇరుదేశాల సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లిథువేనియా అధ్యక్షుడు గిటానస్ ప్రకటించారు. బెలూన్లతో తమపై బెలారస్ చేస్తున్న హైబ్రిడ్ దాడిని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని ఇంగా రుగినియెక్ పేర్కొన్నారు.



బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో అభివాదం చేస్తున్న నరేందర్‌గౌడ్, ఆళ్ల రామకృష్ణ, ర్యాగ అరుణ్ తదితరులు


## బిసి బిల్లును వెంటనే పార్లమెంటులో పెట్టాలి

### జంతర్ మంతర్ ధర్నాలో బిసి సంఘాల డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో తక్షణమే ప్రవేశపెట్టాలని తెలంగాణ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42 రిజర్వేషన్ల సాధన కోసం మహాధర్నా నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. ఈసందర్భంగా నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్ట సభల్లో 50 రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీల 42రిజర్వేషన్ల రెండు బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి 9వ షెడ్యూల్ చేర్చాలన్నారు. మహిళ రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు 50 రిజర్వేషన్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్‌లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలని, బీసీ విద్యార్థులకు క్రిమిలేయర్ తొల గించి పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాల న్నారు. తెలంగాణ జరిగే ఎన్నికల్లు బీసీలకు నష్ట చేసే విధంగా ఉన్నాయి కావున రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ను ఆశ్రయిస్తా మని నరేందర్‌గౌడ్ తెలిపారు. జాతీయ బీసీ మేధావుల సంఘం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ మన దేశంలో బీసీలంటే పాలకులకు పార్టీ లకు అసలు లెక్కలేదని అని ఆసహనం వ్యక్తం చేశారు. ర్యాగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలు బాగుపడకుండా దేశం బాగుపడదు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బొల్లం లింగ మూర్తి పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎర్ర శ్రీహరి, గిరగాని భిక్షపతి గౌడ్, తవతం సత్యనారాయణ, పెంట అజయ్ పటేల్, అది మల్లేశం పటేల్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో రైల్వే అభివృద్ధి, సెమీకండక్టర్ పరిశ్రమల కోసం గళమెత్తిన ఎంపి గడ్డం వంశీకృష్ణ



హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: పార్లమెంట్ ప్రశ్నోత్తర సమయంలో బుధవారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై కీలక అంశాలను ఎంపి గడ్డం వంశీకృష్ణ లేవనెత్తారు. రామగుండం-మణుగూరు మధ్య కొత్త రైల్వే లైన్‌కు అనుమతి మాత్రమే ఇచ్చారని ప్రాజెక్టుకు సుమారు రూ. 4000 కోట్ల నిధులు అవసరమని రైల్వే శాఖ నిధులు కేటాయించాలని కోరారు. కుందనపల్లి ప్రాంతానికి దాదాపు రూ. 100 కోట్లు, కున్నారం ఫ్లైఓవర్, మంథని వంతెన నిర్మాణానికి సుమారు రూ.80 కోట్ల నిధులు అవసరం ఉందని వాటిని కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టులపై స్పష్టమైన టైమ్‌లైన్లు ఏమిటని రైల్వే శాఖను వంశీకృష్ణ ప్రశ్నించారు. ఐటీ మంత్రి పెద్దపల్లి ప్రాంతంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతమైన పెద్దపల్లి, మంచిర్యాల, కుమురం భీమ్ జిల్లాలో ఐటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసే పరిశ్రమల విస్తరణకు, ఉపాధి అవకాశాలు పెరుగుటకు విస్తృత అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.గతంలో తెలంగాణకు రావాల్సిన ఒక సెమీకండక్టర్ ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌కు తరలిన అంశాన్ని కూడా సభ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పెద్దపల్లి ప్రాంత యువత ప్రతిభావంతులని, వారికి స్కిల్ డెవలప్‌మెంట్ అందించి సెమీకండక్టర్ రంగంలో ఉద్యోగాలు కల్పిస్తే భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు. దీనికి స్పందించిన గౌరవ రైల్వే మంత్రి అన్ని ప్రాజెక్టుల పనులను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, లైన్ స్టేటస్ కూడా ఇప్పటికే అప్‌డేట్ అయ్యిందని సభకు తెలియజేశారు. పెద్దపల్లి ప్రాంతంలో సెమీకండక్టర్ ఫెసిలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెంటర్ ఏర్పాటు దిశగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం. చిత్రంలో డాక్టర్ సుక్కు దానియల్, దీపక్ శర్మ తదితరులు

## మానవ హక్కులను కాపాడితే సమాజం పరిఢవిల్లుతుంది

### తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండ రామ్

హైదరాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త : మానవ హక్కులను కాపాడితే సమాజం పరిఢవిల్లుతుందని తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండ రామ్ అన్నారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జాతీయ మానవహక్కుల సంఘం, సామాజిక న్యాయ సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సభ జరిగింది. కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కు దానియల్ అధ్యక్షతలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ మానవహక్కుల కోసం నిలబడితే సమాజ మార్పుకు సంకేతంగా నిలుస్తుందని, ఆ రోజులో యేసుక్రీస్తు, కృష్ణభగవానుడు ఏవిధంగానైతే మార్గనిర్దేశం చేశారో అంతే కీలకమైన మార్గ నిర్దేశం చేసినవారవుతారని అన్నారు. ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రజల హక్కులు కాపాడటానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమం లో కమిషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మేకా తాజ్ రాయ్, జాతీయ ఉపాధ్యక్షుడు (ప్రజా ఆవ గాహన) దీపక్ శర్మ, రాష్ట్ర అధ్యక్షుడు నర్సేందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు మాధవ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి , రాష్ట్ర కార్య దర్శి శైలేంద్ర సింగ్ , వైస్ ఛైర్మన్ వి సి ఎన్ అశోక్, ఉపాధ్యక్షుడు షేక్ మస్తాన్ షా, షరీఫ్ అహ్మద్, ఖాసీం, తది తరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘసేవకులకు, వికలాంగులకు పురస్కారాలు ప్రదానం చేశారు.

## విత్తనాలకు డిజిటల్ సీక్వెన్స్ ఇన్ఫర్మేషన్ చేర్చాలి: మంత్రి తుమ్మల



హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త: కేంద్ర ప్రవేశపెట్టిన ముసాయిదా విత్తన చట్టంలో బయో సేఫ్టీ వారసత్వ విత్తనాలకు డిజిటల్ సీక్వెన్స్ ఇన్ఫర్మేషన్ చేర్చాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. అలాగే నకిలీ విత్తనాల వలన కలిగే పంట నష్ట పరిహారం విషయంలో స్పష్టత ఉండాలన్నారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు విత్తనోత్పత్తి కీలకమన్నారు. విత్తన రైతులు తరచుగా అధికారిక గుర్తింపు లేకపోవడం, లోపభూయిష్ట ఒప్పంద నిబంధనలు, సరైన పరిహారం అందకపోవడం వంటి ముఖ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని చెప్పారు. మారుతున్న పరిస్థితులు మరియు వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని కఠిన చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైన ఉంది. రాష్ట్ర విత్తన కమిటీకి, రాష్ట్రానికి ప్రత్యేకమైన గణాంకాలను నమోదు చేయడానికి అధికారం ఇవ్వాలని సూచించారు. ప్రతి విత్తన ఉత్పత్తి సంస్థ నిర్వాహకుడు వ్యవసాయంలో డిగ్రీ, డిప్లొమా కలిగిన విద్యార్హతను కలిగి, లేదా ప్రభుత్వ గుర్తింపు సంస్థలో కనీసం మూడు నెలల సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసి ఉండాలన్నారు. ఏదైనా నమోదిత రకం విత్తనాన్ని అమ్మకానికి ఉంచినప్పుడు, అది కేంద్ర కనీస విత్తన ధృవీకరణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. మార్కెటింగ్ కోసం ఉద్దేశించిన అన్ని విత్తనాలు గుర్తింపు పొందిన ధృవీకరణ సంస్థ ద్వారా ధృవీకరించాలని చెప్పారు. రైతుల ఫిర్యాదులు పరిష్కరించేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు విత్తన ధరలను నియంత్రించే అధికారం కల్పించాలి. విత్తనోత్పత్తి చేసే రైతులను రక్షించడానికి ముసాయిదా విత్తన బిల్లులో ఒక ప్రత్యేక విభాగాన్ని చేర్చాలి.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన రాష్ట్ర ప్రతిష్ట

## హరీష్‌రావుకు అభివృద్ధిపట్ల అసూయ: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం, రైతుల భద్రత, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్‌గా ఉంటే, బీఆర్ఎస్ అధినేతలక దోచుకోవడం, దాచుకోవడం, పేదల భూములను ఆక్రమించడం మాత్రమే విజన్‌గా ఉందని సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. సిఎల్పిలో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాజ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్‌ను భారీ పెట్టుబడుల లక్ష్యంతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన ప్రముఖ పెట్టుబడిదారులు తెలంగాణాపై చూపిన నమ్మకంతో రాష్ట్ర ప్రతిష్టను పెంచాయని స్పోత్సర్యం చెప్పుకొచ్చారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, సీనియర్ మంత్రులు, ప్రభుత్వ బృందం మొత్తం కలిసి సమిష్టిగా చేసిన కృషితో ఈ సమ్మిట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని ఆయన వివరించారు.గ్లోబల్ సమ్మిట్ ద్వారా భారీగా పెట్టుబడులు రావడం బావ బామ్మర్దులకు జలసీని కలిగించిందని ఆరోపించారు. అందుకే హరీష్‌రావు రాత్రికి రాత్రే నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ట్రంప్ కూతురు ఇవాంకా వచ్చినప్పుడు పేదలను బందిలుగా పెట్టడం, డ్రైనేజీలపై రెడ్ కార్పెట్ వేయడం చేసిన ప్రభుత్వానికి ఇప్పుడు మా సమ్మిట్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదు.మీ ఇంట్లోనైనా ముందుగా తగాదాలు తగ్గించుకోండి అంటూ హితవు చెప్పారు.కుర్చీ కోసం ఎప్పుడూ జరిగే పోట్లాట తెలంగాణ ప్రజలందరూ చూస్తున్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, ధరణి, మిషన్ కాకతీయ ఇవన్నీ విజన్ పేరుతో కోట్ల రూపాయల కొల్లగొట్టిన స్కామ్‌లే అని మంత్రి విమర్శించారు.వేల కోట్ల రూపాయలు పెట్టి కట్టించిన సచివాలయం వాస్తో లీకేజీలు అవుతున్నాయని,మీ విజన్



స్థాయి మేడిగడ్డ నుంచి సెక్రటేరియట్ వరకు కుంగడం కూలడంలోనే కనిపించిందని ఎద్దేవా చేశారు.మీ హయాంలో పెట్టుబడుల పేరిట ఎన్ని కంపెనీలు నిజంగా తెలంగాణలో పెట్టుబడి పెట్టాయి? అని ఒక శ్వేతపత్రం విడుదల చేసే దుకు ధైర్యం ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. మా ప్రభుత్వం చేసిన ప్రతి ఎంఓయు లతోపాటు, ప్రతి పెట్టుబడి, ప్రతి వివరాన్ని పారదర్శకంగా పబ్లిక్ డొమైన్‌లో పెడుతున్నామని ఆయన చెప్పారు. ఇదే మా అకౌంటబిలిటీ అని చెప్పుకున్నారు. మీ పది సంవత్సరాల పాలనలో తీసుకున్న అప్పుల కారణంగా ప్రతి నెల 6,000కోట్లు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇది టిఆర్ఎస్ పాలనలో ఆర్థిక క్రమశిక్షణ ఎలా పాడైందో స్పష్టంగా చూపిస్తుందని అన్నారు.పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏది? ఏ పథకం కోసం ఎంత ఖర్చు చేశారో హరీష్ రావు స్పష్టంగా చెప్పాలన్నారు.భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రావడం చూసి, అభివృద్ధి పట్ల అసూయతో హరీష్ రావు ఇలాంటి మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు.

మీ విజన్ అంతా కమీషన్లే, కాంట్రాక్టులే ప్రజా సేవ ఒక్కటి లేదని ఆవేదన చెందారు. మా విజన్ ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం. ఖబర్దార్ హరీష్ రావు నోటికొచ్చినట్లుగా మాట్లాడితే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇక సహించమని అన్నారు.

# నెహ్రూను తలపిస్తున్న రేవంత్ నిర్ణయాలు

### మాజీ ఎంపి వి.హనుమంతరావు



హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: సర్కార్ స్కూల్ లో చదివిన ముఖ్యమంత్రి ఒక విజన్‌తో గ్లోబల్ సమ్మిట్‌ని ఏర్పాటు చేశారని రేవంత్‌రెడ్డి జవహర్‌లాల్ నెహ్రూని తలపించేలా నిర్ణయాలు తీసుకున్నారని మాజీ ఎంపి వి. హనుమంతరావు కితాబు ఇచ్చారు.గాంధీ భవన్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ అవ్వటం సిఎం ఉస్మానియా యూనివర్సిటీలో మాట్లాడిన తీరు అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీ డెవలప్ మెంట్ కోసం ముఖ్యమంత్రి మంచి నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. నెహ్రూ క్యాబినెట్‌లో బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించారని అదే తరహాలో రేవంత్ రెడ్డి విజన్ ఉందని అన్నారు. ఎస్సీ,బీసీ హాస్టల్స్ సెంట్రల్ కాకుండా అందరికీ ఒకే తరహాలో సమాంతర విద్య అందించడానికి స్కిల్ డెవలప్ మెంట్ స్కూల్ ఏర్పాటు చేశారని అన్నారు. నా రాజకీయ అనుభవంలో ఎందరో సిఎంలని చూసా సంపద సృష్టించి అందరికి న్యాయం జరిగే దిశగా రేవంత్ పాలన ఉందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పై ఇప్పటి వరకు ఏ సిఎం ఇంతవరకు కమిటెడ్‌గా ఆలోచించలేదని అభిప్రాయ పడ్డారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు మాను కోవాలి ఇదే మంచి పద్దతి కాదని అన్నారు. 42శాతం రిజర్వేషన్‌పై కాయకష్టం కృషి చేశారని రేవంత్ నేతృత్వంలో ఇప్పటికైనా మంచిని చేస్తే అభినందనలు తెలపాలని ప్రతిపక్షాలు వేడుకొన్నారు. బిఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు తీర్చుకుంటూ పేదలకి పథకాలు, ఉద్యోగాలు కోసం తాపత్రయ పడుతున్నారని. భారతదేశంలో తెలంగాణ పేరు నిలబెట్టేలా రేవంత్ రేయింబవళ్ళు పనిచేస్తున్నారని అన్నారు.

## ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి ఎస్‌బిఐ కృషి

### కబడ్డీ 2025-26 టోర్నమెంట్ ప్రారంభించిన 'పొన్నం బాలమురగన్'

హైదరాబాద్ డిసెంబరు 10,ప్రభాతవార్త: బ్యాంకు ఉద్యోగుల్లో జట్టు ఐక్యత,శారీరక దృఢత్వంతో పాటు క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా కృషిచేస్తోందని ఎస్‌బిఐ కార్పొరేట్ సెంటర్ చీఫ్ జనరల్‌మేనేజర్ హెచ్‌ఆర్ పొన్నంబాలం మురుగన్ అన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో అలిండియా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ప్రారంభమ్యాచ్ హైదరాబాద్ సర్కిల్‌కు కోల్‌కత్తా సర్కిల్ మధ్య జరుగగా తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించింది. ఎన్‌డబ్ల్యు-1 జనరల్‌మేనేజర్ రవికుమార్ వర్మ, ఎన్‌డబ్ల్యు-2 సతీష్‌కుమార్ డిప్యూటీ జనరల్‌మేనేజర్ (హెచ్‌ఆర్) చంద్రశేఖర్, ఎస్‌బిఐఎస్‌ఎఫ్ జనరల్ సెక్రెటరీ కె.చంద్రశేఖర్, ఎస్‌బిఐ ఒఎ ప్రెసిడెంట్ హెచ్ శంకర్, ఆంజనేయ ప్రసాద్, కెవెస్ సంధ్య పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# పంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్తు

హైదరాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: రాష్ట్రంలో గురువారం నాడు జరగనున్న మొదటి విడత పంచాయితీ ఎన్నికలకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ మేరకు డిజిపి కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. 3800 పైగా గ్రామ పంచాయితీలతో పాటు 37 వేల కు పైగా వార్డు సభ్యుల ఎన్నికలు గురువారం జరుగనుండడంతో అందుకు తగినట్లుగా ఆయా జిల్లాల పోలీసు యంత్రాంగాలు ఏర్పాట్లు చేయగా జి ల్లా పోలీసులకు సహకరించేందుకు సాయుధ బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలను రంగంలో దింపారు. వీటికి తోడుగా అటవి విభాగం సిబ్బంది, ఆబ్కారీ పోలీసులను కూడా రంగంలో దింపారు. సమస్యాత్మక కేంద్రాలు, సున్నిత ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యగా అదనపు బలగాలను మొ హరించారు. పోలింగ్ రోజున ఏ రాజకీయ పార్టీ కూడా ఓటర్లకు డబ్బులు కానీ మద్యం కానీ పంపిణీ చేయకుండా చూసేందుకు సరిహద్దుల వద్ద చె క్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కాగా ఎన్నికల బందోబస్తుపై డిజిపి శివధర్ రెడ్డి ప్రత్యేకంగా ఉ న్నతాధికారులతో సమీక్షించారు. ఇప్పటి వరకు 8.20 కోట్ల రూపాయల నగదును జప్తు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనల కింద 229 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసినట్లు, 1053 నా న్ బెయిలబుల్ వారంట్లను అమలు చేసినట్లు డిజిపి తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎపి, కర్నాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో 54 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, ఈ చెక్‌పోస్టుల్లో 24 గంటలు పోలీసులు డ్యూటీలో ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల కోసం 537 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 155 స్టాటిక్ సర్వయిలెన్స్ బృందాలను రంగంలో దింపామని ఆయన తెలిపారు.

**డిజిపితో యువ ఐపిఎస్‌ల భేటీ**

రాష్ట్రానికి కేటాయించబడ్డ యువ ఐపిఎస్ అధికారులు నలుగురు బుధవారం నాడు డిజిపి శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా భేటీ అయ్యారు. డిజిపి కలిసిన వారిలో మం ధారె సోహం సునీల్, రాహుల్ కాంత్, ఆయేషా ఫాతిమా, మనీషా నెహ్రాలు వున్నారు. వీరిలో మొ దటి ముగ్గురు 2023 బ్యాచ్ కాగా మనీషా నెహ్రా 2024 బ్యాచ్ అధికారి. వీరంతా రాష్ట్రంలోని వ లుచోట్ల ఎఎస్‌పిలుగా శిక్షణలో ఉన్నారు.

ఈ సందర్భంగా వీరికి పోలీసు శాఖ తీరుతెన్నులను, తెల ంగాణ పరిస్థితులను డిజిపి వివరించారు. తెలంగాణ కేడర్‌కు వచ్చిన నలుగురు ఇతర రా ష్ట్రాలకు చెందిన వారవడంతో వీలైనంత త్వరగా తెలుగు భాష నేర్చుకోవాలని డిజిపి వారికి సూచించారు.

## గ్లోబల్ సమ్మిట్‌ను సందర్శించిన 3వేల మంది విద్యార్థులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాల్స్, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను బుధవారం పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు.ఈనెల 8,9 తేదీలలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లలో తమ ప్రొడక్టులను ప్రదర్శించిన సంస్థలు ప్రదర్శించాయి. ప్రధానంగా నగరంతోపాటు వివిధ జిల్లాల నుండి ప్రత్యేకంగా వచ్చిన ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రధానంగా ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్‌మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఐక్యత, ఫిలిగ్రీ, చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెరనలో ఉపయోగించే వలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్,రోబో తదితర 235 పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రతీ స్టాళ్లను విద్యార్థులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.కాగా, భారత్ ఫ్యూచర్ సిటీలో బుధవారం నుంచి శనివారం వరకు నిర్వహిస్తున్న స్పెషల్ సెషన్లలో భాగంగా బుధవారం యూత్ ఎంట్రప్రెన్యూషిప్ అనే



అంశంపై జరిగిన రెండు సదస్సులలో దాదాపు మూడు వేల మంది పాల్గొన్నారు. వీరిలో గురుకుల పాఠశాలల నుండి 1000 మంది లాస్ట్ కళాశాల నుండి 700 మంది, వివిధ డిగ్రీ కళాశాల నుండి 1200 మంది, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు 500 పాల్గొన్నారని నిర్వాహకులు వెల్లడించారు.ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వి-హబ్ సిఈఓ విద్యార్థులతో సమావేశమయ్యారు. మధ్యాహ్నం సదస్సుకు ప్రముఖ సినీ నటుడు రానా దగ్గుబాటి విద్యార్థులతో ముచ్చటించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మనో జాగృతి సంస్థ కొమార దశలో మానసిక పరిపక్వత అనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కోసం దాదాపు 56 బస్సులను ఏర్పాటు చేశారు. ప్రీనర్ సెషన్‌లో భాగంగా మహిళా సంక్షేమం, సస్టెయినబిలిటీ (విమెన్ రైజింగ్) అనే అంశంపై రెండు సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.

## పలువురు ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10తెలంగాణలో పలువురు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా డీఎఫ్‌వో పద్మజారాణిని సిద్దిపేట డీఎఫ్‌ఓగా ప్రభుత్వం బదిలీ చేసింది. నాగర్ కర్నూల్ డీఎఫ్‌వోగా పని చేస్తున్న రోహిత్ గోపిడిని రంగారెడ్డి జిల్లా బాధ్యతలు అప్పగించింది. ఊట్నూర్ ఎఫ్‌డీవో రేవంత్ చంద్రను నాగర్ కర్నూల్ డీఎఫ్‌వోగా, కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో సుశాంత్ సుఖదేవ్ బొబడేను నిర్మల్ డీఎఫ్‌ఓగా నియమించింది. నారాయణపేట ఎఫ్‌డీవో కేపీఎస్ ప్రసాద్‌రెడ్డిని సంగారెడ్డి డీఎఫ్‌వోగా బదిలీ చేసింది. డీ సుధాకర్‌రెడ్డిని యాదాద్రి భువనగిరి డీఎఫ్‌వోగా, ఏపీఎఫ్ సీ శ్రీధర్‌రెడ్డిని ఎఫ్‌సీఆర్‌ఏ ములుగు జాయింట్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కుల్సుంపురా ఎసిపిపై వేటు

హైదరాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: దక్షిణ, పశ్చిమ మండల పరిధిలోని కుల్సుంపురా డివిజన్ మునవర్ ఖాన్‌పై బదిలీ వేటు పడింది. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ కొత్వాల్ సజ్జనార్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఇంతకు ముం దు కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ సునీల్‌ను అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేసిన కమిషనర్ వారం తిరగక ముందే ఎసిపికి స్థాన చలనం కలిగించారు.

# ఎస్సారెస్పీకి భీమిరెడ్డి పేరు పెట్టాలి

### దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### జర్నలిస్టులు, కవులు, రచయితల డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: ఎస్సారెస్పీ కాలువ పేరు మార్పుపై రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేసి భీమిరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టాలని పలువురు పత్రికా సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, కవులు, రచయితలు, సామాజిక ఉద్యమకారులు కోరారు. ఎస్సారెస్పీ (శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్) రెండో దశ ద్వారా ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు 4.40 లక్షల ఎకరాలకు నీరు అందించాలని పోరాడిన యోధుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో పోరాడి సాధించారని గుర్తు చేశారు. భీమిరెడ్డి ఆశయసిద్ధితోనే కరువు నేలపైకి గోదావరి జలాలు వచ్చాయని, ఆయోధుని పేరుతోనే ఆరెండో దశ కాలువకు ఆయన పేరును పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బి.ఎన్. ఆలోచనా వేదిక ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు వర్దెల్లి మురళి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు భీమిరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేసింది. దేశంలో భూ సంస్కరణలకు అమలు కోసం పోరాడిన భీమిరెడ్డి పేరును సూర్యాపేట జిల్లాకు నామకరణం చేయాలని సమావేశం తీర్మానించింది.అలాగే బి.ఎన్ పేరుతో సూర్యాపేటలో భీమిరెడ్డి విజ్ఞాన పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పి ఆర్థిక, రాజకీయ, సామాజిక, వ్యవసాయ రంగాలపై పరిశోధనలకు ఆలవాలంగా ఆ కేంద్రాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఇందుకోసం 20 ఎకరాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణాలు, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, ఈ పరిశోధన కేంద్రానికి అనుబంధంగా వ్యవసాయ కళాశాల పరిశోధన కేంద్రం నెలకొల్పాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేసింది. తెలంగాణ సాయుధ పోరాట స్మృతికేంద్రం, పరిశోధన కేంద్రంతో పాటు ట్యాంక్‌బండ్‌పై బి.ఎన్. విగ్రహం ప్రతిష్ఠించాలని కోరారు.

నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీకి బి.ఎన్. పేరు పెట్టాలని, పాఠ్యపుస్తకాల్లో బి.ఎన్. చరిత్రతో పాటు అలనాటి భూమి-భుక్తి విముక్తి కోసం పోరాడిన యోధుల పేర్లను సిలబస్‌లో చేర్చి మన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. సమావేశం చేసిన తీర్మా నాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలి. ఇందుకు జిల్లా మంత్రులు కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు బాధ్యత తీసుకోవాలని సమావేశం కోరింది. ఈసందర్భంగా ఎంఎల్‌సి గోరటి వెంకన్న మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి ముందు తెలంగాణను కాపాడగలిగింది గోదావరి జలాలేనని దాని చెప్పిన దార్శనికుడు బి.ఎన్. అని ఆయన చరిత్రను విస్మరించడం ద్రోహమేనన్నారు. తరతరాల్లో పోతున్నది ఆ త్యాగాల స్వరం మాగి పోతున్నది అన్న పాటను భీమిరెడ్డి కన్నుమూసి నప్పుడు రాశానని అవలోకనం చేశారు. ఆయన చరిత్రను చరిత్రకే ఇవ్వటం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

ఈకార్యక్రమంలో కట్టా శేఖర్ రెడ్డి, కె. రామచంద్ర మూర్తి,ఉంకకాల ఆశోక్,కె. శ్రీనివాస్, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, దేశపతి, దేవుల జనార్దన్,వేద కుమార్, దర్శకుడు ఎన్. శంకర్,అడ్వకేట్ అయోధ్య, కొత్తగట్టు మల్లయ్య, అల్లం నారాయణ,రవి కాంత్ రెడ్డి,రమేష్, మేకల శ్రీనివాస్, సి.హెచ్. వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బి.ఎన్. తనయుడు ప్రభాకర్ రెడ్డి, జర్నలిస్టులు వర్దెల్లి వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు మారుతి సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## శరద్ పవార్ నివాసంలో రాహుల్, ప్రియాంకను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**ఢిల్లీలో రాజ్యసభ సభ్యుడు,సీనియర్ నాయకులు శరద్ పవార్ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ,ఎంపీ ప్రియాంకగాంధీని మర్యాదపూర్వకంగా సిఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులు,అభివృద్ధి కోసం రూ.1000 కోట్ల నిధుల ప్రకటన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నేరుగా శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు వెళ్లి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# పేదలకు వైద్య సాయం రూ.1,685 కోట్లు

### రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, డిసెంబర్10:** సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ సర్కార్ సరికొత్త రికార్డును సృష్టించింది. గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సాయాన్ని మరింత విస్తృతం చేసింది. 2014-2024 మధ్య కాలంలో సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు సాయం అందించగా, గత రెండేళ్లలో సంవత్సరానికి సగటున రూ.850 కోట్లు సహాయం పంపిణీ చేయడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా 3,76,373 మంది లబ్దిదారులకు రూ.1,685.79 కోట్ల ఆర్థిక సాయం అందజేశారు.అందులో లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి) ద్వారా 27,421 కేసులకు గాను రూ.533.69 కోట్లు, రీయింబర్స్‌మెంట్ 3,48,952 కేసులకు గాను రూ.1,152.10 కోట్లను పంపిణీ చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. సీఎంఆర్ఎఫ్ రెండు ప్రధాన పద్ధతుల్లో పని చేస్తోంది. అందులో మొదటిది నిర్దిష్ట ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిమ్స్, ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్, ప్రభుత్వ ఈఎన్‌టీ హాస్పిటల్ వంటి, ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ఇచ్చే ఎల్ఓసి ఇందులో చూపిన మొత్తం మేరకు రోగి ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా చికిత్స పొందవచ్చు. రెండోది రీయింబర్స్‌మెంట్ పాలసీ. ఇందులో ఏదైనా ఆసుపత్రిలో (ప్రభుత్వ, ప్రైవేట్) చికిత్స పొంది, బిల్లులు చెల్లించిన తర్వాత, ఖర్చు చేసిన మొత్తంలో కొంత భాగాన్ని తిరిగి చెల్లించవలసిందిగా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వం దరఖాస్తును పరిశీలించి, ఆమోదించిన మొత్తానికి చెక్ జారీ చేస్తుంది.

ఇటీవల సిఎం రిలీఫ్ ఫండ్‌లో దళారుల మోసాలకు చెక్ పెట్టేందుకు పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. లబ్ధిదారుల ఆధార్ వెరిఫికేషన్ జరిపి, చెక్కులపై లబ్ధిదారుని పేరు,బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను ప్రింట్ చేస్తున్నారు. దరఖాస్తుదారుడు తప్పనిసరిగా తెలంగాణకు చెందిన వారై ఉండాలని నిబంధన పెట్టారు. లబ్ధిదారుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.60 లక్షలు మించకుండా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారై ఉండాలి.

# స్థూల ఉత్పత్తిపై చంద్రబాబువి పచ్చి అబద్ధాలు

### తలసరి ఆదాయంలో ఏపి 18వ స్థానంలో ఉంది

### వైసిపి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి




**హైదరాబాద్, డిసెంబర్ 10,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తైనా కూడా ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితిపై చేసిన అంకెల గారడీపై బుధవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బుగ్గన మాట్లాడారు. "ఏడాదిన్నర అయినా కూడా ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారు. ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయ్యింది అని చంద్రబాబు పూర్వాపరాలుగా చెప్పారు. ఆదాయం, స్థూల ఉత్పత్తిపై చంద్ర బాబు పచ్చి అబద్దాలు చెప్పారు. 2014-19 బాబు హయాంలో కేంద్రానికి 4.45 శాతం ఇస్తే.. వైఎస్సార్సీపీ హయాంలో 4.8 శాతం ఇచ్చాం. కోవిడ్ సమయంలోనూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం స్థూల ఉత్పత్తిని పెంచింది. తలసరి ఆదాయంలో చంద్రబాబు పాలనలో ఏపీ 18వ స్థానంలో ఉంది. అదే.. జగన్ పాలనలో 15వ స్థానంలో ఉంది. జగన్ హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పు 3 లక్షల 32 వేల కోట్లు. చంద్రబాబు 18 నెలల్లో 2 లక్షల 66 వేల కోట్ల అప్పు చేశారు. కాగ్ లెక్కల ప్రకారం.. 2025 -2026 గానూ ఏపీ అప్పుల్లో నెంబర్ వన్‌గా ఉంది. చంద్రబాబు ప్రతీ నెలా 9 వేల కోట్ల అప్పు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ ఏజెన్సీలే చెబుతున్నాయి.

స్థూల ఉత్పత్తి లెక్కల్లో ఆర్బీఐ చెప్పినవి తప్పు.. కాగ్ చెప్పినవన్నీ తప్పు అని కేవలం తాను చెప్పినవే నిజాలు అన్నట్లు మాట్లాడుతున్నారు. సీఎం స్థాయిలో ఉండి చంద్రబాబు ప్రజలకు పచ్చి అబద్దాలు చెబుతున్నారు. ఆ పిచ్చి లెక్కలు, కాకి లెక్కలు జనం నమ్మరు "అని బుగ్గన అన్నారు. చంద్రబాబు పాలన అంటే అసమర్ధతతో కూడిన విధ్వంసం. కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలను కోసే పరిస్థితుల్లో కూడా రైతులు లేరు. కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పంట ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం చేశాం. రెండు పంటలకు ఇచ్చాం. 34 లక్షల రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాం"అని బుగ్గన పేర్కొన్నారు.

# 2047నాటికి ప్రజారవాణా 70శాతానికి పెంపు

### ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు అధునాతన సౌకర్యాలతో స్కూల్ ఏర్పాటు

### మహా లక్ష్మీ పథకంకు రెండు సంవత్సరాలు పూర్తి సందర్భంగా 97 డిపోల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త:** తెలంగాణలో 2047 నాటికి ప్రజారవాణా వ్యవస్థను ప్రస్తుతం ఉన్న 28 శాతం నుంచి 70 శాతానికి పెంచుకోవడం లక్ష్యంగా నూతన రవాణా పాలసీ ఉంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం మహాలక్ష్మీ ౹ పథకం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్ భవన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 97 డిపోల్లో ఉన్న ఆర్టీసీ అధికారులతో రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహాలక్ష్మీ ౹ పథకం విజయవంతానికి నిరంతరం శ్రమిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ ఇతర సిబ్బందిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌టిసితో ప్రజారవాణ వ్యవస్థను విస్తృత పరచడానికి రాష్ట్ర రాజధానితోపాటు మారుమూల గ్రామాల వరకు కొత్త రూట్లను అన్వేషించడంతోపాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపించేలా కార్యాచరణ రూపొందించామని పొన్నం తెలిపారు. హైదరాబాద్ నగరంలో గత మూడు నెలలుగా సర్వే చేసి 373 కొత్త రూట్లలో బుధవారం నుంచి కొత్త బస్సులు నడుతుపుతున్నామని తెలిపారు. రింగ్ రోడ్డు వెలుపల ఉన్న దాదాపు 7 లక్షల మందికి కొత్తగా ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడిందని వివరించారు. రూట్ల విస్తరణ చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న వ్యవస్థకు ఆర్టీసీ మూడింతల వ్యవస్థ అవసరమని అందుకు ఉద్యోగులు సిబ్బంది కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.తమకు సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ప్రథమ కర్తవ్యమని ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ సిబ్బంది స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. అటు అధికారులు సైతం ఆర్టీసీ సిబ్బంది విషయంలో కఠినంగా కాకుండా కుటుంబ సభ్యుల మాదిరి వ్యవహరించాలని అప్పుడే వారు సంస్థ కోసం మరింత పనిచేస్తారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల మీద దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇటీవల సిరిసిల్ల లో జరిగిన ఘటనలో డ్రైవర్‌కి సంస్థ అండగా ఉందన్నారు.మీ ప్రతినిధిగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చిస్తున్నానని ఆర్థిక పరమైన అంశాలు కూడా ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మీ పథకం కారణంగా 90 డిపోలు లాభాల బాటలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన డిపోలు కూడా లాభాల్లోకి వచ్చేలా పని చేయాలని ఆదేశించారు. గతంలో 2011 లో నియామకాలు జరిగితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 3038 పోస్టులకు డ్రైవర్, శ్రామిక్, సూపర్ వైజర్ పోస్టులకు నియామకాలు జరుగుతున్నాయని, 2014 తరువాత మళ్ళీ తమ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో 2476 నూతన బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు. అంటే ఇప్పుడున్న బస్సుల్లో 40 శాతం ఈ రెండు సంవత్సరాల కాలంలో వచ్చినవే అని, సంస్థ లో కారుణ్య నియామకాలు కింద బ్రెడ్ విన్నర్ స్కీం కింద 800 మెడికల్ అన్ ఫిట్ కింద 390 మంది మొత్తం 1190 మందిని నియమించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నూతనంగా పెద్దపల్లి ,ములుగు జిల్లా ఏటూరు నాగారం లకు కొత్త డిపోలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో బస్ స్టేషన్ ల అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో నగరంలో 2800 ఇవి బస్సులు నడుస్తున్నాయని పూర్తి స్థాయిలో కాలుష్యాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ బస్సులు వస్తున్నాయని చెప్పారు. బుధవారం ఇవి 65 బస్సులు వచ్చాయన్నారు. ఇప్పటికే 810ఇవి బస్సులు హైదరాబాద్,నల్గొండ ,కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లో నడుస్తున్నాయని తెలిపారు. వచ్చే జనవరి లో మరో 175 బస్సులు వస్తున్నట్లు వెల్లడించారు. సెర్ప్ మహిళా శక్తి కింద మండల మహిళ సంఘాలకు 152 బస్సులు ఆర్‌టిసిలో ఉండగా త్వరలోనే 448 బస్సులు మహిళా సమైక్య సంఘాల నుండి రానున్నాయని తెలిపారు.2047 విజన్‌లో సిఎం ఆలోచనలకు అనుగుణంగా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లో రవాణా శాఖ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. దేశంలో అత్యున్నత సంస్థగా ఆర్టీసీ ఎదగాలని ఆశించారు.బస్ స్టేషన్‌ల ముందు ప్రైవేట్ వెహికిల్ లలో ప్రయాణికులను తరలిస్తే కేసులు బుక్ చేసి వాహనాలు సీజ్ అయ్యేలా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్టీసీ పిల్లలు చదువుకోవడానికి ప్రత్యేకంగా ఆర్టీసీ స్కూల్ ఉండేలా ప్రభుత్వం తో మాట్లాడతానని తెలిపారు.సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఈడీలు మునిశేఖర్, వెంకన్న, రాజశేఖర్,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు..

# మేలు రకాల చేపలపై పరిశోధనలు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేపల సాగులో పెట్టుబడులను తగ్గించి అధిక దిగుబడులను ఇచ్చే మేలురకం చేపల రకాలను అభివృద్ధి చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తక్కువ కాలంలో మేలైన దిగుబడి వచ్చే రకాలపై పరిశోధనలు చేస్తున్నారు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలకు సహకరిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆధునిక పద్ధతులపై చేపల పెంపకంలో మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు ఖమ్మం జిల్లా పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. చెరువుల్లో పెంచుతున్న చేపలకు రోగాలు రావడం, వాటి ఎదుగుదలలో లోపం వంటి సమస్యలతో దిగుబడులు తగ్గి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు జన్యుపరంగా అభివృద్ధి చేసిన అమూర్ కామన్‌కార్ప్ (బంగారు తీగ), జయంతి రోహో (రవ్వ), జీఐఐ కట్ల (బొచ్చ), జీఐఎఫ్‌టీ తిలాపియా, జీఐఐ స్కాంపి ప్రత్యామ్నాయ జాతులైన రూప్‌చంద్, పెరల్‌స్పాట్, మంచినీటి పండుగప్ప, రెట తిలాపియా రకాలపై పాలేరులో శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు జరుపుతున్నారు. ఈ చేపలు ఇక్కడి వాతావరణానికి తట్టుకుంటాయా లేదా వ్యాధి నిరోధకశక్తి, మేత విధానం, పోషకాలు, అధిక దిగుబడులు వంటి వివిధ రకాలపై పరిశోధనలు చేస్తున్నారు.

# బ్యాంకులు వారానికి 5 రోజులే

### పరిశీలిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** బ్యాంకు పనిదినానికి వారానికి 5 రోజులు ఉండాలని బ్యాంకు సంఘాలు గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి అయితే ఈ విధానం 2026 సంవత్సరంలో అమలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదన ఇప్పుడు అధికారికంగా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అన్ని శనివారాలను బ్యాంకు సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రతిపాదనను సమర్పించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీని ఫలితంగా బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజులు పనిచేయడం జరుగుతుంది. బ్యాంకులు సోమవారం నుండి శుక్రవారం వరకు తెరిచి ఉంటాయి. అన్ని శనివారాలు, ఆదివారాల్లో మూసి ఉంటాయి. ఇది అమలు అయితే బ్యాంకు సిబ్బంది వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. దీనిపై ఎంతో కాలంగా డిమాండ్ చేస్తుండగా, వచ్చే ఏడాది అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని బ్యాంకింగ్ సిబ్బంది చెబుతున్నారు. అయితే, స్థిరమైన వారపు పనివేళలను నిర్వహించడానికి, ఉద్యోగులు వారంలోని ఐదు రోజులూ దాదాపు 40 నిమిషాలు ఎక్కువగా పని చేయవచ్చు. ఇది కస్టమర్ సేవపై ప్రభావం చూపదని యూనియన్ చెబుతోంది. ఇది ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచుతుందని, పని నాణ్యతను మెరుగుపరుస్తుందని, బ్యాంకింగ్ రంగంలో నాణ్యత మెరుగుపడుతుందని విశ్వసిస్తోంది.

# ఆటో కార్మికులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### రాబోయే బడ్జెట్‌లో ఆటో సంక్షేమ బోర్డు పెట్టకపోతే హైదరాబాద్‌లో మహాధర్నా:కెటిఆర్




**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుదవారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల ఆత్మీయ భరోసా కార్యక్రమంలో బాగంగా కెటిఆర్ ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బాండ్లను అందించారు. ఈ సందర్బంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని ఆటో డ్రైవర్లకు పెండింగ్‌లో ఉన్న 1560 కోట్ల బాకినీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకుంటే హైదరాబాద్‌లో మహదర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఆటో అన్నలకు బిఆర్ఎస్‌కు ఉన్న అనుబంధం కొత్తది కాదని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ ప్రాణాలకు తెగించి ఆమరణ దీక్ష చేసినపుడు రాష్ట్ర వ్యాప్తంగా కదిలిన సబ్బండ వర్గాల్లో ఆటో డ్రైవర్లు కూడ ముందుండి పోరాటం చేశారని చెప్పారు. కెసిఆర్‌కు మద్దతుగా ర్యాలీలు తీసి నిలబడ్డారని గుర్తు చేశారు. కేవలం ఆటో అన్నలకే కాకుండ రాష్ట్రంలోని సుమారు ఆరు నుంచి ఏడు లక్షల వరకు ఆటో కార్మికులకు అడగకుండానే మ్యానిపెస్టోలో పెట్టకుండానే ఓట్ల కోసం దొంగ మాటలు చెప్పకుండానే ఐదు లక్షల ప్రమాద భీమాను కెసిఆర్ కల్పించారని తెలిపారు. కెసిఆర్ రైతు భీమాను తెచ్చి ఆదర్శంగా నిలిచారని అలాగే డ్రైవర్లకు, నేతన్నలకు, గీతన్నలకు భీమా ఇచ్చిన నాయకుడని పెర్కొన్నారు. అసంఘటిత రంగంలోని సుమారు 13.5 లక్షల మందికి ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని కెసిఆర్ కల్పించారని కెటిఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మార్పు మార్పు అంటూ జరిగిన మోసం ఎలా ఉంటుందో రెండు సంవత్సరాల్లో ప్రజలకు అర్దమైందన్నారు. రైతులు, యువత, మహిళలు సహ అందరినీ 420 హామీలు ఇచ్చి మోసం చేశారని మండి పడ్డారు. రైతు రుణమాఫీ విషయంలో అబద్దాలు చెబుతూ దేవుండ్లపై అబద్దపు ఒట్లు పెడుతూ మోసం చేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హాయంలో మంచిగా దర్జాగా బతికిన ఆటో డ్రైవర్ మష్రత్ అలీ నేడు రాహుల్ గాందీ ఇచ్చిన హామీల వలన రెండు ఆటోలు అమ్ముకుని కిరాయి ఆటో నడుపుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నెలకు వెయ్యి చొప్పున ఆటో డ్రైవర్లకు ఇవ్వాల్సిన మొత్తాన్ని రెండేడ్లలో లెక్క కడితే రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లందరికి కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల అప్పు పడి ఉందని చెప్పారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రెండేడ్లలో వేల బాకీ ఉన్నారని వారికి భీమా సౌకర్యం కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అది కూడ ఊడగొట్టిందన్నారు. రాష్ట్రంలో 162 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలని తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా డిసిఏ విస్తృత తనిఖీలు

### 180 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**యువతను వ్యసనంగా మార్చే ఔషధాలు, గర్భస్రావ కిట్లు, యాంటీబయాటిక్ మందుల అమ్మకాలపై కట్టడి చేయడం లక్ష్యంగా తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో 180 రిటైల్ మెడికల్ షాపుల్లో పెద్ద ఎత్తున నిబంధనలను ఉల్లంఘనలు గుర్తించారు. షెడ్యూల్‌హెచ్, షెడ్యూల్‌హెచ్1 కింద వచ్చే ప్రిస్క్రిప్షన్ ఔషధాల విక్రయ రికార్డులను అధికారులు పరిశీలించారు. రిజిస్టర్డ్ వైద్యులు ఇచ్చిన చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మాత్రమే ఈ మందులు విక్రయించాల్సి ఉండగా ప్రిస్క్రిప్షన్ రిజిస్టర్ల నిర్వహణ, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణ లేకుండానే ఔషధాలు విక్రయిస్తున్నట్లుగా గుర్తించారు. గడువు ముగిసిన మందులు, సరిగా నిల్వ చేయని ఔషధాలు లాంటి అంశాలు బయటపడ్డాయి. ఈ ఉల్లంఘనల ఆధారంగా 180 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షహనవాజ్ ఖాసిమ్ తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ యాక్ట్, 1940 మరియు సంబంధిత నియమాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

# విద్యుత్ కొరత రాష్ట్రాలకు సాయం

### ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానంపై దృష్టి

### హై ప్రైస్ డే సర్‌ప్లస్ పోర్టల్ ఏర్పాటు

### కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ చర్యలు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు మరింత త్వరితగతిన సహాయం చేసేందుకు కేంద్రం విస్తృత చర్యలు చేపట్టనుంది. ఇందులో భాగంగా విద్యుత్ డిమాండ్ పెరిగి వాటిని అధికమించేందుకు కొనుగోలుకు సహాయం చేసేందుకు జాతీయ స్థాయి ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానాన్ని సరళీకృతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ దృష్టిసారించింది. ఈ విషయమై హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్ (పియుఎస్‌హెచ్‌పి)లో కొనుగోలుదారులు (విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు)), అమ్మకం దారులకు (విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కో))కు విస్తృత భాగస్వామ్యం కల్పించడానికి, వాటికి ప్రోత్సాహకాలను అందించడానికి అవసరమైన సూచనలు అందించాల్సిందిగా నేషనల్ పవర్ కమిటీ (ఎన్‌పిసి) మిగులు విద్యుత్ పోర్టల్ ఏర్పాటు చేస్తోంది. ఈ విషయమై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖలోని సీనియర్ సెక్రటరీ ఒకరు వెల్లడించారు. విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు విద్యుత్‌ను కొనుగోలు చేయడంలో సహాయ పడేందుకు ఈ పోర్టల్ జాతీయ స్థాయి ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానాన్ని ఇప్పటికే కేంద్రం రాష్ట్రాలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ టారిఫ్‌లు సంబంధిత కమిషన్లతో నిర్ణయించడంతో పాటు, నియంత్రించబడతాయి. సాధారణంగా విద్యుత్ సంక్షోభం ఏప్రిల్, మే, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వివిధ రాష్ట్రాల్లో ఎర్పడటం సర్వసాధారణంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో నేషనల్ పవర్ కమిటీ రాష్ట్రాల విద్యుత్ డిస్కంలు, ఉత్పత్తి సంస్థలకు ముఖ్యంగా రిజర్వ్ షట్ డౌన్ (ఆర్‌ఎస్‌డి) కింద ఉన్న యూనిట్లకు ప్రోత్సాహకాలను అందించే విషయంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్‌ను మెరుగు పరచడానికి ప్రాంతీయ విద్యుత్ కమిటీలు (ఆర్‌పిసిలు) సూచనలను అందించడం ద్వారా మరింత సేవలను అందించేందుకు నిర్ణయించింది.

ఈ విధానంలో మెరుగైన, సరళీ కృత విధానాలతో రాష్ట్రాలకు మరింత విస్తృత సేవలను అందించ వచ్చని భావిస్తోంది. కాగా హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్‌ను గత ఏడాది మార్చిలో ప్రారంభించింది. ఏప్రిల్ నెల 3వ తేదీ నుండి రాష్ట్రాలకు విద్యుత్ లావాదేవీలను నిర్వహించడం మొదలుపెట్టింది. ఈ విధానాన్ని ఇప్పటికే దేశంలోని 17 రాష్ట్రాలు వినియోగించుకుంటున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంత వరకూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 14 వినతులను పరిష్కరించి కొత్త లబ్దిదారులైన రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు మళ్లీ కరెంటును కేటాయించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) చైర్మన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతానికి చెందిన రాష్ట్రాల నుండి భాగస్వామ్యం లేకపోవడం, అందుబాటులో ఉన్న మిగులు విద్యుత్‌ను పొందేందుకు పరిమితం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ఈస్టర్న్ రీజియన్ పవర్ కమిటీ (ఈఆర్‌పిసి), నార్తర్న్ రీజియన్ పవర్ కమిటీ (ఎన్నార్‌పిసి) పోర్టల్‌ను ఉపయోగించుకునేలా రాష్ట్రాలను ప్రోత్సహించవచ్చని ప్యానల్ నిర్ణయించింది. పోర్టల్‌లో రాష్ట్రాల భాగస్వామ్యంపై ఎన్నార్‌పిసి చైర్‌పర్సన్ మాట్లాడుతూ పిపిఎ పరిమితుల కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్‌లో కరెంటు కొనుగోలు విషయంలో వెనుకడుగు వేస్తున్నాయన్నారు. గత సంవత్సరంలో హర్యానా తదితర రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు లాభాలాను ఆర్జించడం ప్రారంభించాయని తెలిపారు. అంతేకాకుండా బహిరంగ మార్కెట్ నుండి విద్యుత్‌ను కొనుగోలు చేయడం ప్రారంభించాయని వివరించారు.

# టెట్ సమస్య పరిష్కారానికి జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం

### ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇవ్వాలని, అందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం నిర్వహించాలని అఖిల భారత స్థాయిలో ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. బుధవారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్ నందు ఎస్టీఎఫ్ఐ అధ్యక్షుడు సిఎన్ భార్తి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎనిమిది జాతీయ ఉపాధ్యాయ సంఘాల నుండి 15 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన 15 సంవత్సరాల తర్వాత అంతకు ముందు నియామకమైన ఉపాధ్యాయులు కూడా రెండేళ్ళలో టెట్ పాస్ కావాలని సెప్టెంబర్ 1న సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకరమని, కేంద్ర ప్రభుత్వం, ఎన్సీటిఈ సుప్రీంకోర్టుకు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో చావ రవి, మహవీర్ సింగ్ సిహాగ్, ప్రభు సింగ్ (ఎస్టీఎఫ్ఐ), కత్తి నరసింహారెడ్డి (ఎఐఎస్టీఎఫ్), బసవరాజ్ గురికార్, ఉమాశంకర్ సింగ్ (ఎఐపిటిఎఫ్), సుధాకర్ సావంత్, రామమూర్తి స్వామి (ఎఐఎఫ్ఇటిఒ), మధుప్రసాద్(ఎఐఎఫ్ఆర్టిఈ), శారదా దీక్షిత్ (ఎఐఎస్ఈసి), సుభాష్ లాంబ (ఎఐఎస్జిఇఎఫ్), నందితా నారాయణ్ (జెఎఫ్ఎంఈ) తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఇన్నోవేటివ్ క్యాపిటల్‌గా హైదరాబాద్

### ఫ్యూచర్‌సిటీ సెషన్‌లో హీరో రానా దగ్గుబాటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:**హైదరాబాద్ ప్రపంచ సృజనాత్మక రాజధానిగా ఎదుగుతోందని,ఫిల్మ్, యానిమేషన్, గేమింగ్ రంగాల్లో దూసుకుపోతోందని ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన యూత్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ అనే అంశంలో జరిగిన సెషన్ లో ఆయన ప్రసంగించారు. యువత గొప్పగొప్ప కలలు కనాలని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఈ సెషన్స్ తర్వాత పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వెల్ బీయింగ్ సెషన్లో సైకాలజిస్ట్, వ్యవస్థాపకురాలు డాక్టర్ గీత చల్లా ప్రసంగించారు. తెలంగాణ యువత సామర్థ్యాన్ని ఆవిష్కరించడం, భారత్ ఫ్యూచర్ సిటీ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రైజింగ్ అనే అంశంపైన జరిగిన సెషన్లో వీ హబ్ డైరెక్టర్లు సీతా పల్లాచొల్ల, అన్నీ విజయ, ఐఎస్బీ నుంచి ప్రసన్న తంత్రి, రానా ప్రసంగించారు.

# రాజకీయ స్వలాభం కోసమే జిహెచ్‌ఎంసీ విస్తరణ: రాంచందర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:** జిహెచ్‌ఎంసీ విస్తరణ వెనుక నిజమైన ఉద్దేశం ప్రజా ప్రయోజనం కాదు రాజకీయ స్వలాభం, మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమేనని తెలుస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్,రామచందర్‌రావు ఆరోపించారు. బుధవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోంది.కానీ నిజానికిఇప్పటికే జీహెచ్‌ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవు. సీవరేజ్ సిస్టమ్ లేదు. మౌలిక వసతులు సరిగ్గాలేవు అని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకముందే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయం. ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా కన్వర్ట్ చేయాలనుకోవడం మరో పెద్ద అన్యాయం. దీనిపై బిజెపి ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశారు.కొత్తగా ప్రతిపాదించిన 300 వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉంది. విస్తరణను మూడు భాగాలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా లైనప్ చేస్తూ రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది.

హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జిహెచ్ ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విస్తరణతో జీహెచ్‌ఎంసీ విస్తీర్ణం దాదాపు 2,000 చదరపు కిలోమీటర్లకు పెరిగి, మొత్తం 300 వార్డులుగా పునర్విభజన జరుగుతుంది.

# ఎపికి చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు దక్కాయి. మంగళవారం, విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2023, 2024కు గానూ జాతీయ హస్తకళల అవార్డులను ప్రదానం చేశారు. 2023కు గానూ శిల్ప గురు అవార్డును డి.శివమ్మ అందుకున్నారు. ఈమె శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన వారు. తోలుపై రామాయణం, మహాభారతం, శ్రీకృష్ణ లీలలను ఆమె అద్భుతంగా చిత్రీకరించారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆమెను అవార్డుకు ఎంపిక చేసింది. ఏటికొప్పాక బొమ్మల తయారీలో ప్రావీణ్యం ఉన్న గోర్సా సంతోశ్ 2024కు గానూ జాతీయ అవార్డును అందుకున్నారు. సంతోశ్ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందినవారు. కలంకారి చేతి పెయింటింగ్‌లో విశేష కృషి చేసిన పి.విజయలక్ష్మి 2023కు గానూ జాతీయ హస్తకళ అవార్డును అందుకున్నారు. ఈమె నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం కుప్పం గ్రామానికి చెందినవారు.

# అంధబాలుడు 220కిలో మీటర్ల స్కేటింగ్

న- గిన్నెస్‌బుక్ రికార్డు కోసం పరుగులు

న- 20వేలు నగదు బహుమతి ఇస్తూ సత్కరించిన



**శ్రీకాళహస్తి(ఏర్పేడు), డిసెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని ఏర్పేడు మండలం కందాడకు చెందిన హార్షవర్ధన్ స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డు సాధించటానికి, గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించుటకు ప్రయత్నం ప్రారంభించారు. అంధ బాలుడు సుమారు 220 కిలో మీటర్ల దూరం జాతీయ రహదారిపై స్కేటింగ్ చేయటం ను అభినందిస్తూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రూ.20వేలు నగదు బహుమతి అందిస్తూ అభినందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం లోని ఓ మారుమూల గ్రామం కందాడ. ఈ గ్రామానికి చెందిన హార్షవర్ధన్ తల్లి దండ్రులు సామాన్య కుటుంబీకులు వారి కుమారుడు హార్షవర్ధన్ అంధబాలుడు. పుట్టుకతోనే అంధత్వం వచ్చింది. పదేళ్ళ హార్షవర్ధన్ స్కేటింగ్‌లో రాణించారు. హార్షవర్ధన్ ఉత్తర ఆంధ్ర-కర్నాటకలోని సంగిలి నుంచి శ్రీకాళహస్తి వరకు సుమారు 220 కిలో మీటర్ల ప్రయాణం లక్ష్యంగా సాగారు. బాలుని వెంట అంబులెన్స్, పోలీసు సిబ్బంది వెంటరాగా ఎలాంటి ఒడుదుదుకులు లేకుండా ఆ చిన్నారి ప్రయాణం సాగింది. మారుమూల గ్రామంలో జన్మించిన అంధబాలుడు పట్టుదల ఉంటే సాధించలేదనిది ఏదీ లేదని తన మనో నేత్ర బలంతో లక్ష్యసాధన సాగించారు.


ఆతని ప్రయాణం శ్రీకాళహస్తికి చేరుకోగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలకారు. ఓ అంధబాలుని సాహసాన్ని ప్రశం సించారు. అంతేకాక తన నియోజకవర్గంలో ఓ అంధబాలుడు ఇంతటి సాహసం చేయటం తనకు గర్వకారణమని అభినందించారు. చిన్నారి ప్రతిభను యువ విద్యాశాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళి ఆదుకొనుటకు ప్రయత్నిస్తానని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: హోంమంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత అన్నారు. మంగళవారం సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి అనిత భరోసానిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులందరికి తాము రక్షణగా ఉంటామన్నారు., ఈ అంశంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళి తగిన పరిష్కారం చేస్తామన్నారు.

# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం: సీఎం చంద్రబాబు



**అప్పులు రీషెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది**
**యేడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది**
**కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి యూసీలు ఇవ్వండి..**

**విజయవాడ డిసెంబర్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీషెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిర్లక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పోరేషన్ల వివిధ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈ మేరకు ఆదా అయింది. హెచ్‌ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజా ధనం వృధా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్ తో పాటు ఆఫీసర్ల వ్యవహారశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పని చేస్తుందని ప్రజలే చెప్పే స్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది."అని సీఎం అన్నారు. ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాల వల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసుల విషయంలో ప్రణాళికలు చేయండి. ఇ ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి."అని సీఎం స్పష్టం చేశారు. డిసెంబర్ నెలాఖరులోగా ఖర్చు పెట్టాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ఇప్పటికీ ఖర్చు పెట్టకుండా వివిధ శాఖలు జాప్యం చేస్తున్నాయి. ఇవి సుమారుగా రూ. 1171 కోట్లు ఉంటాయి. ఈ నిధులను డిసెంబరు 20 లోగా ఖర్చు చేయాలి. వాటికి యుటిలైజేషన్ సర్టిఫికెట్లనూ కేంద్రానికి పంపాలి. ఈ ఏడాది మరిన్ని ప్రాజెక్టుల ద్వారా అదనపు నిధులు వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది. కేంద్రం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా తక్షణం సద్వినియోగం చేసుకోవాల్సిందే. మంత్రులు ఈ విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. ఈ మేరకు వారి వారి కార్యదర్శుల్ని గైడ్ చేయాలి. ఫైనాన్స్ విభాగం, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్లు ఈ అంశంలో బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలు చేసిన ఖర్చులపై కూడా విశ్లేషణ చేసి వారిని బాధ్యులను చేస్తాం. కేంద్ర ప్రాయోజిత పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖలూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. 2026 మార్చి నాటికల్లా ప్రతీ విభాగం ఆడిట్ పరిధిలోకి రావాలి. ప్రభుత్వ శాఖలు చేసిన వ్యయాన్ని కాగ్‌కు పూర్తిస్థాయిలో వివరించండి. అప్పుడే పారదర్శకంగా నివేదిక ఉంటుంది. తద్వారా క్రెడిబిలిటీ వస్తుంది. రోజుల తరబడి మంత్రుల వద్ద ఫైళ్లు ఉండేందుకు వీల్లేదు.

# రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల డ్రగ్స్ కార్యాలయాలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ,డ్రగ్స్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 11 కొత్త డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన కార్యాలయాలను మంగళగిరి ఏపీఐఐసీ ప్రాంగణం వేదికగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.11 కోట్ల వ్యయంతో ఈ ఆధునిక భవనాలను నిర్మించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నాణ్యత లేని, కల్తీ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈ కొత్త కార్యాలయాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మాదకద్రవ్యాల నియంత్రణ కోసం'ఈగల్' వంటి ప్రత్యేక బలగాలు ఏర్పాటు కాగా, డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాల విస్తరణ ద్వారా ఔషధ రంగంలో పర్యవేక్షణ మరింత పటిష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ...ఇప్పటి వరకు అద్దె గదుల్లో డ్రగ్స్ కార్యాలయాలు ఉండేవి. ఆ ఇబ్బందులు తప్పాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4వేల డ్రగ్ శాంపిల్స్ సేకరిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త ల్యాబుల ఏర్పాటుతో ఏటా 3వేల శాంపిల్స్ అదనంగా సేకరణ జరుగుతుందన్నారు. లక్ష్యానికి ఇంకా 9వేల శాంపిల్స్ పరీక్షలు చేయవచ్చని తెలియచేశారు. కల్తీ మందులు, కాలం చెల్లిన మందులు, నిరోధానికి ఔషధ ప్రయోగశాలలు ఉపయోగపడతా యన్నారు. కల్తీ, నాణ్యతలేని మందులు చలామణిలో ఉండరాదనేది ప్రభుత్వం లక్ష్యంగా పేర్కొన్నారు. సిబ్బంది కొరత ఉందని, రెగ్యులర్ పోస్టులను ఏపీఎస్‌ఎస్సీ ద్వారా కాకుండా వేగంగా భర్తీ చేయడానికి మెడికల్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు. కేంద్రప్రభుత్వం 20 వేల జన ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాలం చెల్లిన మందులు, నిషేధిత మందులు మార్కెట్ లోకి వస్తున్నాయన్నారు. వీటిపై నిఘా పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 152 మందుల దుకాణాలను ఇటీవల తనిఖీలు చేస్తే 148 దుకాణాలకు సరైన అనుమతులు లేవని వెల్లడించారు. భవిష్యత్తులో అలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగులు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం ప్రాథమిక భాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి మండలానికి ఒక జన ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని ప్రకటించారు. ఈ 11 నూతన కార్యాలయాలు అందుబాటులోకి రావడంతో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తన పరిధిని విస్తరించుకోవడానికి ఆస్కారం ఏర్పడింది. తనిఖీలను వేగవంతం చేయడం, ఔషధ లైసెన్సుల జారీ, రెన్యువల్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వికేంద్రీకృతం చేయడానికి అవకాశం లభించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని ఫార్మసీలు, ఔషధ తయారీ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఈ కార్యాలయాలు స్థానిక స్థాయిలో కీలక కేంద్రాలుగా పని చేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కల్తీ ఔషధాల బెడదను నివారించడంలో లైసెన్స్ లేని మందుల అమ్మకాలను అరికట్టడంలో ఇవి క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యాలయాల ద్వారా మందుల నాణ్యత పరీక్షల కోసం నమూనాలు సేకరించడం, వాటి విశ్లేషణలు వేగవంతం చేయడం వంటి పనులు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుంది.



# గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరిస్తాం :మంత్రి నిమ్మల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతోపాటు ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గోదావరి డెల్టాలో ముంపు నివారణకు అవసరమైన లైడార్ సర్వేకు రూ.13.4 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. డిసెంబర్ నెలకు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్యపై లాకులు, గేట్లు మరమ్మతులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో డెల్టా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆధునీకరణ పనులు నిలిపేయడంతో సమస్య మరింత జఠిలమైందన్నారు. పూడికతీత చేయకపోవడంతో పొలాలన్నీ ముంపునకు గురై ధాన్యాగారంగా ఉండాల్సిన గోదావరి మొదటి పంట వేసుకోలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. దీనిపై లైడార్ సర్వే నిర్వహించి సమగ్ర అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే ధవళేశ్వరం గేట్లు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రూ.150 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సిలు నరసింహామూర్తి పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుంది : డిసిఎం పవన్

**విజయవాడ.డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుందని, ధర్మం , రాజ్యాంగం ఒకే దిశలో మార్గదర్శకాలుగా పనిచేస్తాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా, హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెజారిటీ పేరిట హిందువులు వివక్షకు గురవుతున్నారని అన్నారు. హిందువులు మెజారిటీ అనేది ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా వారు విడిపోయి ఉన్నారు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ రక్షణ దేశంలోని ప్రతి హిందువుని బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం మురుగన్ ఆలయంలో దీపావళి దీపోత్సవ కార్యక్రమానికి మద్రాస్ హైకోర్టులో విజయం సాధించినా, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. హిందువులు తమ విశ్వాసాలు, ఆచారాలు పాటించడానికి కోర్టులు వెళ్లాల్సి పడటం దుర్భరం అన్నారు. సనాతన ధర్మ రక్ష బోర్డు ఏర్పాటును ఆయన ప్రతిపాదించారు. భక్తులు తమ ఆలయాలు, మతపరమైన కార్యక్రమాలను స్వయంగా నిర్వహించుకునేలా ఈ బోర్డు ఏర్పడాలి. కోర్టు విజయాలతో సరిపోదు, ఆచారాలు కాపాడాలి అని తెలిపారు.

# గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకం

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకమయ్యారు,. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. తాము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

# రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి శ్రీకాంత్ అరెస్ట్

**విజయవాడ,డిసెంబరు 10 ప్రభాతవార్తప్రతినిధి:** మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో విజయవాడ పటమట పోలీసులు ఏపీ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి వై.శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశారు. శ్రీకాంత్‌పై చర్యలు తీసుకోవాలని కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి కోడాలి పిచ్చేశ్వరరావు(కెపి) చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యను తీసుకున్నారు. కబడ్డీలో రాణించాలనితమ ఆశలపై వై.శ్రీకాంత్ నీళ్ళు చల్లారని జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారులు ఇటీవల ఆరోపించారు. గత మూడేళ్ళుగా ఎంత మంది అధికారులకు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగలేదని అన్నారు. శ్రీకాంత్‌కు మున్సిపల్ కమీషనర్, శాప్ ఉన్నతాధికారులు, నగర పోలీసు అధికారులు, ఓ ఎంఎల్‌సి అండదండలు ఉన్నట్లు వారు ఇటీవల ఆరోపించారు. ఈ మేరకు గత నెల వారు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నిరసనకు దిగారు. కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పనిచేసిన శ్రీకాంత్ అవినీతితో పాటు అసోసియేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని వారు ఆరోపణలు గుప్పించారు. అతడిని అసోసియేషన్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మాజీ కార్యదర్శి కబడ్డీ సంఘం కేపీ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# కూటమి పాలనలో ఎన్నో విజయాలు సాధించాం

**రూ. 1.54 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు: మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడు(ముసునూరు)ప్రభాత వార్త:** నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సి, సి, రోడ్లు, యాదవులు కమ్యూనిటీ, హాల్ , మరియు గుల్లపూడి గ్రామంలో సి, సి, రోడ్లు, శంకుస్థాపన చేసి విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. సుమారు.43.లక్షల తో సి, సి రోడ్లు శంకుస్థాపన మరియు యాదవులు కమ్యూనిటీ హాల్ రూ.20 లక్షల తో శంకుస్థాపన గుళ్లపాడు గ్రామములో జల్జీవన్ మిషన్ రూ.59లక్షల సుమారు, ,రూ.32లక్షల.సి, సి, రోడ్లు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శ్రీకారం చుట్టారు. గ్రామంలో అనంతరం ప్రజల తో మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం లో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్సుగా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ 15 లకే మూడు పూటలూ కడుపునిండా భోజనం పెట్టి నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం అమలు చేసి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ 15వేల రూపాయలు



చొప్పున అందిస్తున్నామని అన్నారు. డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను నియమించామని అన్నారు. అన్నదాత సుఖీభవ రూ.20 వేలు, రైతన్నా మీకోసం ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో మెలుకవలు తెలియజేయడం. పింఛన్లు రూ.4 వేలు పెంపు. మహిళలకు ఉచిత బసు. వికలాంగులకు రూ .6 వేలు, బెడ్ రెస్ట్ పేసెంట్లకు రూ.15వేలు, డయాలసిస్ పేసెంట్లకు రూ.10 వేలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. బహుళ జాతి సంస్థల రాకతో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా సుమారు. నిరుద్యోగ యువతకు సుమారు.7 లక్షల ఉద్యోగ కల్పన దేశంలోనే నెంబర్ 1 నిలిసిన కూటమి ప్రభుత్వం అన్నారు. 3లక్షల ఇళ్ల నిర్మాణం. ఉచిత దీపం పథకం.

## స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు : రాష్ట్ర ఆరోగ్యశాఖ

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోజురోజుకూ స్క్రబ్ కేసులు, వాటి వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 1566 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ తెలిపింది. ప్రతి సంవత్సరం శీతాకాంలో ఈ బాక్టీరియా వసుందని, ఇది వెంటనే ప్రాణాంతకం కాదని, స్కబ్ టైఫస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనిపై అంతర్జాతీయ నిపుణులతో చర్చించామని, బాక్టీరియా వల్లే మరణాలు సంభవిస్తున్నాయనేందుకు ప్రూఫ్ లేదని తెలిపింది. ఈ మరణాలకు అనేక కారణాలున్నాయని తెలిపింది. ఎవరైనా రే జ్వరం వస్తే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్ళాలని, పేడ పురుగు వల్ల ఈ వైరస్ వస్తున్నందువల్ల. గ్రామాల్లో ప్రజలు .జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డాక్టర్‌లు సూచించిన యాంటీ బయాటిక్స్ వాడాలని తెలిపింది. కాగా...గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైపస్ లక్షణాలతో నలుగురు చనిపోయినట్లు ఆస్పత్రి సూపరిండెంటెంట్ తెలిపారు.

# పార్టీకి తెలియకుండా ప్రకటనలు ఇవ్వకండి : జనసేన

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నాయకులకు జనసేన పార్టీ కీలక అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సంచలన ప్రకటన విడుదల చేసింది. జనసేన పార్టీ నాయకులకు విజ్ఞప్తి అంటూ పలు సూచనలు పాటించాలని తెలిపింది. వివిధ రాజకీయ, సామాజిక అంశాలపై పార్టీ నాయకుడు హోదాలో స్పందించే సమయంలో ఖచ్చితంగా కింది సూచనలు పాటించాలని పిలుపునిచ్చింది.. మెడలో తప్పనిసరిగా పార్టీ కండువా ఉండాలి. కార్యాలయం లేదా ఇంటి నుంచి వీడియో రికార్డు చేసేటప్పుడు వెనుక భాగంలో పార్టీ లోగో, పార్టీ ఎన్నికల గుర్తు, అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఫొటోతో కూడిన ప్లెక్సీ ఉండాలి,..మాట్లాడే భాష అదుపులో ఉండాలి. ఎటువంటి అసభ్య పదజాలం, బాడీ షేమింగ్ లేకుండా సద్విమర్శ చేస్తూ, పార్టీ గౌరవానికి భంగం కల్గకుండా మాట్లాడాలి. ఈ సూచనలు పాటించని ఎడల మీ వ్యాఖ్యలకు పార్టీ భాధ్యత తీసుకోదు అనే విషయాన్ని గమనించగలరు.

# జంతు సంరక్షకురాలిగా అంతర్జాతీయ గుర్తింపు




ఆమెకేమో చదువుకోవాలని కోరిక.. కానీ సొంతూళ్లో హైస్కూల్ లేదు. అయినా చదువు ఆపలేదు. జంతువుల గురించి తెలుసుకోవడం ఎంతో ఇష్టం. అక్కడా ఆంక్షలే. ఈ సవాళ్లను అధిగమించి జంతు సంరక్షకురాలిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు ప్రేమ్ కన్వర్ శక్తావత్. రాజస్థాన్, కోటాలోని అటవీశాఖలో అసిస్టెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు ప్రేమ్ కన్వర్.

తన బాల్యాన్ని మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలోని జమునియా రావు గ్రామంలో గడిపారు. ఊరి బడిలో ఎనిమిదో తరగతి వరకు మాత్రమే ఉంది. పై చదువుల కోసం బయటకు వెళ్లడానికి ఇంట్లో అనుమతించలేదు. దాంతో ప్రైవేటుగానే, పన్నెండో తరగతి పూర్తి చేశారు. మొదటి నుంచీ అడవుల గురించి ఆసక్తిచూపేవారు ప్రేమ్. పుస్తకాల్లో చదివినవి ప్రత్యక్షంగా చూడాలని అనుకునేవారట కానీ చిన్నప్పుడు ఇంట్లో అనుమతించేవారు కాదు. కొన్నాళ్లకు వీళ్ల కుటుంబం రాజస్థాన్‌లోని చిత్తోడ్‌గఢ్‌కు మారింది. అక్కడే డిగ్రీ కళాశాలలో చేరారు. ఈ సమయంలో, అటవీశాఖలో ఉద్యోగానికి ఎంపికై.. 2011 భైన్స్‌రోర్‌గఢ్‌లో ఫారెస్ట్ గార్డ్‌గా బాధ్యతలు తీసుకున్నారు.

**విదేశాల్లో శిక్షణ ...** భైన్స్‌రోర్‌గఢ్ అభయారణ్యంలో పనిచేస్తున్నప్పుడు మొసళ్లు సహా అనేక ప్రమాదకరమైన జంతువులను రక్షించారు ప్రేమ్. మొసళ్ల రెస్క్యూ టీమ్‌లో ఏకైక మహిళ ఈమె. అయినా అద్భుతమైన ధైర్యాన్ని చూపేవారు. ఈ శాఖకు మొదట్లో సరైన వనరులు లేవు. తాత్కాలిక పద్ధతులను ఉపయోగించి రెస్క్యూలు నిర్వహించేవాళ్లం. మాతోపాటు అడవి జంతువులూ గాయపడేవి. కానీ ఇప్పుడు వనరులు అందుబాటులో ఉండటంతో, రక్షణ చర్యలు సులభమయంగా సమావేశానికి హాజరై తన అనుభవాలను పంచుకున్నారీమె. 2024లో ఆస్ట్రేలియాలోని డార్విన్ ప్రభుత్వం ప్రేమ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించింది. అక్కడ సముద్రం నుంచి ఉప్పునీటి మొసళ్లను రక్షించడం నేర్చుకున్నారు. కోటాలో అటవీశాఖ నిర్మించిన బోను సహాయంతో మొసళ్లను పట్టుకోవడానికి ఆమె ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఏడేళ్లపాటు మొసళ్ల ప్రవర్తన, ఆవాసాలు, అలవాట్లు, కుటుంబంపై దృష్టి సారించి, వాటిని అధ్యయనం చేసి వాటిపై ఒక నివేదికనూ ఇచ్చారు ప్రేమ్. అడవి జంతువుల ఉనికికి సంబంధించిన పాదముద్రలు, గుహలు, గీతలు.. తదితర గుర్తులపైనా అధ్యయనం చేశారు. తన సేవలకుగానూ 2020లో 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' నుంచి 'వైల్డ్‌లైఫ్ ఫ్రెండ్', 2023లో జరిగిన ఆసియా రేంజర్ కాంగ్రెస్‌లో 'వన దుర్గ' అవార్డులను అందుకున్నారు. వృత్తిలో భాగంగా ఇప్పటివరకూ మొసళ్లతో సహా 500కు పైగా జంతువులను రక్షించారు ప్రేమ్. దీపాలీ అతుల్ దేవ్కర్ రాసి 'రేంజర్స్: విమెన్ రీషేపింగ్ ది కన్జర్వేషన్' పుస్తకంలో చోటు దక్కించుకున్నారు. ◻


# నిద్రలేమి వల్లే చదువులో వెనుకబాటు !

వ్యధ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా అమ్మాయి ఉదయం నాలుగు గంటలకు నిద్ర లేచి చదవడానికి బద్ధగిస్తోంది. మంచి ర్యాంకు సాధించి మెడిసిన్ లో సీటు సంపాదించాలన్న లక్ష్యంతో పేరున్న కాలేజీలో చదువుతోంది. అయితే అక్కడి హాస్టల్లో ఉదయం లేవడం లేదని వార్డెన్ చెప్పడంతో ఇంటికి తీసుకుని వచ్చాము. కాలేజీ మా ఊరిలోనే కాబట్టి మేమే శ్రద్ధ తీసుకుని ఇంటిలో చదివిస్తున్నాము. రోజు రాత్రి 11 గంటల వరకు చదివి పడుకుంటుంది. అయితే ఉదయం నాలుగింటికి లేవడానికి బద్ధకిస్తోంది. బలవంతంగా లేపి టీ ఇచ్చి చదివిస్తున్నాము. అయితే రోజంతా తల నొప్పి వస్తోందని అంటోంది. వారంలో ఒకటి రెండు సార్లు కళ్ళు తిరిగి వంతులు అవుతున్నాయి. ఉదయం బ్రహ్మ ముహూర్తంలో చదివితే బాగా గుర్తుంటుందని చెప్పినా వినకుండా మరొక గంట నిద్ర పోతాను అంటోంది. క్లాసులో నిద్ర వస్తుందని ఉదయం, మధ్యాహ్నం తినడం తగ్గించి వేసింది.గత మూడు నెలల్లో ఐదు కిలోల బరువు తగ్గింది. ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు ఉంది. ఇప్పుడు 45 కిలోల బరువు ఉంది. ఇంతకు ముందు ఉన్న చురుకుదనం కనిపించడం లేదు. రాత్రి చదివిన విషయాలు కూడా కొన్నింటిని పరీక్షల్లో మరచి పోతున్నది. ఈ నేపద్యంలో ఆమెను మార్చి బాగా చదివించే మార్గం చెప్పండి. **- ఒక సోదరి విశాఖపట్నం**



**జవాబు :** అమ్మా, అమ్మాయిని మార్చడం కాదు ముందు మీరు మారండి. బ్రహ్మ ముహూర్తం పేరుతో ఆమెను నిద్రలేమి, ఒత్తిడి, ఆహార లేమికి గురి చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంది. ఆమె శారీరక సమస్యలు హెచ్చరికగా భావించండి. తల నొప్పి, వాంతులు, క్లాసులో నిద్రపోవడం లాంటివి నిద్రలేమి, ఒత్తిడి వల్ల అని గమనించండి. ఆహారం తగ్గించడం వల్ల ఆమె శరీరం బలహీనంగా మారింది. బరువు తగ్గి బాడీమాస్ ఇండెక్స్ బార్డర్ లైన్‌కి వచ్చింది. ఇది ఇంకా తగ్గితే హార్మోన్ల అసమతుల్యత తలెత్తే ప్రమాదం ఉంది. మెడికల్ ఎంట్రన్స్ చదువుతున్న పిల్లలకి ఏడు ఎనిమిది గంటలు నిద్ర తప్పనిసరి. నిజానికి నిద్ర ఏకాగ్రత, జ్ఞాపకశక్తికి ఔషధం లాంటిది. నిద్రలేమి వల్ల మానసిక, శారీరక సమస్యలు వస్తాయి. రాత్రి 11కి పడుకుంటే ఉదయం ఆరు గంటలకు లేవడం అత్యుత్తమం. నాలుగుకు లేవాలి అంటే రాత్రి ఎనిమిది లేదా తొమ్మిదికి పడుకోనివ్వండి. ఎప్పుడు లేచామన్నది ముఖ్యం కాదు. నిద్ర లేచినప్పుడు ప్రశాంతంగా, ఉత్సాహంగా ఉన్నప్పుడే చదివింది బుర్రకు ఎక్కుతుంది. కాబట్టి విద్య, మానసిక నిపుణులు, డాక్టర్ సలహాలు తీసుకుని జాగ్రత్తగా చదివించండి. మూడు నాలుగు వారాలలో ఆరోగ్యం బాగుపడుతుంది. చదువులో రాణిస్తుంది. ◻



# ఉన్నది చాలును..

ఒకసారి బొంబాయి నుండి మే, 1917లో కాకా సాహెబ్ దీక్షిత్, తన భార్య షిరిడీలోని సాయి సన్నిధికి వెళుతు న్నారని తెలుసుకున్న సాయి శరణానంద రైల్వేస్టేషన్‌కు వెళ్లి వారి ద్వారా సాయికి పూల మాల, పండ్లు, కొంత దక్షిణ పంపదలచి తన బావతో స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన మనసంతా ఆధ్యాత్మిక విషయాలతోనే నిండిపోయింది. తానే స్వయంగా వెళ్లి, సాయిబాబాకు సమర్పిస్తే బాగుండును అనిపించింది. సాయిబాబాకు అర్పించిన వెంటనే తిరిగి రావచ్చనే ఆలోచనతో, వారితో షిరిడీకి బయలు దేరాడు. కాని, ఆయన చాల రోజులు సాయి సన్నిధిలో ఉండిపోయాడు. ఇక బయలుదేరదామనే సంకల్పం సాయి భక్తులు చేసుకోలేరు. నిర్ణయించేది సాయియే. ఆయన అలా షిరిడీలో 21 రోజులు ఉన్నాడు. ఆ సమయంలో అనేక అమూల్య అనుభవాలను సాయి కలిగించారు సాయి శరణానందకు. అందులో ఒక అనుభవం: ఒకసారి సాయి శరనానంద శనగపప్పు, మసాలా, కొబ్బరి మొదలైన వాటితో చేసిన పచ్చడి తిన్నారు. అది చాలా కారంగా ఉంది. అందువలన ఆయన శరీరంలో వికారం కలిగి, అది వమనం ద్వారా బయటకు వెళ్లిపోయింది. మరునాడు సాయి దర్శనానికి వెళ్ళగా ఏ వస్తువు మన వాటాలో లేదో, దాన్ని తింటే ఇలాగే తెరలు, తెరలుగా బయటకు వస్తుంది అన్నారు సాయి. మనది ఏదో మన వద్దనే ఉంటుంది. మనది కానిది మన నుంచి దూరంగా వెళ్లిపోతుంది. ఇది ఆహారానికే పరిమితం కాదు. అన్నిటికి వర్తించే సూత్రం. ఈ సూత్రం గ్రహిస్తే, ఉన్నది పోతుందే మోనన్న భయము, అనుకున్నది రాదేమో అనే ఆందోళన కలుగవు. దీనినే సాయి శ్యామారావ్ జయకర్‌కు కూడా తెలిపారు అనుభవం ద్వారా. ఒకసారి జయకర్ ఒక మహమ్మదీయ స్త్రీకి నాలుగు వేల రూపాయ లిచ్చాడు అప్పుగా, ఎంతకూ ఆమె ఆ డబ్బును ఇవ్వటం లేదు. బాబాను అడిగారాయన పాపిష్టి సొమ్ము కొరకు కష్టపడనేల అన్నారు సాయి. ఆయనకు సాయి మాటలు అర్థం కాలేదు. 2,3 సంవత్సరాలు గడిచాయి. ఆమె సంపదంతా పోగొట్టుకుంది. అప్పుడు అర్థమైంది జయకర్‌కు. తాను ఒకవేళ ఆ సొమ్మును పొందినా, అది తన వద్ద నిలవదని. ఉన్నదానితో సంతృప్తి చెందితే చాలు అనేది సాయి బోధ.

**- యం.పి.సాయినాథ్**

# వెచ్చవెచ్చగా.. అందంగా !



శీతకాలంలో చలికి నీళ్లలో చెయ్యి పెట్టడానికే బద్ధకిస్తాం. అలాంటిది స్క్రబింగ్, చల్లచల్లగా ముఖానికి మాస్కులు వేయడం లాంటివేం చేస్తాం? అలాగని ఊరుకుంటే చర్మం నిర్జీవమైపోదూ? అందుకే వెచ్చగా వీటిని ప్రయత్నించండి.

✦ ఒకటిన్నర టేబుల్ స్పూన్ల ఓట్‌మీల్‌కి మూడు స్పూన్ల వేడిపాలు, స్పూను తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా చేయండి. ఆపై ముఖానికి పూతలా వేయండి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో చేతిని తడి చేసుకుంటూ ముఖాన్ని మృదువుగా రుద్దండి. రెండు నిమిషాలు అలా చేశాక కడిగేస్తే సరి. ఈ మాస్క్ మృతకణాలను తొలగించడమే కాదు, చర్మానికి తేమనీ అందిస్తుంది.

✦ రెండు స్పూన్ల గోరువెచ్చని పాలలో పావు స్పూను పసుపు, టేబుల్ స్పూను తేనె కలిపి ముఖానికి పట్టించండి. పావుగంటయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎరుపుదానికి మందు. ముఖం ఛాయ పెరగడంలోనూ సాయపడుతుంది, పాలు, తేనె తేమనీ అందిస్తాయి.

✦ మూడు చిన్న క్యారెట్ ముక్కలను తీసుకొని ఉడికించండి. వాటిల్లో స్పూను తేనె వేసి, మెత్తగా మెదపాలి. ఈ మిశ్రమాన్ని 20 నిమిషాలపాటు ముఖానికి పట్టించి, ఆపై కడిగేయాలి. చలికాలం ముఖం నిర్జీవంగా మారుతుంది. తిరిగి మెరుపులీనేలా ఈ మాస్క్ పనిచేస్తుంది. ◻

# చిమ్నీలు వాడుతున్నారా?

వంటగదిలో జిడ్డు పేరుకుపోవడమే కాదు.. ఘాటైన వాసనలూ ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. అలాకాకుండా ఉండటానికి ఈ మధ్య అందరూ చిమ్నీలు ఏర్పాటుచేస్తున్నారు. ఇందలో వాల్‌మౌంటెడ్, ఇన్‌బిల్ట్, టెలిస్కోపిక్, డక్టెడ్, డక్ట్‌లెస్.. ఇలా ఎన్నో రకాలు దొరుకుతున్నాయి. వేలకు వేలు పోసి కొనడమే కాదు.. దాన్ని ఎలా వాడాలో, శుభ్రం చేయాలో కూడా తెలుసుండాలి. అప్పుడే అది ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా చిమ్నీ ఫిల్టర్స్‌నీ, గ్రీజ్ ట్రాప్‌లనూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. వేణ్నీళ్లు, వంటసోడాతో రుదినద కడిగితే జిడ్డు త్వరగా వదలడమే కాదు మన్నికగానూ ఉంటుంది. ఇక, డక్టెడ్ చిమ్నీల్లో, ఏవైనా అడ్డంకులు ఉండే వాటిని తొలగించాలి. ◻



# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు. ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు. ★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి. ★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి. ★ ముగ్గులు క్లియర్‌గా, రంగు లతో కనిపించాలి. ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. **Gmail: cheli@vaartha.com**

**కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు**


తెర

# 'నారి నారి నడుమ మురారి' జనవరి 14న విడుదల



చార్మింగ్ స్టార్ శర్వా ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ డెబ్యు చేసిన రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. ఇది ఫెస్టివల్‌కి పర్ఫెక్ట్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షివైద్య కథానాయికలుగా నటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు రిలీజ్ గురించి మేకర్స్ ఎక్సయిటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. నారి నారి నడుమ మురారి ఈ సంక్రాంతికి జనవరి 14న విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం సాయంత్రం 5:49 అని మేకర్స్ ఇప్పుడు ప్రకటించారు. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారు జామున షోలతో ప్రారంభమవుతాయి, కానీ మొదటిసారిగా, ఈ సినిమా సాయంత్రం రిలీజ్‌ని ఎంచుకుంటోంది. ముహూర్తం ఇంత త్వరగా ఖరారు కావడం టీమ్ ఖచ్చితమైన ప్లానింగ్‌ని తెలియజేస్తోంది.

# 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47'



'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" చిత్రీకరణ ప్రారంభంఆకట్టుకుంటున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" ఫస్ట్ లుక్‌తెలుగు చిత్ర పరిశ్రమ లో తమదైన ముద్ర వేసిన విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో రానున్న చిత్రం కోసం సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కుటుంబ కథా చిత్రాల కథానాయకుడిగా వెంకటేష్‌కి ప్రత్యేక గుర్తింపు ఉంది. విలువలను తెలియజేసే చిత్రాలను తెరకెక్కించడంలో త్రివిక్రమ్ దిట్ట. అందుకే వీరి కలయిక, ప్రకటనతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.వెంకటేష్ సినీ ప్రయాణంలో 77వ చిత్రంగా రూపొందుతోన్న ఈ సినిమాకి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ లోగోని గమనిస్తే.. వినోదభరితమైన ఈ కుటుంబ కథా చిత్రంలో ఉత్కంఠ రేకెత్తించే అంశాలు కూడా ఉంటాయని అర్థమవుతోంది. 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం:47' ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటోంది. వెంకటేష్ ఫ్యామిలీ మ్యాన్ లుక్‌లో క్లాస్‌గా కనిపిస్తున్నారు. హృద యాన్ని తాకే భావోద్వేగాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రాబోతోందనే సంకేతాన్ని ఫస్ట్ లుక్ ఇస్తోంది. ఈరోజు హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో చిత్రీకరణ మొదలైంది. వెంకటేష్ త్రివిక్రమ్ కలయిక మరోసారి ప్రేక్షకు లందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని అందించడానికి సిద్ధమవుతోంది. వెంకటేష్‌త్రివిక్రమ్ కలయికలో చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుంచి చిత్ర పరిశ్రమతో పాటు, సాధారణ ప్రేక్షకు ల్లోనూ ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది. పైగా త్రివిక్రమ్ శైలి భావోద్వేగాలు, హాస్యం, కుటుంబ విలువ లను మేళవిస్తూ తెరకెక్కించే చిత్రంలో వెంకటేష్ నటిస్తుండటం ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది. వెంకటేష్ తో కలిసి, ప్రేక్షకుల హృదయాలలో ఎప్పటికీ నిలిచిపోయే ఒక మంచి కుటుంబ కథా చిత్రాన్ని త్రివిక్రమ్ అందిస్తారనే అంచనాలు ఉన్నాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ పతకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 వేసవిలో భారీగా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్, త్రివిక్రమ్ కలయిక కావడంతో ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పుడు టైటిల్, ఫస్ట్ లుక్ విడుదలతో అంచనాలు రెట్టింపు అయ్యాయి.

# 'నా తెలుగోడు' 12న విడుదల



కానున్న 'నా తెలుగోడు' డ్రీమ్ టీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హరనాథ్ పోలిచర్ల రచన, దర్శకత్వం, నిర్మాణంలో తయారైన 'నా తెలుగోడు' సినిమా డిసెంబర్ 12వ తేదీన విడుదల కానుంది. హరనాథ్ పోలిచర్ల హీరోగా, దర్శక నిర్మాతగా రానున్న ఈ చిత్రంలో తనికెళ్ళ భరణి, రఘు బాబు, జరీనా వహాబ్, నైరా పాల్, రోనీ కౌలా, సుఫియా తన్వీర్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషించారు. మల్లి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, శివ సంగీతం సమకూర్చారు. రమణ ఎడిటింగ్ చేయగా, చంద్ర బోస్, గడ్డం వీరు పాటలు రచించారు. విడుదల తేదీ దగ్గరవుతున్న సమయంలో ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... హీరోయిన్ సుఫియా తన్వీర్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు. హీరోయిన్ నైరా పాల్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన మీడియా వారి అందరికీ పేరుపేరునా నమస్కారం తెలుపుకుంటున్నాను. దర్శకుడు మహేష్ మాట్లాడుతూ... "హరనాథ్ గారి సినిమాలు మనం ముందుండి చూస్తూనే ఉన్నాము. ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. ఎంతో ప్యాషన్ తో ఆయన సినిమాలు చేస్తున్నారు. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. మైత్రి నవీన్ మాట్లాడుతూ... "గత 25 ఏళ్లగా హరనాథ్ గారు నాకు పరిచయం. సాధారణంగా అంత బిజీగా ఉండే ఒక వ్యక్తి సంవత్సరానికి ఒక సినిమా తీయడం అనేది చాలా కష్టమైన పని అన్నారు.

# మంచి సస్పెన్స్ థ్రిల్లర్ 'మిస్టీరియస్'



మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మిస్తున్న 'మిస్టీరియస్' నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా జరుపుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ అయినా.. నిర్మాత గారు చాలా పట్టుదలతో తీశారు. సినిమా చేస్తున్న టైంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాట్లు చేశాడు. నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ.. మా డైరెక్టర్ మహితో కలిసి మూవీ చేస్తామని అనుకోలేదు. కానీ, మిస్టీరియస్ అది జరిగింది. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. అందుకే కష్టపడి చేశాం సహ నిర్మాత ఉషా, శివానీ మాట్లాడుతూ, 'సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన బ్రహ్మానందం ఫస్ట్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం గారు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నేను నటించక పోయినా.. రావడానికి కారణం.. ఈ మూవీ ఎంటైర్ టీంలో నాకు తెలిసిన వ్యక్తి డైరెక్టర్ మహి మాత్రమే. ఇతనికి సంబంధించిన ఒక మెమొరీ పంచుకోవడానికి వచ్చాను.

# 'ఈషా'తో అందరినీ భయపెడతాం..



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ..ఈ చిత్రాన్ని డిసెంబరు 25 న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు... కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. .. 'ఈషా' చిత్రం అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. కేవలం హారర్ మాత్రమే కాకుండా థ్రిల్లర్ మూవీ. సినిమా చూసి బయటకు వచ్చిన తరువాత అందరూ కచ్చితంగా భయపడతారు. డిసెంబర్ 25 వరకు మేం సినిమాను ప్రమోట్ చేస్తూనే ఉంటాం. ...బన్నీ వాస్ మాట్లాడుతూ.. ..'నాకు, వంశీకి సినిమాలంటే చాలా ప్యాషన్. అందుకే ఈ ఈషా బాధ్యతల్ని దాము గారు మాపై పెట్టారు. డిసెంబర్ 12 అన్నప్పుడు ప్రమోషన్స్‌కి టైం లేదు కదా? అని భయపడ్డాను. కానీ ఇప్పుడు మా 'ఈషా'ని డిసెంబర్ 25న రిలీజ్ చేయబోతోన్నాం. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. .. 'ఈషా' కాస్త లేట్ అవుతోంది. భయపెట్టడం లేట్ అవ్వొచ్చు కానీ.. భయపెట్టడం మాత్రం కన్ఫామ్. మేం కచ్చితంగా ఆడియెన్స్‌ని భయపెడతాం. సినిమా చూసి భయపడని వారు నాకు కాల్ చేయండి. శ్రీనివాస్ గారు ఈష్కాని అద్భుతంగా తెరకెక్కించారు. త్రిగుణ్, హెబ్బా పటేల్ చక్కగా నటించారు. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని అందరూ చూడండ్ఠి అని అన్నారు.

# 'అన్నగారు వస్తారు'ఛాలెంజింగ్ మూవీ




ఇలాంటి డిఫరెంట్ సినిమాను మీ ముందుకు తీసుకు రావడం సంతోషంగా ఉంది ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో కార్తి స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "అన్నగారు వస్తారు" ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ యుగానికి ఒక్కడు మూవీ చూసి ఈ హీరో చాలా బాగా నటిస్తున్నాడు డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ కార్తి గారికి నేను పెద్ద అభిమానిని. ఈ విషయం ఆయనకు కూడా తెలుసు. డైరెక్టర్ దేవ కట్టా మాట్లాడుతూ నేను చెన్నైలో పెరిగాను. బాలచందర్, భారతీరాజా గారి సినిమాల ప్రభావం నాపై ఉండేది. డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ ఇటీవల ఒక సందర్భంలో కార్తి గారిని కలిశాను. ఆయన ఎంత మంచి యాక్టరో అంత మంచి వ్యక్తిత్వం ఉన్నవారు. మైత్రీ డిస్ట్రిబ్యూషన్ శశిధర్ మాట్లాడుతూ మా దగ్గరకు వచ్చే ట్రైలర్ ను మిత్రులకు పంపిస్తుంటా. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ప్రొడ్యూసర్ బన్నీ వాస్ మాట్లాడుతూ సూర్య గారితో, జ్ఞానవేల్ రాజా గారితో మాకు మంచి అనుబంధం ఉంది. కార్తి గారి పరుత్తి వీరన్ సినిమాకు థియేటర్స్‌లో వచ్చిన రెస్పాన్స్ ఇంకా నేను మర్చిపోలేదు.

## మెస్సీకి మేజర్ లీగ్ సాకర్ అవార్డు



**న్యూఢిల్లీ:** మెస్సీ వరుసగా రెండోసారి మేజర్ లీగ్ సాకర్ అవార్డును గెలుచుకున్నాడు. ఇంటర్ మయామిని మేజర్ లీగ్ సాకర్ టైటిల్ లీగ్‌ను గోల్స్‌లో అగ్రస్థానంలో నిలిపిన తర్వాత లియోనెల్ మెస్సీ వరుసగా రెండో మేజర్ లీగ్ సాకర్ మోస్ట్ వాల్యూయబుల్ ప్లేయర్ అవార్డును గెలుచుకున్నాడు. ప్లేఆఫ్‌లలో మెస్సీ ఆరు గోల్స్ సాధించాడు. ఇంటర్ మయామి వాంకోవర్‌ను 3-1 తేడాతో ఓడించి తన మొదటి కప్ టైటిల్‌ను సాధించింది. వరుసగా సాకర్ అవార్డులను గెలుచుకున్న మొదటి ఆటగాడిగా మరియు 1997, 2003లో ప్రీకి తర్వాత రెండు అవార్డులను గెలుచుకున్న రెండవ ఆటగాడిగా మెస్సీ నిలిచాడు. అర్జెంటీనాను 2022 ప్రపంచ కప్ కిరీటానికి నడిపించిన 38 ఏళ్ల ఫార్వర్డ్, రెగ్యులర్ సీజన్‌లో 29 గోల్స్ చేశాడు. మయామితో మూడేళ్ల కాంట్రాక్ట్ పొడిగింపుపై సంతకం చేసిన మెస్సీ, 2015లో టొరంటోకు చెందిన సెబాస్టియన్ గియోవిన్కోతో చేరి, రెగ్యులర్‌సీజన్ గోల్స్ మరియు అసిస్ట్‌లలో లీగ్‌కు నాయకత్వం వహించిన రెండవ ఆటగాడిగా కూడా నిలిచాడు.

## డబ్ల్యూటిటి ఫైనల్స్‌లో మనుష్-దియా జోడీ ఓటమి




**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) ఫైనల్స్ 2025లో భారత్ మిక్స్‌డ్ జంట మనుష్ షా-దియా చిటాలే ఒలింపిక్ ఛాంపియన్లతో వరుస గేమ్ ఓటమిని ఎదుర్కొంది. హాంకాంగ్‌లో బుధవారం జరిగిన ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్-దియా నిరాశపరిచారు. వారు కేవలం 22 నిమిషాల్లోనే ప్రస్తుత ఒలింపిక్, ప్రపంచ ఛాంపియన్ జోడీ వాంగ్ చుకిన్-సన్ యింగ్షా (చైనా) చేతిలో 7-11, 6-11, 8-11 తేడాతో వరుస గేమ్‌ను ఎదుర్కొన్నారు. చైనీయుల దూకుడు ఎదుర్కొనేందుకు భారత జంట మ్యాచ్‌ను స్థిరంగా ప్రారంభించి సగం సమయం వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. అయితే, రెండు అనవసర తప్పిదాలు భారత్ జంటను ముందుకు సాగనీయలేదు. దీన్ని అవకాశంగ చేసుకుని యు వాంగ్-సన్ తమ ప్రదర్శనతో ఆధిక్యం సంపాదించి ప్రారంభ గేమ్‌ను సునాయాసంగా గెలిచారు. అదేవిధంగా, వారు రెండవ ఆటలో ఎక్కువ భాగం సమఉజ్జీలుగా ఉన్నారు, కానీ ఆ తర్వాత వరుసగా ఐదు పాయింట్లు కోల్పోయి, మ్యాచ్‌లో రెండు ఆటలు వెనుకబడ్డారు.

మూడవ గేమ్‌లో, భారత జంట తొలిసారిగా 3 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది, కానీ మళ్ళీ, 8-5తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ దానిని గోల్‌గా మార్చలేకపోయింది మరియు వరుస గేమ్‌లో ఓటమిని ఎదుర్కొంది. తదుపరి గురువారం జరిగే రెండవ గ్రూప్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్‌లు వాంగ్ చున్ టింగ్, దూ హోయ్ కెమ్‌లతో భారత్ జంట తప్పనిసరిగా గెలవాల్సి ఉంది.

## స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత్ చేతిలో
# స్విట్జర్లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ కప్ 2025, ఆతిథ్య భారత్ తొలి మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌ను ఓడించి అద్భుతంగా ప్రారంభించింది. తొలి రోజు రికార్డు విజయాల్లో భారత్‌తో పాటు, జపాన్, అరంగేట్రం చేసిన ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ విజయాలతో ప్రారంభించాయి. టాప్ సీడ్ హాంకాంగ్, చైనా, ఆసియా ప్రత్యర్థి రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించాయి. భారత్ తరపున మొదటగా జాతీయ ఛాంపియన్ సెంథిల్‌కుమార్ రాబిన్ గడోలాతో తలపడ్డాడు. గత రెండు



ప్రపంచ స్క్వాష్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లలో కాంస్య పతకాలు గెలుచుకున్న స్విస్ జట్టులో భాగమైన గడోలా, ప్రారంభ మ్యాచ్‌ను 6-4తో రెండు గేమ్ బాల్స్‌ను సంపాదించాడు. అయితే, సెంథిల్‌కుమార్ అద్భుతంగా రాణించి, వరుసగా మూడు పాయింట్లు గెలుచుకుని సడన్ డెత్ టై బ్రేక్‌ను అధిగమించాడు. రెండవ గేమ్‌లో అదే ట్రిక్‌ను పునరావృతం చేసి, ఆపై మూడవ గేమ్‌ను 7-6, 7-6, 7-5 తేడాతో విజయం సాధించాడు. దీంతో భారత్ తమ ఆధిక్యాన్ని తిరిగి సాధించింది. భారత్‌కు చెందిన అనాహత్ సింగ్ సెలిన్ వాల్సర్‌ను, అభయ్ సింగ్ మరియు చినప్ప లూయ్ హాఫెజ్ మరియు స్టెల్లా కౌఫ్‌మాన్‌లపై విజయాలు సాధించారు. తొలి టైలో, టాప్ సీడ్లు హాంకాంగ్, చైనా, రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించి తమ లక్ష్యాన్ని నిలబెట్టుకున్నాయి.



## శ్రీలంకతో మహిళల టి20:
# భారత్ జట్టు ఖరారు
### కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్

**న్యూఢిల్లీ:** భారత మహిళల జట్టు గత నెల 2న తొలిసారిగా ప్రపంచ కప్ ట్రోఫీని ఎత్తింది. అప్పటి నుంచి మైదానానికి దూరంగా ఉంది. ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. భారత్, శ్రీలంక మహిళల జట్ల డిసెంబర్ 21న ప్రారంభమై 30న ముగుస్తుంది. ఇవి విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో ప్రపంచ కప్‌గెలిచిన టీమ్‌లోని చాలామంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు.

కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ చోటు దక్కించుకున్నారు. జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

## మహిళల వరల్డ్ కప్‌లో
# ఉరుగ్వేను ఓడించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ చేతిలో ఉరుగ్వే చిత్తు అయింది. శాంటియాగోలో జరిగిన హాకీ జూనియర్ మహిళల ప్రపంచ కప్‌లో 9వ నుండి 12వ అర్హత మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉరుగ్వేను షూటౌట్‌లో 3-1తో ఓడించింది. భారత్ తరఫున మనీషా (19వ నిముషం) గోల్స్ చేయగా, ఉరుగ్వే తరఫున జస్టినా అర్రెగుయ్ (60) గోల్స్ సమం చేసింది. తొలి క్వార్టర్‌లో భారత్ ఆటను స్వాధీనం చేసుకుని, నియంత్రించింది. ప్రారంభంలోనే గోల్ సాధించడానికి అనేక అవకాశాలు సృష్టించింది. అయితే, 5వ నిమిషంలో ఉరుగ్వే మొదటి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా గోల్ వైపు షాట్ తీయడంలో అవకాశాన్ని వృధా చేసుకున్నారు. భారత (18) పెనాల్టీ కార్నర్‌ను కూడా గెలుచుకుని, బంతిని సమీప



పోస్ట్‌పై ఉన్న సాక్షి రాణాకు పాస్ చేసింది. మనీషా (19) దూరం నుండి కొట్టిన శక్తివంతమైన షాట్ ద్వారా భారత్ ప్రతిష్టంభనను ఛేదించి ఆధిక్యాన్ని సాధించింది. మూడవ క్వార్టర్ మధ్యలో వారు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్నా ఆధిక్యాన్ని పెంచుకోలేకపోయారు. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మిగిలి ఉండగా, ఉరుగ్వే తమ చివరి ఆటలో పెనాల్టీ స్ట్రోక్‌ను గెలుచుకుంది. జస్టినా అర్రెగుయ్ (60) ఆ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి ఆటను షూటౌట్‌కు నెట్టింది. పూర్ణిమ యాదవ్, ఇషిక, కనికా సివాచ్ తమ టేక్‌ల ద్వారా గోల్స్ చేయడంతో పాటు, గోల్ కీపర్ నిధి ఉరుగ్వేను మూడుసార్లు గోల్ చేయకుండా ఓడించడంతో భారత్ షూటౌట్‌లో 3-1 తేడాతో విజయం సాధించింది.

## వాణిజ్యం

### ఇండిగో సంక్షోభంతో ఢిల్లీలో
# వెయ్యి కోట్ల నష్టం!



న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఇండిగోలో తలెత్తిన సంక్షోభం ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. విమానాల రద్దు కారణంగా ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు భారీగా నష్టం వాటిల్లిందని, రూ.1,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని పేర్కొంది. దీని కారణంగా నగరం అంతటా మార్కెట్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గినట్లు సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25 తగ్గిందని పేర్కొన్నారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 1.5 లక్షలకుపైగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని అందులో దాదాపు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని తెలిపారు. ఇండిగో విమానాల రద్దుతో వ్యాపారుల రాకపోకలు తగ్గాయని, ఫలితంగా టోకు మార్కెట్లు, రిటైల్ హబ్‌లకు నష్టాలు సంభవించినట్లు వివరించారు. గత వారం రోజుల్లోనే హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు వేలాదిగా రద్దైనట్లు చెప్పారు. ముఖ్యంగా ఢిల్లీ ఎగ్జిబిషన్, ఈవెంట్స్ ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. గత 10 రోజులుగా ప్రగతి మైదాన్, ఆనంద్ మండపంలో ఆటోమొబైల్స్, చేనేత,రెడిమేడ్ దుస్తులు, గృహోపకరణాలు వంటి పెద్ద ఉత్పత్తుల ప్రదర్శనలు జరుగుతున్నాయని, ఇండిగో సంక్షోభంతో వీటిపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు.

### భారత్‌లో అమెజాన్ 35 బిలియన్ డాలర్ల
# పెట్టుబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో భారీ పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి దేశంలోని అన్ని వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాలనినిర్ణయించినట్లు కంపెనీ అధికారి అమిత్ అగర్వాల్ తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెజాన్ సంభవన్ 2025 నిర్వహిస్తోంది. ఇందులోనే భారతదేశంలో పెట్టుబడులకు సంబంధించి అమెజాన్ అధికారిక ప్రకటన చేసింది. 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అమెజాన్ సీనియర్ అధికారి అమిత్ అగర్వాల్ ప్రకటించారు. ఏఐ, ఉద్యోగాల కల్పన, వ్యాపార విస్తరణపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడులు కంపెనీ విస్తరణకే కాదు భారతదేశ అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడతాయని అన్నారు. కాగా, 2010 నుంచి ఇప్పటివరకు అమెజాన్ భారతదేశంలో 40 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది. దీనికి అదనంగా వచ్చే ఐదేళ్లలో అంటే 2030 నాటికి మరో 35 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుంది. అలాగే 2030 నాటికి భారత్‌లో అమెజాన్ అదనంగా 1 మిలియన్ (10 లక్షల) ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించాలని యోచిస్తోంది. కేవలం ప్యాకేజింగ్, లాజిస్టిక్ విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాల్లోనూ ఉద్యోగాలను కల్పించనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారతదేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, చిన్న మధ్య తరహా వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెజాన్ ప్రకటించింది.

### గౌతమ్ అదానీతో
# సత్యానాదెళ్ల భేటీ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారత్‌లో రూ.1.50 లక్షలకోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించిన మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల బుధవారం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీతో సమావేశమయ్యారు. సాంకేతికత భవిష్యత్తు, ఏఐ విస్తృత అవకాశాలపై ఇరువురు చర్చించారు.




గౌతమ్ అదానీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "సత్య నాదెళ్లను కలవడం, టెక్నాలజీ భవిష్యత్తుపై ఆయన అమూల్యమైన అభిప్రా యాలు తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఏఐ యుగంలో డిజిటల్, భౌతిక ప్రపంచాలు ఏకమవుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్‌తో 360 డిగ్రీల భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు మేం ఉత్సాహంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెట్టే అతిపెద్ద పెట్టుబడి ఇదేనని అన్నారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ స్పందిస్తూఏఐ విషయంలో ప్రపంచం మొత్తం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోందన్నారు. భారత యువత ఏఐ శక్తిని సద్వినియోగం చేసుకొని, వినూత్న ఆవిష్కరణలతో మెరుగైన ప్రపంచానికి కృషి చేస్తుందని విశ్వసిస్తున్నానని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం ఏఐ ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉందని, ఈ సాంకేతికత సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని మైక్రోసాఫ్ట్ అభిప్రాయపడింది.




# ఆల్‌టైమ్ గరిష్టానికి వెండి!
### కిలో ఒక్కింటికి రూ.1.92 లక్షలు

**ముంబయి, డిసెంబరు 10:** బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నవేళ, వెండి అనూహ్యంగా దూసుకుపోతోంది. దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర చారిత్రక గరిష్ఠమైన రూ.2 లక్షల మార్కుకు అత్యంత చేరువగా వచ్చింది. బుధవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలోవెండి ధర ఏకంగా రూ.1.92 లక్షలు పలికి, సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ అనూహ్య పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర చరిత్రలో తొలిసారిగా ఔన్సుకు 60 డాలర్ల మార్కును దాటింది. బుధవారం ట్రేడింగ్‌లో ఔన్సు వెండి ధర 61.49 డాలర్ల వద్దకు చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చన్న అంచనాలు బలపడటంతో పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి విలువైన లోహాల వైపు మొగ్గు చూపుతున్నారు. వడ్డీ రేట్లు తగ్గితే ఈ లోహాలపై పెట్టుబడులు పెరిగి, వాటికి డిమాండ్ పెరుగుతుంది. గత ఏడాది కాలంలో బంగారం ధర 59 శాతం పెరిగితే, వెండి ఏకంగా 107 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే, కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును దాటడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలుగా ఉంది.

# నష్టాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీలు!



**ముంబయి, డిసెంబరు 10:** దేశీయ స్టాక్ సూచీలు మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం కొంత సమయం లాభాల్లో ఊగిసలాడినా ఎంతోసేపు నిలవలేదు. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలు, అమెరికా ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లప్రకటనల తరుణంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గుచూపించారు. సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాల పాలయ్యాయి. ఫెడ్‌నిర్ణయాలు మార్కెట్లు ముగిసాకా వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు ముందే అప్రమత్తం అయ్యారు.ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లవరకూ సవరించవచ్చన్న అంచనాలు జోరుగా వినిపించాయి. అలాగే బ్యాంక్ ఆఫ్ జపాన్ కూడా రిస్క్ తగ్గించేందుకు కొంత కఠిన కార్యాచరణ ప్రకటించింది. వర్ధమాన మార్కెట్లలో ఉన్న తీరుతెన్నులు కూడా దేశీయ మార్కెట్లను ప్రభావితంచేసాయి. సెన్సెక్స్ ప్రారంభంలో 84,607.49 పాయింట్లవద్ద ప్రారంభం అయి కాసేపు మాత్రమే లాభాల్లో ఉన్నా మళ్లీ నష్టాల్లోకి జారింది. ఇంట్రాడేలో 85,020.34వద్ద గరిష్టాన్ని తాకిన ఈ సెన్సెక్స్‌సూచీ సుమారు 600 పాయింట్లమేర పతనం చవిచూసింది. 275 పాయింట్ల నష్టంతో చివరకు 84,391.27వద్ద ముగిసింది. నిఫ్టీకూడా 81.65 పాయింట్ల నష్టంతో 25,758 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.08శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.58శాతం క్షీణించాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 89.97గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్; ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్ర షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్,సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్టీపీసి, రిలయన్స్‌షేర్లు లాభాలుచవిచూసాయి. ఇకగ్లోబల్‌మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 62 డాలర్లవద్ద కొనసాగుతుంటే బంగారం ఔన్స్ ఒక్కింటికి 4194 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.



# మీ సొమ్ము మీ హక్కు!
### సోషల్ మీడియాలో కేంద్రం విస్తృత ప్రచారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ డబ్బు మీ హక్కు (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇదిమంచి అవకాశమని సూచించారు.

దేశంలోని బ్యాంకుల్లో రూ.78వేలకోట్లు, బీమా కంపె నీల్లో రూ. 14 వేలకోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ.9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు. గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు.ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బిఐ తీసుకొచ్చిన ఉద్గమ్ పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.